శ్రేయస్సు శుభమస్తు అవిఘ్నమస్తు

15th 2007-2021

శ్రీ ప్లవ నామ సంవత్సర

శ్రీ గాయత్రి

గంటల పంచాంగము

దృక్సిద్ధాంత ప్రామాణిక పంచాంగము

2021-2022

"దైవజ్ఞరత్న" సువర్ణ సింహ తలాట సన్మాన గ్రహీత
కారుపర్తి కోటేశ్వరరావు, సిద్ధాంతి

₹60/-

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

కారుపర్తి వారి

శ్రీ ప్లవ నామ సం॥ర దృక్సిద్ధాంత ప్రామాణిక

గంటల పంచాంగము 2021-2022

శ్లో॥ ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయైర్ముఖైస్త్రీక్షణైః |
ర్యుక్తామిందు నిబద్ధ రత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికాం |
గాయత్రీం వరదాభయాం కుశకశా శుభ్రం కపాలం గదాం |
శంఖం చక్ర మదారవింద యుగళాం హస్తైర్వహంతీం భజే ||

శ్రీ ప్లవ నామ సంవత్సరము అంతయూ అందరికీ జయప్రదముగాను, ఆయు ఆరోగ్య, భోగభాగ్యములు గాయత్రిమాత కలుగుచేయుగాక !

పంచాంగ కర్త

"దైవజ్ఞరత్న", "సువర్ణ సింహ తలాట సన్మాన గ్రహీత"

కారుపర్తి కోటేశ్వరరావు సిద్ధాంతి

పల్లాలమ్మ గుడి వీధి, జగ్గన్నపేట, పిన్ : 533 249
మామిడికుదురు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
సెల్ : 98668 64383, రెసిడెన్స్ : 248949 (08862)
e-mail : mgastrologi@gmail.com

బ్రాంచి : విశాఖపట్టణం, ఆంధ్రప్రదేశ్
ఫోన్ : 9494995005

వాస్తు, ముహూర్త, జాతక విషయములు చెప్పబడును.
వాస్తు, జాతక దోషములకు శాంతి యంత్రములు పూజించి ఇవ్వబడును.

Online Print Book Store Devullu.com

విషయసూచిక

నవగ్రహ ధ్యాన శ్లోకములు 3
దైవ గురువందనం 4
గణపతి ప్రార్థన 4
శ్రీ వినాయక వ్రతకల్పము 5
నారాయణ కవచమ్ 15
శ్రీ ప్లవ నామ
సంవత్సర ఫలితాంశములు 17
వర్షప్రమాణం - ఆఢక నిర్ణయం 18
రాజాది నవ నాయక ఫలములు 19
వర్షలగ్న జగల్లగ్న ఫలితములు 20
నక్షత్ర సాముదాయ ఫలం 23
గురు దయాబ్దఫలము 23
కందాయ ఫలములు 25
ద్వాదశరాశులకు 25
మకర సంక్రాంతి పురుష లక్షణం 26
శ్రీ ప్లవ నామ సంవత్సర
గ్రహ సంచారము 27
కార్తి ప్రవేశములు : ఫలితములు 28
మాసవారీ వాతావరణంవిషయములు 29
సరుకుల ధరలు 31
శ్రీ ప్లవ నామ సంవత్సర పండుగలు 33
మాసశివరాత్రులు, ఆర్ద్రా నక్షత్రములు,
శనిత్రయోదశులు,
సంకటహర చతుర్థులు 36
తారాధిపతులు - ఫలములు 37
మాసాధిపతులు 38
మాసాధిపతులు - ఫలములు 39
దేశాంతర సంస్కార పట్టిక 40
రాజమహేంద్రవరమునకు లగ్న
ప్రమాణములు పుష్కరకాలములు 41
వివాహాది శుభముహూర్తములు 41
రాశులు 53
ఏలినాటి శని ప్రభావము 89
అమృతాదియోగములు నక్షత్రములు 90
ప్రయాణమునకు
ఆనందాది యోగములు 91
దగ్ధ యోగములు, వారశూలలు 92
గౌరీ పంచాంగము 93
ప్రతి దినము పరిపాలించు
హోరాధిపతుల చక్రము 94
ప్రతీరోజు హోరాధిపతులు -
ఫలితములు 95
మీ జన్మ లేక నామ నక్షత్రములకు
సరిపోయే నక్షత్రములు 96
భార్గవ సిద్ధాంత ఫలదీపిక 98
కలశ చక్ర - వృషభ చక్ర శుద్ధులు 101
శిశు జనన నక్షత్ర పాద దోషములు 102
రవ్యాది నవగ్రహములకు
మహాదశ, అంతర్దశా వివరములు 104
వివాహ విషయములు 105
మాసాధిపతులు - దైవనామాలు 111
మీ అమ్మాయికి సరిపోయే
వరుడు నక్షత్రములు 112
వధూవర గుణమేళన చక్రం 114
వ్యవసాయ విషయములు 116
వ్యాపార విషయములు 117
విద్యా విషయములు 118
శంఖుస్థాపన చేయుటకు
మాస ఫలితములు 119
గృహము లేక స్థలముల
మంచి చెడు ఫలములు వివరములు 120
గుమ్మముల సంఖ్యలు -
వాటి ఫలములు 121
జాతాశౌచము - మృతాశౌచము 122
మీ పేరును బట్టి సింహ ద్వారములు,
ఆయములు తెలుపు పట్టిక 123
అదృష్టము కలుగజేసే పుట్టుమచ్చలు 124
బల్లి పడుట వలన శుభాశుభాలు 125
నవరత్నముల ఉంగరము 125
చక్రాలు 126
తిథులు 146

Online Print Book Store Devullu.com

నవగ్రహ ధ్యాన శ్లోకములు

1. రవి : జపాకుసుమ సంకాశం కాశ్యపేయం మహాద్యుతిమ్

తమోరిం సర్వ పాపఘ్నం ప్రణతోస్మి దివాకరమ్ 6 వేలు
ఓం హ్రాం, హ్రీం, హ్రౌం, సః సూర్యాయ నమః

2. చంద్ర : దధిశంఖ తుషారాభం క్షీరోదార్నవ సముద్భవమ్

నమామి శశినం సోమం శంభోర్మకుట భూషణం 10 వేలు
ఓం శ్రాం, శ్రీం, శ్రౌం, సః చంద్రాయ నమః

3. కుజ : ధరణీ గర్భసంభూతం విద్యుత్కాంతి సమప్రభమ్

కుమారం శక్తి హస్తం తం మంగళమ్ ప్రణమామ్యహమ్ 7 వేలు
ఓం క్రాం, క్రీం, క్రౌం, సః భౌమాయ నమః

4. బుధ : ప్రియంగు కలికాశ్యామం రూపేణా ప్రతిమం బుధమ్

సౌమ్యం సౌమ్య గుణోపేతం తం బుధం ప్రణమామ్యహమ్ 17 వేలు
ఓం బ్రాం, బ్రీం, బ్రౌం, సః బుధాయ నమః

5. గురు : దేవానాంచ ఋషీణాంచ గురుం కాంచన సన్నిభమ్

బుద్ధిమంతం త్రిలోకేశం తం నమామి బృహస్పతిమ్ 16 వేలు
ఓం హ్రాం హ్రీం, హ్రౌం, సః బృహస్పతయే నమః

6. శుక్ర : హిమకుంద మృణాళాభం దైత్యానాం పరమం గురుమ్

సర్వశాస్త్ర ప్రవక్తారం భార్గం ప్రణమామ్యహమ్ 20 వేలు
ఓం ద్రాం, ద్రీం, ద్రౌం, సః శుక్రయ నమః

7. శని : నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజమ్

ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరమ్ 19 వేలు
ఓం ఖ్రాం ఖ్రీం ఖ్రౌం సః శనయే నమః

8. రాహు : అర్ధకాయం మహావీరం చంద్రాదిత్య విమర్ధనమ్

సింహికాగర్భ సంభూతం తం రాహుం ప్రణమామ్యహమ్ 18 వేలు
ఓం ఘ్రాం, ఘ్రీం, ఘ్రౌం సః రాహవే నమః

9. కేతు : ఫలాశ పుష్పసంకాశం తారకా గ్రహమస్తకమ్

రౌద్రం రౌద్రాత్మకం ఘోరం తంకేతుం ప్రణమామ్యహమ్ 7 వేలు
ఓం ప్రాం, ప్రీం, ప్రౌం సః కేతవే నమః

ఈ శ్లోకములు పఠించుట వలన గ్రహదోషములు నివారణ అయి మానసిక ప్రశాంతత చేకూరి దుఃఖ, ఈతిబాధల నివారణ తప్పక కల్గును.

Online Print Book Store Devullu.com

దైవ గురువందనం

మా గురువర్యులు శ్రీ కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి గారి దివ్య ఆశీస్సులతో..

శ్లో॥ జగ్గన్నపేట గ్రామస్థాం - శాంతి సౌభాగ్యదాయినీం
నమామి సత్కృపార్ధాంతాం - శ్రీమత్పలాంబికాం సతమ్ ।

శ్లో॥ భద్రకాళీ సమేతం తం - వీరభద్రేశ్వరం సతం
భక్తాఘ పాప సంహారం - నమామి పరమేశ్వరం॥

శ్లో॥ కారుపర్తి కులోద్భూతం - జనకం తం పురోహితమ్
గంగమాంబా సమేతంచ - లక్ష్మీ నారాయణం భజే ॥

శ్లో॥ మల్లికార్జున భీమేశా - పురోహితౌ గురూత్తమౌ
జ్ఞాన రూపౌదయోపేతా - శివభకౌనమామ్యహమ్ ॥

శ్లో॥ కారుపర్తి కులోద్భూతం - సోదరంచ మద్గురుం
నాగమల్వేశ్వరఖ్యానం - వందే దైవజ్ఞవిశారదం

శ్లో॥ శ్రీ దృగ్గణిత సిద్ధాన్త - విద్యా ప్రదాయినం సతం
గౌర్తి మాచరపట్టాభి - శాస్త్రిణం సద్గురుంభజే

శ్లో॥ స్థాలిత్యానిచవర్ణాని - ముద్రారాక్ష సమేవచ
శిష్యప్రాయేతి మాంమత్వా - క్షమ్యతాం విబుధోత్తమాః ॥

పంచాంగకర్త:

దైవజ్ఞరత్న **కారుపర్తి కోటేశ్వరరావు సిద్ధాంతి**, జగ్గన్నపేట

గణపతి ప్రార్థన

శ్లో॥ శుక్లాంబర ధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే

తెల్లని వస్త్రాలు ధరించినవాడూ, అంతటా వ్యాపించి యున్నవాడూ, చంద్రునిలా తెల్లనైన శరీరవర్ణం గలవాడూ, నాలుగు చేతులు గలవాడూ, అనుగ్రహ దృష్టితోడి ముఖం గలవాడూ అయిన వానిని (వినాయకుని) అన్ని అడ్డంకులు నివారించుటకై ధ్యానించవలెను.

శ్లో॥ అగజానన పద్మార్కం గజాననమ్ అహర్నిశం
అనేకదమ్ తమ్ భక్తానాం ఏకదంతమ్ ఉపాస్మహే

(అగజ) పార్వతి ముఖపద్మమును వెలిగించువాడు, ఏనుగు ముఖము గలవాడు, అన్నివేళలా ఎన్నోవిధములై సంపదలను తన భక్తులకు ఇచ్చువాడు అయిన ఏకదంతుని స్మరిస్తున్నాను.

Online Print Book Store Devullu.com

శ్రీ వినాయక వ్రతకల్పము

భాద్రపదమాసం శుక్ల పక్ష చవితి మహాప్రధానమైన పర్వదినమిది. మహాగణపతి పార్వతీ తనయుడుగా ఆవిర్భవించిన రోజు. మధ్యాహ్నం చవితి (చతుర్థి) ఉన్న రోజునే "వినాయకచవితి"ని జరుపుకోవాలి. శాస్త్రోక్తంగా గణపతి ప్రతిమని (మట్టితోగాని లేదా వెండి వంటి లోహాలతో గానీ) అర్చించాలి. దుర్వాలు, బిల్వాలు(మారేడు) గణపతికి ప్రీతికరాలు. కనుక వాటితో అర్చించాలి. శాస్త్రంలో చెప్పబడ్డ 21 పత్రాలతో పూజించాలి. ఇవన్నీ ఔషధీయ విలువలున్న పత్రాలు.

గణపతి విద్యాబుద్ధులనిచ్చే వేల్పు. పైగా బాలగణపతి కూడా, కాబట్టే "పిళ్లైయార్" అనే పేరుతో తమిళనాట పూజిస్తారు. ఇంటిల్లిపాదీ ఊరూ వాడా పూజించుకొనే పర్వదినమిది. కొన్ని చోట్ల నవరాత్రులు చేసే సంప్రదాయమూ ఉంది. ప్రతి ఇంట యథావిదిగా గణపతిని పత్రాలతో పూజించి, ఆయనకు ప్రీతికరంగా ఉండ్రాళ్ళు, కుడుములు, వెలగ, అరటి, కొబ్బరి మొదలైన ఫలాలు నివేదించాలి. ఈ స్వామి ఆరాధన వల్ల అన్ని శుభాలు లభిస్తాయి. గుంజీలు తీయడం ఈయనకి ప్రీతికరం. అత్యంత ప్రధానమైన పర్వదినం వినాయకచతుర్థి. భాద్రపదశుద్ధ చవితినాడు ప్రణవస్వరూపుడైన గణపతి మధ్యాహ్నవేళ పార్వతీ తనయునిగా ఆవిర్భవించాడు. ఈ చవితి ఆదివారం గానీ, మంగళవారంగానీ వస్తే అది ప్రశస్తం అని ధర్మశాస్త్రం చెబుతోంది. గణపతిపూజ, ఉపాసనవంటివి ఈ రోజు విశేష ఫలాన్నిస్తాయి. శీఘ్రంగా అనుగ్రహించి అభీష్టాల నిచ్చే దయామయుడు గణపతి. అన్ని ఆటంకాలను (విఘ్నాలను) ఆపదలను తొలగించే పరతత్త్వం. ఈ రోజున చంద్ర దర్శనమైన దోషపరిహారార్థం గణపతిని పూజించి అక్షతలు శిరస్సున ధరించాలి. అంతేకాక, ఈ క్రిందిశ్లోకం చదివితే, చతుర్థీ చంద్రదర్శనదోషం పరిహారమవుతుంది.

సింహః ప్రసేనమవధీః సింహో జాంబవతా మతః|
సుకుమారక మారోదీ: తవ హ్యేషస్య మంతకః||

"సత్రాజిత్తు తమ్ముడైన ప్రసేనుని సింహం చంపింది. దానిని జాంబవంతుడు చంపి ఆ మణిని నీకిచ్చాడు. శోకించాడు సుకుమారకా!!" అని జాంబవత్పుత్రుని ఉయ్యాలలో నుంచి దాసిపాడినది. ఇది విన్న తరువాతనే శ్యమంతకమణి అసలు కథ బయటపడింది. శ్రీకృష్ణపరమాత్మ మణిని అపహరించాడనే అపవాదు నుండి విముక్తుడయ్యాడు. ఈ శ్లోకపఠనం చేత అపవాద దోషాలు తొలగుతాయని శాస్త్రవచనం.

సంకల్పము

ఆచమనం : ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయస్వాహా, ఓం మాధవాయ స్వాహా, (అని మూడుసార్లు ఉద్ధరిణితో కుడిచేతిలో నీళ్ళు పోసికొని త్రాగాలి).

శ్రీ గణపతి పూజా విధానము

యశ్శివో నామరూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయో స్సంస్మరణాత్పుంసాం సర్వతో జయమంగళమ్ |

Online Print Book Store Devullu.com

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః
యేషా మిందీవరశ్యామో హృదయస్తో జనార్దనః |

భూతోచ్చాటనః

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః, యేతే భూమి- భారకాః,
ఏతేషా మవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే. (అని చుట్టూ నీళ్ళు చల్లుకోవాలి.)

ప్రాణాయామము

(తరువాత ఈ క్రింది మంత్రముతో ప్రాణాయామము చెయ్యాలి.)

ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యం, ఓం తత్సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్, ఓ మాపో జ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్||

సంకల్పం

అక్షతలు కుడిచేతితో పట్టుకొని స్వామివారికి నమస్కారం చేసుకొని "మమ" అనుకొనవలెను. మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహూర్తే శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యః బ్రహ్మణః ద్వితీయపరార్ధే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే, కలియుగే ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్ధక్షిణ దిగ్భాగే, శ్రీశైలశ్య ఈశాన్య ప్రదేశే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ..... నామ సంవత్సరే... దక్షిణాయనే, వర్షఋతౌభాద్రపదమాసే, శుక్లపక్షే, చతుర్థ్యం తిథౌ, ... వాసరయుక్తాయాం , శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ విశిష్టాయాం , శుభతిథౌ, శ్రీమాన్ ..... గోత్రః ..... నామధేయః... మమ ధర్మపత్నీసమేతస్య, అస్మాకం సహకుటుంబస్య, క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధర్థం ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం ఇష్టకామ్యార్థ స్థిద్ధ్యర్థం, సర్వాభీష్ట సిద్ధ్యర్థం, శ్రీవరసిద్ధివినాయక ముద్దిశ్య శ్రీ వరసిద్ధి వినాయక దేవతా ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

తదంగ కలశ ఆరాధనం

కరిష్యే చేతిలోఉన్న అక్షతలలో కొద్దిగా నీరు పోసుకొని పళ్ళెములో వదలవలెను.

కలశారాధన

కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణా స్మృతాః
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః
అంగైశ్చసహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః

(ఈ మంత్రములు చెప్పుచు కలశమునకు గంధము, కుంకుమ అలంకరణ చేసి అక్షతలు, పువ్వులు చల్లి కలశమును చేతితో మూయవలెను.)

Online Print Book Store Devullu.com

గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతీ
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు
ఆయాంతు శ్రీమహాగణపతి పూజార్థం దురితక్షయ కారకాః, కలశోదకేన దేవం, ఆత్మానం, పూజాద్రవ్యాణిచ సంప్రోక్ష్య. (తన కలశము నందలి నీటిని దేవుని మీదను, తన మీదను, పూజాద్రవ్యముల మీదను చల్లవలెను.)

ప్రాణ ప్రతిష్టాపనం

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనో దేహిభోగమ్, జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంతమనుమతే మృడయాన స్వస్తి, అమృతంవై ప్రాణా అమృతమాప ప్రాణనేవ యథాస్థాన ముపహ్వాయతే||
అనంత మప్రమేయంచ భక్తాభీష్ట వరప్రదం
అస్మిన్ మూర్తా ప్రాణవంతం ప్రతిష్టాప్య సమర్చయే
శ్రీ మహాగణపతయే నమః ప్రాణ ప్రతిష్టాపనం కరిష్యే ||
(అక్షతలు, పువ్వులు చల్లవలెను)

ధ్యానం

ఓం గణానాం త్వా గణపతిగుం హవామహే కవింకవీనాముప మశ్రవస్తమమ్, జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత ఆనశ్శృణ్వ న్నూతిభిస్సీద సాదనమ్
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం అనేకదంతం భక్తానాం ఏకదంత ముపాస్మహే శ్రీ మహాగణపతయే నమః ధ్యాయామి ||

ఆవాహనం

సర్వలోకాంతర వ్యాప్తం యోగినాం హృదయే స్థితమ్
సదారం సాయుధం సాంగం దేవమావాహయామి తమ్
శ్రీ మహాగణపతయే నమః ఆవాహయామి || (అక్షతలు, పువ్వులు చల్లవలెను)

సింహాసనం

సూర్యాయుతమహాతేజః రత్నమాలావిరాజితం
సింహాసన మిదం దేవ స్థీయతాం హేమనిర్మితమ్ ||
శ్రీ మహాగణపతయే నమః రత్నసింహాసనం సమర్పయామి.
(అక్షతలు, పువ్వులు చల్లవలెను)

పాద్యం సువాసితం జలం స్వచ్ఛం సర్వతీర్థ సముద్ధృతం పాద్యం గృహాణ దేవ! త్వం సర్వలోక సమస్కృత || శ్రీ మహాగణపతయే నమః పాదయోః పాద్యం సమర్పయామి. (నీరు చల్లవలెను)

అర్ఘ్యం

శుద్ధోదకం చ పాత్రస్థ గంధ పుష్పాదిమిశ్రతం
అర్ఘ్యం దాస్యామి తే దేవ! గీహాణ సురపూజిత |
శ్రీ మహాగణపతయే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి || (నీరు చల్లవలెను)

ఆచమనీయం

గోదావరీ జలం దివ్యం నిర్మలం చ మనోహరం
ఇదం పంచామృత స్నానం గృహాణ సురనాయక ! (నీరు చల్లవలెను)

Online Print Book Store Devullu.com

పంచామృతస్నానం

దధోక్షీరాజ్య మధుభిః శర్కరా ఫల సంయుతం
ఇదం పంచామృత స్నానం గృహాణ సురనాయక !
శ్రీ మహాగణపతయే నమః పంచామృత స్నానం సమర్పయామి ||
(ఆవుపాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార కలిపిన మిశ్రమము చల్లవలెను)

స్నానం

ఆపోహిష్ఠా మయోభువః తాన ఊర్జే దధాతనా మహేరణాయ చక్షసే
యోవశ్శివతమోరసః తస్య భాజయతే హనః ఉశతీరివ మాతరః
తస్మా అరంగ మామవః యస్యక్షయాయ జిన్వథ, అపో జనయథాచనః
శ్రీ మహాగణపతయే నమః శుదోదక స్నానం సమర్పయామి || (నీరు చల్లవలెను)

వస్త్రం

ఓం అభివస్త్రా సువసనాన్యృషాభిధేనుః సుదుఘాః
పూయమానాః అభిచంద్రా భర్త వేనో హిరణ్యాభ్యశ్వాన్ధ నోదేవసోమ
శ్రీ మహాగణపతయే నమః వస్త్రయుగ్మం సమర్పయామి || (అక్షతలు వేయవలెను)

యజ్ఞోపవీతం

ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్,
ఆయుష్య మగ్రియం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః
శ్రీ మహాగణపతయే నమః యజ్ఞోపవీతం సమర్పయామి || (అక్షతలు చల్లవలెను)

గంధం

ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరిషిణీమ్
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్
శ్రీ మహాగణపతయే నమః దివ్యశ్రీ చందనం సమర్పయామి ||

కుంకుమ, పుష్పాలు

ఓం ఆయనేతే పరాయణే దూర్వారోహంతు పుష్పిణీః
హరదాశ్చపుండరీకాణి సముద్రస్య గృహాఇమే.
శ్రీ మహాగణపతయే నమః పుష్పాణి సమర్పయామి ||

అథాంగపూజ (పుష్పాలతో పూజించాలి)

గణేశాయ నమః పాదౌపూజయామి	1
ఏకదంతాయ నమః గుల్ఫౌపూజయామి	2
శూర్పకర్ణాయ నమః జానునీ పూజయామి	3
విఘ్నరాజాయ నమః జంఘే పూజయామి	4
ఆఖువాహనాయ నమః ఊరూంపూజయామి	5

Online Print Book Store Devullu.com

హేరంబాయ నమః కటిం పూజయామి	6
లంబోదరాయ నమః ఉదరం పూజయామి	7
గణనాథాయ నమః నాభింపూజయామి	8
గణేశాయ నమః హృదయం పూజయామి	9
స్థూలకంఠాయ నమః కంఠం పూజయామి	10
స్కందాగ్రజాయ నమః స్కంధౌ పూజయామి	11
పాశహస్తాయనమః హస్తాపూజయామి	12
గణవక్త్రాయనమః వక్త్రం పూజయామి	13
విఘ్నహంత్రేనమః నేత్రే పూజయామి	14
శూర్పకర్ణాయ నమః కర్ణంపూజయామి	15
ఫాలచంద్రాయ నమః లలాటంపూజయామి	16
సర్వేశ్వరాయనమః శిరః పూజయామి	17
విఘ్నరాజాయ నమః సర్వాణ్యంగాని పూజయామి	18

అదైకవింశతి పత్రపూజ

(పత్రాలతో పూజించాలి)

సుముఖాయ నమః మాచీపత్రం పూజయామి	1
గణాధిపాయనమః బృహతీపత్రం పూజయామి	2
ఉమాపుత్రాయ నమః బిల్వపత్రం పూజయామి	3
గజాననాయ నమః దూర్వాద్వయముగ్మం పూజయామి	4
హరసూనవే నమః దత్తూర పత్రం పూజయామి	5
లంబోధరాయనమః బదరీ పత్రం పూజయామి	6
గుహాగ్రజాయ నమః ఆపామార్గ పత్రం పూజయామి	7
గజకర్ణాయ నమః తులసీపత్రం పూజయామి	8
ఏకదంతాయ నమః చూతపత్రం పూజయామి	9
వికటాయ నమః కరవీరపత్రం పూజయామి	10
భిన్నదంతాయ నమః విష్ణుకాంతపత్రం పూజయామి	11
వటవే నమః దాడిమీ పత్రం పూజయామి	12
సర్వేశ్వరాయ నమః దేవదారు పత్రం పూజయామి	13
పాలచంద్రాయ నమః మరువక పత్రం పూజయామి	14
హేరంబాయ నమః సింధువార పత్రం పూజయామి	15
శూర్పకర్ణాయ నమః జాజీపత్రం పూజయామి	16
సురాగ్రజాయ నమః గడ్డకీపత్రం పూజయామి	17
ఇభవక్త్రాయ నమః శమీపత్రం పూజయామి	18
వినాయకాయ నమః అశ్వత్థపత్రం పూజయామి	19
సురసేవితాయ నమః అర్జున పత్రం పూజయామి	20
కపిలాయనమః అర్కపత్రం పూజయామి	21
శ్రీ గణేశ్వరాయ నమః ఏక వింశతిపత్రాణి పూజయామి	22

Online Print Book Store Devullu.com

శ్రీ వినాయక అష్టోత్తర శతనామావళి

(పుష్పాలు, అక్షతలతో పూజించాలి)

ఓం వినాయకాయ నమః
ఓం విఘ్నరాజాయ నమః
ఓం గౌరీపుత్రాయ నమః
ఓం గణేశ్వరాయ నమః
ఓం స్కందాగ్రజాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం పూతాయ నమః
ఓం దక్షాయ నమః
ఓం అధ్యక్షాయ నమః
ఓం ద్విజప్రియాయ నమః
ఓం అగ్నిగర్భచ్ఛిదే నమః
ఓం ఇంద్ర శ్రీప్రదాయ నమః
ఓం వాణీప్రదాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం సర్వసద్ధి ప్రదాయ నమః
ఓం శర్వతనయాయ నమః
ఓం శర్వరీ ప్రియాయ నమః
ఓం సర్వాత్మకాయ నమః
ఓం సృష్టికర్రే నమః
ఓం దేవాయ నమః
ఓం అనేకార్చితాయ నమః
ఓం శివాయ నమః
ఓం శుద్ధాయ నమః
ఓం బుద్ధి ప్రదాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం బ్రహ్మచారిణే నమః
ఓం గజాననాయ నమః
ఓం అద్వైమాత్రేయాయ నమః
ఓం మునిస్తుత్యాయ నమః
ఓం భక్త విఘ్నవినాశనాయ నమః
ఓం ఏకదంతాయ నమః
ఓం చతుర్భాహవే నమః
ఓం చతురాయ నమః
ఓం శక్తి సంయుతాయ నమః
ఓం లమ్బోదరాయ నమః
ఓం శూర్పకర్ణాయ నమః
ఓం హరయే నమః
ఓం బ్రహ్మవిదుత్తమాయ నమః
ఓం కాలాయ నమః
ఓం గ్రహపతయే నమః
ఓం కామినే నమః
ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
ఓం పాశాంకుశధరాయ నమః
ఓం చండాయ నమః
ఓం గుణాతీతాయ నమః
ఓం నిరంజనాయ నమః
ఓం అకల్మషాయ నమః
ఓం స్వయంసిద్ధాయ నమః
ఓం సిద్ధార్చిత పదాంబుజాయ నమః
ఓం బీజపూర ఫలాసక్తాయ నమః
ఓం వరదాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం కృతినే నమః
ఓం ద్విజప్రియాయ నమః
ఓం వీతభయాయ నమః
ఓం గదినే నమః
ఓం చక్రిణే నమః
ఓం ఇక్షుచాపధృతే నమః
ఓం శ్రీదాయ నమః
ఓం అజాయ నమః
ఓం ఉత్పలకరాయ నమః
ఓం శ్రీపతయే నమః
ఓం స్తుతిహర్షితాయ నమః
ఓం కులాద్రిభేత్రే నమః
ఓం జటిలాయ నమః
ఓం కలికల్మషనాశనాయ నమః

Online Print Book Store Devullu.com

ఓం చంద్రచూడామణయే నమః
ఓం కాంతాయ నమః
ఓం పాపహారిణే నమః
ఓం సమాహితాయ నమః
ఓం ఆశ్రిత శ్రీకరాయ నమః
ఓం సౌమ్యాయ నమః
ఓం భక్తవాంఛిత దాయకాయ నమః
ఓం శాంతాయ నమః
ఓం కైవల్యసుఖదాయ నమః
ఓం సచ్చిదానంద విగ్రహాయ నమః
ఓం జ్ఞానినే నమః
ఓం దయాయుతాయ నమః
ఓం దాంతాయ నమః
ఓం బ్రహ్మద్వేష వివర్జితాయ నమః
ఓం ప్రమత్తదైత్య భయదాయ నమః
ఓం శ్రీకంఠాయ నమః
ఓం విబుధేశ్వరాయ నమః
ఓం రమార్చితాయ నమః
ఓం విధయే నమః
ఓం నాగరాజ యజ్ఞోపవీతవతే నమః
ఓం స్థూలకంఠాయ నమః
ఓం స్వయంకర్త్రే నమః
ఓం సామఘోషప్రియాయ నమః
ఓం పరస్మై నమః
ఓం స్థూలతుండాయ నమః
ఓం అగ్రణ్యే నమః
ఓం ధీరాయ నమః
ఓం వాగీశాయ నమః
ఓం సిద్ధిదాయకాయ నమః
ఓం దూర్వాబిల్వ ప్రియాయ నమః
ఓం అవ్యక్త మూర్తయే నమః
ఓం అద్భుతమూర్తిమతే నమః
ఓం శైలేన్ద్రతనుజోత్సంగ
ఖేల నోత్సుకమానసాయ నమః
ఓం స్వలావణ్య సుధా సారజితే నమః
ఓం మన్మథ విగ్రహాయ నమః
ఓం సమస్త జగదాధరాయ నమః
ఓం మాయినే నమః
ఓం మూషికవాహనాయ నమః
ఓం మృష్టాయ నమః
ఓం తుష్టాయ నమః
ఓం ప్రసన్నాత్మనే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః

ధూపం

వనస్పత్యుద్భవైర్దివ్యై ర్నానాగంధై స్ససంయుతః
ఆఘ్రేయస్సర్వ దేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్|
శ్రీ మహాగణపతయే నమః ధూపమాఘ్రాపయామి || (అగరవత్తులు ధూపం చూపవలెను, ఘంటానాదం చేయవలెను)

దీపం

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం ప్రియం,
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ||
శ్రీ మహాగణపతయే నమః దీపం దర్శయామి ||
ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి || (నీరు పళ్ళెంలో పోయవలెను)

నైవేద్యం

ఓం భూర్భువస్సువః, తత్సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి, ధియోయోనః ప్రచోదయాత్ || (అని నీళ్ళు నైవేద్యపదార్థముల మీద చల్లవలెను.)
సత్యం ర్తేన పరిషించామి (అని వాటి చుట్టూ నీళ్ళు తిప్పవలెను.)
అమృతమస్తు - అమృతోపస్తరణమసి

Online Print Book Store Devullu.com

ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయస్వాహా, ఓం ఉదానాయస్వాహా, ఓం సమానాయస్వాహా (అని ఐదు సార్లు చేతితో చూపవలెను.)

మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, ఉత్తరాపోశనం సమర్పయామి. హస్తా ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనం సమర్పయామి.

(అని ఐదుసార్లు పువ్వుతో నీళ్ళు వదలవలెను.)

తాంబూలం

పూగీఫలైశ్చ కర్పూరై ర్నాగవల్లీ దళైర్యుతం
ముక్తా చూర్ణేన సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్
శ్రీ మహాగణపతయేనమః తాంబూలం సమర్పయామి | (తాంబూలం ఉంచవలెను)

నీరాజనం

నీరాజనం ప్రదాస్యామి కర్పూరేణ సమన్వితం
దివ్యతేజోమయం దేవ! గృహాన గణనాయక !
ఓం హిరణ్యపాత్రం మధోః పూర్ణందదాతి మధవ్యో సానీతి
ఏకధా బ్రహ్మణ ఉపహరతి ఏకదైవ ఆయుస్తే దధాతి
సంతత శ్రీరస్తు, సమస్త మంగళాని భవంతు,
నిత్య శ్రీరస్తు, నిత్య మంగళాని భవంతు.

శ్రీ మహాగణపతయే నమః, కర్పూర నీరాజనం దర్శయామి. నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి. (నీరు పుష్పాలతో చల్లవలెను)

మంత్రపుష్పమ్

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః, లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః, ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః, వక్రతుండ శ్శూర్ప కర్ణో హేరంబః స్కందపూర్వజః, షోడశైతాని నామాని యః పఠేత్ శ్రుణుయాదపి, విద్యారంభే, వివాహేచ ప్రవేశే, నిర్గమే తథా, సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్యన జాయతే. శ్రీ మహాగణపతయే నమః, సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి. (పుష్పాలు అక్షతలు వేయవలెను)

ప్రదక్షిణ నమస్కారం

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ, తానితాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే, పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః, త్రాహిమాం కృపయా దేవ! శరణాగత వత్సల!, అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ, తస్మాత్ కారుణ్య భావేన రక్షరక్ష గణాధిప! శ్రీ మహాగణపతయే నమః, ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి. (ప్రదక్షణలు మూడుసార్లు చేయవలెను)

ప్రార్థన

వక్రతుండ! మహాకాయ! కోటి సూర్య సమప్రభ! నిర్విఘ్నం కురుమేదేవ! సర్వకార్యేషు సర్వదా | ఆయుర్దేహి యశోదేహి శ్రియంసౌఖ్యం చ దేహిమే పుత్రాన్ పౌత్రాన్ ప్రపౌత్రాంశ్చ దేహిమే గణనాయక! శ్రీ మహాగణపతయే నమః, ప్రార్థనా నమస్కారాన్ సమర్పయామి. మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప! యత్పూజితం మయాదేవ! పరిపూర్ణం తదస్తుతే. అనయాధ్యానావాహనాది షోడశోపచార పూజయా శ్రీ భగవాన్ సర్వాత్మకః శ్రీ మహాగణాధిపతి స్సుప్రీత స్సుప్రసన్నో వరదో భవతు. శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసా గృహ్లామి.

Online Print Book Store Devullu.com

కథా ప్రారంభం

బ్రహ్మాండ నాయకుడైన భగవంతుని సృష్టి విశేషమున భరతఖండమున ఉత్తరభాగాన నార్యావర్తమనే పుణ్యభూమి ఉండెను. అందు అనేక ధర్మశాస్త్ర పురాణ ఇతిహాసములు చెప్పు పౌరాణికుడు అనే సూతుండు శౌనకాది ఋషులకు అనేక శాస్త్రములు చెప్పుచుండెను. ఒకప్పుడు చంద్రవంశము నందు పుట్టిన ధర్మరాజు జాతులచే రాజ్యమును పోగొట్టుకొని అనేక వృక్షములు, పక్షులు, జంతువులు కలిగిన ఒక అడవిని ప్రవేశించి అందు తపస్సు చేయుచున్న మహాత్ములగు ఋషులను చూచి, సూతుని వద్దకు తన భార్యతో వెళ్ళి వారికి నమస్కరించి ఇట్లు పలికెను. "ఓ మహాత్మా మేము జ్ఞాతులచే రాజ్యము, సంపదను కోల్పోయి వచ్చితిమి మీ దర్శనము వలన సకల పాపములు నశించెను. మా యందు కృప కలిగి మరల రాజ్యము, సంపదలను కలుగునట్లు వ్రతం చెప్పమని వేడుకొనగా సూతుండు ఇట్లు చెప్పెను.

ఓ ధర్మరాజా! సమస్త పాపములు పోగొట్టి పుత్ర, పౌత్రాభివృద్ధి చేయు రహస్యమైన ఒక వ్రతము కలదు. దానిని సాంబశివుడు తన కుమారుడైన కుమారస్వామికి ఉపదేశించెను. అదిఏమనగా ప్రమథగణాధులు సేవించుచూ, నానారత్న విభూషితములు కలిగిన కైలాస పర్వత మందలి మందారవృక్ష సమీపమున సింహాసనముపై పరమశివుడు కూర్చుని ఉండగా కుమారస్వామి అక్కడకు వచ్చెను. ఓ నీలకంఠా! లోకమున ప్రజలు ఏ వ్రతము జేసిన పుత్ర పౌత్రాదులను పొంది సుఖముగా ఉందురో అట్టి వ్రతము చెప్పమనగా శివుడు ఓ కుమారాస్వామీ! ఆయువును, సర్వసంపదల అభివృద్ధి చేసే వినాయక వ్రతమను వ్రతమొకటి కలదు.

ఆ వ్రతమును భాద్రపమాస శుక్లపక్ష చవితినాడు వేకువఝామున లేచి స్నానము చేసి శుచి, శుభ్రతతో నిత్యకర్మలు చేసి తమ శక్తికొలది బంగారముతోగాని, వెండితోగాని, మట్టితోగాని విఘ్నేశ్వర ప్రతిమను జేసి స్వగృహమున ఉత్తరదిశలో మంటపం ఏర్పాటు చేసి పండ్లుగాని, బియ్యముగాని పోసి అష్టదళపద్మమును ఏర్పరచి గణేశ్వర ప్రతిమను ప్రతిష్టించి గంధము, అన్నిరకముల పుష్పములు, పత్రములచే పూజించి ధూప దీపములను సమర్పించి, స్వామివారికి ఇష్టమైన కుడుములు మొదలైన పిండివంటలు, టెంకాయ, అరటిపండ్లు, నేరేడు, వెలగపండ్లు, చెరకు మొదలయిన ఫలములను నైవేద్యము చేసి నృత్యగీత వాయిద్య పురాణపఠనాదులతో గణపతిపూజ సమాప్తి చేసి యథాశక్తిగా బ్రాహ్మణులకు తాంబూల దక్షిణములు ఇచ్చి బంధు జనులతో స్వామివారికి సమర్పించిన ప్రసాదములు ఆరగించవలెను. ఈ ప్రకారముగ ఎవరు గణపతిపూజ చేయునో వారికి గణపతి ప్రసాదమువలన సకల కార్యములు సిద్ధించును. ఇందు సంశయము లేదు. మరునాడు ఉదయమున లేచి స్నానాదులు కావించి మరల పూజచేసి వారి వారి శక్తి కొలది గణపతికి మౌంజీకృష్ణాజినదండ యజ్ఞోపవీత కమండలం వస్త్రములు ఇచ్చి, ఇతర బ్రాహ్మణులకు దక్షిణ తాంబూల భోజనాదులచే సంతృప్తి చేయవలెను. కుమారస్వామీ! వ్రతములలో ఉత్తమమైన ఈ వ్రతము మూడు లోకములందును ప్రసిద్ధి జెంది గరుడ గంధర్వ కిన్నెర కింపురుషాదులచే నాచరింపబడినదని కుమారస్వామి ద్వారా స్కంధునకు పరమశివుడు చెప్పెను.

Online Print Book Store Devullu.com

కావున "ఓ ధర్మరాజా! నీవును ఈ వ్రతమును చేసినచో శత్రువులను జయించి సుఖముగా ఉందురు. మొదటగా ఈ వ్రతమును ఆచరించిన దమయంతి నలమహారాజును వివాహము చేసుకొనెను. అలానే శ్రీకృష్ణుడు ఆచరించి శమంతకమణితో జాంబవతిని పొందెను. అది ఎట్లనగా సత్రాజిత్తుడు సూర్యుని వరముచే పొందబడిన శ్యమంతకమణిని ధరించి శ్రీకృష్ణ దర్శనార్థమై ద్వారకకు వెళ్ళినాడు అప్పుడు సూర్యునివలె ప్రకాశించుచున్న శ్యమంతకమణిని చూచిన శ్రీకృష్ణుడు ఆమెనిని అడుగగా సత్రాజిత్తు ఇవ్వక తన పట్టణమునకు వెళ్ళెను. పిమ్మట సత్రాజిత్తుని తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని ధరించుకొని వేటకు పోయినపుడు అక్కడ ఒక సింహము దానిని చూచి అతనిని వధించి ఆ మణిని ఎత్తుకొనిపోవుచుండగా దానిని చూచిన జాంబవంతుడు ఆ సింహమును చంపి ఆ శ్యమంతక మణిని తన గృహమునకు తీసుకొని పోయెను. ఆ వార్త పట్టణ ప్రజలకు తెలియక శ్రీకృష్ణుడు సత్రాజిత్తు తమ్ముని చంపి శ్యమంతకమణిని అపహరించెనని చెప్పుకొనుచుండగా శ్రీకృష్ణుడు తాను వినాయకునిచే శపించబడిన చవితి చంద్రుడిని గోవుపాలు పితికిన కుండ నందు చూచుటచేత తనకు అట్టి అపవాదు సంభవించెనని బలభద్రునితో చెప్పగా అతడు చవితి చంద్రుడునకు యేల శాపమిచ్చెనని అడుగగా కృష్ణుడు అతనితో అన్నా! కైలాసమున ఒకనాడు వినాయకుడు మరుగుజ్జురూపుడై ప్రకాశించుచుండ అతనిని చూచి చంద్రుడు నవ్వెను. అంత వినాయకుడు చంద్రుని చూచి ఓరీ! నిన్ను చవితి రోజున ఎవ్వరైనను చూచినచో వారికి అపవాదులు సిద్ధించునని శపించగా చంద్రుడు ధీనుడై ప్రార్థింపగా వినాయకుడు స్కంధునకు సాంబశివడానతిచ్చిన ప్రకారము భాద్రపద శుద్ధచవితి రోజున నన్ను యధావిధిగా అర్చించి వ్రతము చేసినవారికి సంభవించిన అపవాదులు తొలగి శత్రు జయమును, మోక్ష సామ్రాజ్య సిద్ధి, పుత్రపౌత్ర గోమహిషాభివృద్ధి కలుగనని వినాయకుడు చంద్రునకు చెప్పెను. అంత చంద్రుడు మొదలగువారు ఈ వ్రతమును చేసిరి అని కృష్ణుడు బలభద్రునితో చెప్పి తానును, తన వారితో కూడా ఈ వ్రతమును చేసి, వినాయకుని ప్రసాదము స్వీకరించి వెళ్ళగా జాంబవంతుడు కూతురైన జాంబవతిని శ్రీకృష్ణుని వద్దకు తీసుకొని వచ్చి ఆమెనిచ్చి వివాహము చేసి, శ్యమంతకమణిని శ్రీకృష్ణుణికి ఇవ్వగా, ఆ రత్నమును వాసుదేవుడు సత్రాజిత్తుకు ఇవ్వగా, అతడు సత్యభామ అను తన కూతురును ఇచ్చి వివాహము చేసెను. ఆమెను పెండ్లాడి వాసుదేవుడు సుఖముగా ఉండెను. ఇంద్రుడు పూజించి వృతాసురుని హతమొనర్చెను. సీతాదేవిని వెదకినపుడు శ్రీరాముడు, గంగను భూమికి తెచ్చునప్పుడు భగీరథుడు, అమృతోత్పాదనము చేయునపుడు దేవాసురులు, కుష్టువ్యాధి నివారణ కొరకు సాంబుడు ఈ వినాయక వ్రతము చేసిరని ధర్మరాజు ఈ వ్రతము చేయుటవలన శత్రువులను జయించి రాజ్యముపొంది సుఖముగా ఉండెను. కావున మనస్సున తలచిన కార్యములన్నియు ఈ వ్రతము చేయుటవలన సిద్ధించుటచే గణేశుడు సిద్ధి వినాయకుడని ప్రసిద్ధి చెందెను. విద్యారంభ కాలమున పూజించిన విద్యాలాభము, జయము, పుత్రార్థిపుత్రులను పొందుదురు. కావున బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య శూద్రులు యధావిధిగా ఈ వ్రతమును ఆచరించి శ్రీగణపతి అనుగ్రహముచే సకలైశ్వర్యములను పొంది సుఖముగా ఉందురుగాక !

★ ★ ★

Online Print Book Store Devullu.com

కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్య

(మాస్టర్ ఇ.కె.) గారి దివ్యాశీస్సులతో ...



నారాయణ కవచమ్

(వ్యాస భాగవత సంస్కృత మూలము)

ఓం నమో నారాయణాయ । ఓం నమో భగవతే వాసుదేవాయ ।
విష్ణవే నమః । ఫట్ ఇత్యస్త్రాయ ఫట్ । భూర్భువస్సువరోం ఇతి దిగ్బంధః ॥ 1

ఇత్యాత్మానం పరం ధ్యాయే ధ్యేయం షట్శక్తిభి ర్యుతమ్ ।
విద్యా తేజస్తపోమూర్తి మిమం మంత్ర ముదాహరేత్ ॥ 2

ఓం హరి ర్విదధ్యా న్మమ సర్వరక్షాం న్యస్తాంఘ్రి పద్మః పతగేంద్ర పృష్ఠే ।
దరారి చర్మాసి గదేషు చాపపాశాన్ దధానోఽష్ట గుణోఽష్ట బాహుః ॥ 3

జలేషు మాం రక్షతు మత్స్య మూర్తి ర్యాదో గణేభ్యో వరుణస్య పాశాత్ ।
స్థలేషు మాయా వటు వామనోఽవ్యాత్ త్రివిక్రమః ఖే వతు విశ్వరూపః ॥ 4

దురేష్వటవ్యాజి ముఖాదిషు ప్రభుః పాయా న్నృసింహో సురయూథపారిః ।
విముంచతో యస్య మహాట్టహాసం దిశో వినేదు ర్న్యపతంశ్చ గర్భాః ॥ 5

రక్ష త్వసౌ మా ధ్వని యజ్ఞ కల్పః స్వదంష్టయో న్నీతధరో వరాహః ।
రామోఽ ద్రికూటే ష్వథ విప్రవాసే సలక్ష్మణోఽవ్యా ద్భరతాగ్రజో మామ్ ॥ 6

మాముగ ధర్మా దఖిలా త్రమాదా న్నారాయణః పాతు నరశ్చహాసాత్ ।
దత్తస్వయోగా దథ యోగనాథః పాయా ద్గణేశః కపిలః కర్మబంధనాత్ ॥ 7

సనత్కుమారోఽవతు కామదేవా దయాస్యమూర్తిః పథి దేవ హేలనాత్ ।
దేవర్షి వర్యః పురుషార్చనాంతరాత్ కూర్మో హరి ర్మాం నిరయా దశేషాత్ ॥ 8

ధన్వంతరి ర్భగవాన్ పాత్వపథ్యా ద్వంద్వా ద్భయా ద్ఋషభో నిర్జితాత్మా ।
యజ్ఞశ్చ లోకాదవతా జ్ఞానాంతా ద్బలోగణా త్క్రోధవశా దహీంద్ర ॥ 9

Online Print Book Store Devullu.com

ద్వైపాయనో భగవా నప్రబోధా ద్బుద్ధస్తు పాషండగణాత్రమాదాత్ ।
కల్కి కలే కాలమలా మ్రపాతు ధర్మావ నాయోరు కృతావతారః ॥ 10

మాం కేశవో గదయా ప్రాతరవ్యా ద్గోవింద ఆసంగవ మాత్తవేణుః ।
నారాయణః ప్రాహ్ణ ఉదాత్తశక్తి ర్మధ్యందినే విష్ణురరీంద్రపాణిః ॥ 11

దేవో ఽపరాహ్ణే మధుహోగ్ర ధన్వా సాయం త్రిధామావతు మాధవో మామ్ ।
దోషే హృషీకేశ ఉతార్ధరాత్రే నిశీథ ఏకోఽవతు పద్మనాభః ॥ 12

శ్రీవత్సధామాఽపరరాత్ర ఈశః ప్రత్యూష ఈశోఽసిధరో జనార్దనః ।
దామోదరోఽవ్యా దనుసంధ్యం ప్రభాతే విశ్వేశ్వరో భగవాన్కాలమూర్తిః ॥ 13

చక్రం యుగాంతానల తిగ్మనేమి భ్రమ త్సమంతా ద్భగవత్రయుక్తమ్ ।
దందగ్ధి దంద గ్ధ్యరిసైన్య మాశు కక్షం యథా వాతసఖో హుతాశః ॥ 14

గదేఽశ నిస్పర్శన విస్ఫులింగే నిష్పిండి నిష్పం ద్యజిత ప్రియాసి ।
కూష్మాండ వైనాయక యక్షరక్షో భూత గ్రహాం శ్చూర్ణయ చూర్ణయారీన్ ॥ 15

త్వం యాతుధాన ప్రమథ ప్రేతమాతృ పిశాచ విప్రగ్రహ ఘోరదృష్టీన్ ॥
దరేంద్ర విద్రావయ కృష్ణపూరితో భీమస్వనోఽరేర్హృదయాని కంపయ ॥ 16

త్వం తిగ్మధారాసి వరారి సైన్య మీశ ప్రయుక్తో మమ ఛింది ఛింది ।
చక్షూంసి శర్మన్ శరచంద్ర ఛాదయ ద్విషా మఘోనాం హర పాపచక్షుషామ్ ॥ 17

యన్నోభయంగ్రహేభ్యో భూ త్కేతుభ్యో నృభ్య ఏవచ
సరీసృపేభ్యో దంష్ట్రభ్యో భూతేభ్యోఘేభ్య ఏవచ ।
సర్వాణ్యేతాని భగవన్నామ రూపాస్త్ర కీర్తనాత్
ప్రయాంతు సంక్షయం సద్యోయే న్యే శ్రేయః ప్రతీపకాః ॥ 18

గరుడో భగవాన్ స్తోత్ర స్తోభశ్ఛందోమయః ప్రభుః
రక్ష త్వశేష కృచ్ఛ్రేభ్యో విష్వక్సేనస్య వాహనమ్ । 19

సర్వాపద్భ్యో హరే ర్నామరూప యానాయుధాని నః
బుద్ధీంద్రియ మనః ప్రాణాన్ పాంతు పార్షదభూషణాః ॥ 20

యథాహి భగవానేవ వస్తుతః సదసచ్చయత్
సత్యే నానేన నః సర్వే యాంతు నాశ ముపద్రవాః । 21

యథైకాత్మ్యను భావానాం వికల్పరహితః స్వయమ్
భూషణాయుధ లింగాఖ్యా ధత్తే శక్తిః స్వమాయయా ॥ 22

తేనైవ సత్యమానేన సర్వజ్ఞ భగవాన్ హరిః ।
పాతు సర్వైః స్వరూ పైర్నః సదా సర్వత్ర సర్వగః ॥ 23

విదిక్షు దిక్షూర్ధ్వ మధః సమంతా దంత ర్బహి ర్భగవా న్నారసింహః ।
ప్రహాపయ న్లోకభయం స్వనేన స్వతేజసా గ్రస్త సమస్త తేజాః ॥ 24

★ ❊ ★

Online Print Book Store Devullu.com

శ్రీ ప్లవ నామ సంవత్సర ఫలితాంశములు

భగవంతుని యొక్క అనంతమైన ఈ సృష్టిలో కాలం కూడా అనంతమైనదే! ఈ అనంతమైన కాలాన్ని చాలా ఖచ్చితంగా నిర్ధారణ చేసారు మన మహర్షులు. ఈ కాలాన్ని లిప్తల నుండి ఘడియలుగా ఘడియల నుండి రోజులుగా రోజుల నుండి నెలలు సంవత్సరాలుగా, సంవత్సరాల నుండి యుగాలుగా, యుగాలు నుండి మహాయుగాలుగా, మహాయుగాల నుండి మన్వంతరాలుగా నిర్ణయించారు.

ఈ సృష్టిని నడిపించే బ్రహ్మదేవునికి 14 మన్వంతరాలు 1 పగలు, 14 మన్వంతరాలు రాత్రిగాను ఇలా 100 సంవత్సరముల కాలం బ్రహ్మకాలమన్నారు. ఇప్పటి వరకు బ్రహ్మకాలంలో 50 సం.రాలు గతించి 7వ దైన వైవ స్వత మన్వంతరములో 27 మహాయుగాలు గతించి 28వ మహాయుగములో కృత, త్రేతా, ద్వాపరయుగాలు గతించి 4వది అయిన కలియుగ ప్రమాణం 4 లక్షల 32 వేల సం.రములలో 5121 సం.రం.లు గతించి 5122వ సంవత్సరము ఈ ప్లవ నామ సంవత్సరము.

శ్రీకృష్ణావతారాబ్దములు 5248	హిజరి 1441-1442
కలియుగాబ్దములు 5122	ఫసలి 1429-1430
గౌతమ బుద్ధాబ్దములు 2565	భారతదేశ స్వాతంత్ర్యబ్దములు 74-75
శ్రీ ఆదిశంకరాచార్యబ్దములు 2092	ఆంధ్రరాష్ట్ర అవతరణ 65-66
శాలివాహన శతాబ్దములు 1943	క్రీస్తుశకం 2021-2022

శ్రీప్లవ నామ సంవత్సర ఫలితము

శ్లో || చలితాచల సంకాశై: పయోదైరావృతం నభ:
దీప్యంతి సతతం భూపా: ప్లవాభైప్లవగా జనా:

తా|| ప్లవ నామ సంవత్సరములో పర్వతాకారమగు మేఘములచే వర్షములు కురియును. నాయకులు సంతోషవంతులగుదురు. ప్రజలు సుఖముగా ఉండుట.

శ్రీ ప్లవ నామ సంవత్సరమునకు రాజాధి నవనాయక నిర్ణయాలు

రాజు – కుజుడు	ఆరాధిపతి – కుజుడు
మంత్రి – బుధుడు	మేఘాధిపతి – కుజుడు
సేనాధిపతి – చంద్రుడు	రసాధిపతి – రవి
సస్యాధిపతి – శుక్రుడు	నీరసాధిపతి – శుక్రుడు
ధాన్యాధిపతి – గురుడు	
శుభాధిపత్యములు – 5	పాపాధిపత్యములు – 4

Online Print Book Store Devullu.com

వర్షప్రమాణం - ఆఢక నిర్ణయం

శ్రీ ప్లవ నామ సంవత్సరములో ఆవర్త నామం గల మేఘం మేరు పర్వతానికి శిఖర భాగములో ఉద్భవించి 2 తూముల వర్షమును కురిపిస్తుంది. దేవమానంలో ఈ వర్ష ప్రమాణం 60 యోజనములు వెడల్పు 100 యోజనములు ఎత్తు గలదై ఉండి 9 భాగములు సముద్రములోను, 9 భాగములు పర్వతముల పైన 2 భాగములు మాత్రమే భూమి పైన వర్షించును. 3 వంతులు గాలితో 2 వంతు వర్షము కురియును.

పంటలు నిర్ణయం

ఈ ప్లవ నామ సంవత్సరములో ధాన్యాధిపతి గురుడు అయినందున అన్నిదేశములందు అన్ని పంటలు బాగుగా పండును. మంచివర్షములు కురియును. గోవులు సమృద్ధిగా పాలిస్తాయి. తెలుపురంగు ధాన్యజాతులు ఫలించును. 16 వీసములుకు 8 వీసముల పంట మాత్రమే ఫలించును.

పశుపాలక నిర్ణయం

ఈ ప్లవ నామ సంవత్సరములో పశువులను కాచేవాడు, దొడ్డిలో వేసేవాడు, దొడ్డి నుండి విడుదల చేసేవాడు ఈ ముగ్గురు యముడే అయినందున పశువులలో రోగ పీడలు అధికంగా ఉంటాయి. పశు నష్టాలు అధికంగా వుంటాయి. అల్పవృష్టి, పాడి పంటలు తక్కువగుట కలుగును.

పురోహితాధి ఉప నాయక నిర్ణయం

శ్లో॥ క్రూర గ్రహఫలం క్రూరం శుభగ్రహఫలం శుభం
పురోహితాది సర్వేషాం భవదీశ సముద్భవం

తా॥ పురోహితాది ఉపనాయక ఫలములన్నీయు, పాప గ్రహాలు, పాప ఫలమును శుభగ్రహాలు శుభ ఫలములను కలిగించును.

రాష్ట్రాధిపతి	-	కుజుడు	శుభాధిపతి	-	కుజుడు
స్త్రీణామాధిపతి	-	కుజుడు	దేవాధిపతి	-	శుక్రుడు
వృక్షాధిపతి	-	గురుడు	జంగమాధిపతి	-	శుక్రుడు
అశ్వాధిపతి	-	బుధుడు	సర్వదేశాద్యోగి	-	బుధుడు
నరాధిపతి	-	చంద్రుడు	పరీక్షకుడు	-	గురుడు
గణకాధిపతి	-	రవి	సర్వాధిపతి	-	రవి
గ్రామ నాయకుడు	-	గురుడు	పురోహితుడు	-	శుక్రుడు
దైవజ్ఞుడు	-	చంద్రుడు	వస్త్రాధిపతి	-	రవి
పశునాయకుడు	-	కుజుడు	మృగాధిపతి	-	చంద్రుడు
గ్రామ పాలకుడు	-	కుజుడు	రత్నాధిపతి	-	కుజుడు
			గజాధిపతి	-	శుక్రుడు

శుభులు –12 పాపులు – 9

Online Print Book Store Devullu.com

రాజాది నవ నాయక ఫలములు

1. **రాజు – కుజుడు ఫలితము :** కుజుడు రాజైనందున రాజులకు శతృత్వం, అగ్ని,చోర, రోగ భయాలు ఉంటాయి. భూమి సరిగా పండదు. పట్టణాలు పల్లెలులో తరచూ అగ్నిప్రమాదాలు జరుగుతాయి. అడవులు దహనమౌతాయి. వర్షాలు తక్కువగా ఉంటాయి. పంటలు తక్కువగా పండుతాయి. కూరగాయలు, ధాన్యాలు, ఆహారపదార్థాల ధరలు అధికంగా ఉంటాయి. ప్రజలకు రోగ భయాలు ఎక్కువగా ఉంటాయి. సర్పములు జన జీవనంలో సంచారం చేయుట వలన సర్ప భయాలుంటాయి. రాజకీయ నాయకులలో పరస్పర వాగ్వివాదాలు అధికంగా ఉంటాయి. చట్టసభలలో సభా మర్యాదలు భంగపడతాయి. భూ తగాదాలు ఎక్కువగా ఉంటాయి.

2. **మంత్రి – బుధుడు ఫలితము :** బుధుడు మంత్రి అయినందున మబ్బులు గాలిచే ఎగరగొట్టబడి వర్షాలు తక్కువగా కురుస్తాయి. జనులు పాపకర్మలు చేస్తారు. సస్యములు మధ్యస్తంగా ఫలిస్తాయి.

3. **సేనాధిపతి – చంద్రుడు ఫలితములు :** చంద్రుడు సేనాధిపతియై నందున వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ప్రజలు ఆరోగ్యంగా సుఖంగా ఉంటారు. పశువులు చక్కగా పాలిస్తాయి. పంటలు పుష్కలంగా పండుతాయి.

4. **సస్యాధిపతి – శుక్రుడు ఫలితము :** శుక్రుడు సస్యాధిపతి అయి నందున మాగాణి, మెట్ట భూములు సమృద్ధిగా పండుతాయి. తెల్ల భూములు చక్కగా ఫలిస్తాయి. తెల్ల సస్యములు విశేషంగా పండుతాయి. ప్రజలు ఆరోగ్యవంతులవుతారు. అన్ని ప్రాంతాలలో సువృష్టి ఉంటుంది.

5. **ధాన్యాధిపతి – గురుడు ఫలితము :** గురుడు ధాన్యాధిపతి అయినందున అన్ని రాష్ట్రములలోను పంటలు పుష్కలంగా పండుతాయి. పశువులు సమృద్ధిగా పాలిస్తాయి. మంచి వర్షములు కురుస్తాయి.

6. **అర్ఘాధిపతి – కుజుడు ఫలితము :** కుజుడు ఆరాధిపతి అయినందున వర్షాలు స్వల్పంగా కురుస్తాయి. ధాన్యం స్వల్పంగా పండుతుంది. ప్రజల ఆరోగ్య పరిస్థితులు తక్కువగా ఉంటాయి.

7. **మేఘాధిపతి – కుజుడు ఫలితము :** కుజుడు మేఘాధిపతి అయినందున గాలి అధికముగా వీస్తుంది. వర్షాలు స్వల్పంగా కురుస్తాయి. ఎర్రని పంటలు పుష్కలంగా పండుతాయి. ధరలు తగ్గుతాయి.

8. **రసాధిపతి – రవి ఫలితము :** రవి రసాధిపతి అయినందున సస్యములు మధ్యమంగా ఫలిస్తాయి. ధరలు పెరుగుతాయి. ఖండాంతరాలలో వర్షాలు కురుస్తాయి. నల్లభూములు, నల్ల పంటలు పండుతాయి. నువ్వులు, నూనె, బెల్లం, ఉప్పు మొదలైన రస వస్తువుల ధరలు తగ్గుతాయి.

9. **నీరసాధిపతి – శుక్రుడు ఫలితము :** శుక్రుడు నీరసాధిపతి అయినందున కర్పూరం, అగరు, శ్రీగంధం, బంగారం, ముత్యములు, వస్త్రాలు ధరలు అధికమౌతాయి.

Online Print Book Store Devullu.com

శ్రీప్లవ నామ సంవత్సర వర్షలగ్న జగల్లగ్న ఫలితములు

13.04.2021 మంగళవారం యుగాది (ఉగాది)



శ్రీ ప్లవ నామసంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి ప్రవేశమే వర్షలగ్నం. 12.04.2021 సోమవారం ఉదయంగం.8.01 ని॥లకు రేవతి నక్షత్ర చతుర్థ చరణం మీనరాశి వృషభలగ్నం.



శ్రీ ప్లవ నామసంవత్సరములో రవి మేషరాశిలో ప్రవేశమే జగల్లగ్నం. ది. ది.13.04.2021 మంగళవారం రాత్రి గం.2.33 ని॥లకు భరణి నక్షత్ర ద్వితీయ చరణం మేషరాశి మకరలగ్నం.

బ్రహ్మాండములో సూర్యభగవానుడు సంచారము చేస్తూ భూమండలాన్ని పరిపాలించ డానికి 9 ప్రధాన శాఖలు (నవనాయకులు) 21 ఉపశాఖలు (ఉపనాయకులు) గా విభజించి ఈ శాఖలకు సూర్యాది సప్త గ్రహములకు ఆధిపత్యములు కలిగిస్తూ సకల జీవరాశి మనుగడలో ప్రారబ్ధానుసారముగ శుభా శుభాలను కలిగిస్తూ పరిపాలింప జేయుచున్నాడు. శ్రీ ప్లవ నామ సంవత్సరములో రాజు కుజుడు - మంత్రి బుధుడు - సేనాధిపతి చంద్రుడు - సస్యాధిపతి నీరసాధిపతి శుక్రుడు - ధాన్యాధిపతి గురుడు - అర్ఘాధిపతి, మేఘాధిపతి కుజుడు, రసాధిపతి రవి - శనికి ఏ ఆధిపత్యము రాలేదు.

ఈ నవనాయకులలో శుభులకు 5 ఆధిపత్యములు. పాపులకు 4 ఆధిపత్యములు వచ్చినవి. నవనాయకులలో శుభాధిపత్యం అధికంగా ఉ న్నందున పరిపాలన సుభిక్షముగా ప్రజారంజకముగా సాగును. ఉప నాయకులలో శుభాధిపత్యం ఎక్కువగా ఉన్నందున అధికార యంత్రాంగం ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ సామాజిక ప్రయోజనాలకు కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందగలరు.

శ్రీ ప్లవ నామ సంవత్సరమునకు పాపగ్రహమైన కుజుడు రాజై శత్రుగ్రహమైన బుధుడు మంత్రి అయినందున రాజే స్వయం రాజుగా పరిపాలన సాగును. గాలితో కూడిన వర్షములు కురుస్తాయి. ప్రజలు మంచిని ప్రక్కన పెట్టి చెడు మార్గాలలో నడుస్తారు. సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి శుభుడే అయినందున మాగాణీ, మెట్టభూములు, తెల్లని సస్యములు సమృద్ధిగా పండుతాయి. అన్ని ప్రాంతాలలోను వర్షాలు బాగుగా కురుస్తాయి. ప్రజలు అనారోగ్యాల నుండి బయటపడి ఆరోగ్యంతో జీవిస్తారు. పశువులు చక్కగా పాలిస్తాయి. మేఘాధిపతి రసాధిపతి పాపులు అయినందున గాలితో కూడిన మేఘములు అధికంగా ఉంటాయి. బెల్లం, నూనె, నువ్వులు, ఉప్పు మొదలగు రస వస్తువుల ధరలు తగ్గుతాయి. కర్పూరం అగరు, శ్రీగంధం, బంగారం, ముత్యములు, వస్త్రాలు ధరలు పెరుగుతాయి.

Online Print Book Store Devullu.com

దైవజ్ఞుడు చంద్రుడు అయినందున ఆధ్యాత్మిక సేవా సంస్థలు, ధార్మిక సంస్థలు అభివృద్ధి పొందుతాయి. సనాతన ధర్మాలు నిలబడతాయి. పురోహితుడు, దేవాధిపతి శుక్రుడు అయినందున అర్చక, పురోహిత వర్గాలవారు సంతోషముగా జీవిస్తారు. దేవాదాయ ధర్మాదాయశాఖలో మహిళలకు మొదటి పీఠం వృక్షాధిపతి గురుడు అయినందున అటవీ సంపద అభివృద్ధి అగును. అటవీశాఖలో చోరత్వము తగ్గును. అనేక ప్రాంతాలలో మొక్కలు నాటడం, విద్యా సంస్థలలో, పార్కులలో ఉద్యానవనాలు పెరుగుతాయి. పచ్చదనాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. జంతు సంపద అభివృద్ధి జరుగును. క్షీణించిన కొన్ని పక్షి, జంతు జాతులు, అడవి మృగాలు రక్షింపబడతాయి. వస్త్రాధిపతి రవి అయినందున వస్త్ర వ్యాపారాలు సరిగా సాగవు. సెల్సు, ఇన్కమ్ టాక్స్ విధానాలలో కొన్ని మార్పులు వస్తాయి. చేనేత, జౌళి శాఖ, వాటి అనుబంధ సంస్థలలో ప్రభుత్వ పరంగా వచ్చే మార్పులు వలన కొన్ని ఇబ్బందులు. పశునాయకుడు కుజుడు అయినందున పశువులలో అనారోగ్యములు అధికమౌతాయి. పశు సంవర్ధకశాఖలో అవకతవకలు ఎక్కువగా ఉంటాయి. గ్రామ నాయకుడు గ్రామ పాలకుడు గురుడు, కుజుడు అయినందున గ్రామ పరిపాలనా విధానములలో కలహములు, భూ తగాదాలు ఉంటాయి.

వర్షలగ్నాన్ని విశ్లేషణ చేయగా లగ్నమునకు కుజ, రాహులు 7వ స్థానములో కేతువు, 9వ స్థానములో శని, 10వ స్థానములో గురుడు, 11వ స్థానములో రవి, బుధ,చంద్రుడు, 12వ స్థానమున శుక్రుడు సంచరిస్తున్నారు. జగల్లాగ్నాన్ని విశ్లేషన చేయగా లగ్నమున శని 2వ స్థానమున గురుడు, 3వ స్థానమున బుధుడు, 4వ స్థానమున రవి, చంద్ర, శుక్రులు, 5వ స్థానమున రాహు, 6వ స్థానమున కుజుడు, 11వ స్థానమున కేతువు సంచరిస్తున్నారు. వర్షలగ్నములో కుజ, రాహువులు స్థితి, లగ్నాధిపతియైన శుక్రుడు వ్యయస్థితి వలన దేశ ప్రజలు ఆరోగ్యములు, జీవన విధానములలో అభివృద్ధి కానరాదు. పరిపాలన విధానములకు విమర్శలు, ఇబ్బందులు ఎదురౌతాయి. ధనాధిపతి బుధుడు నీచస్థితి పొంది తృతీయ, చతుర్థాధిపతియైన రవిచంద్రులతో కలసి లాభస్థానమున ఉన్నందున ప్రభుత్వ ఆదాయ వనరులు క్రమేపీ మెరుగుపడును. తృతీయాధిపతి చంద్రుడు, ఏకాదశ స్థితి వలన ప్రయాణరంగం, రైల్వే, ఆర్.టి.సి. ఎయిర్‌లైన్స్, విహారయాత్రలు, పర్యాటక రంగాలన్నీ యధాస్థితికి రాగలవు. చతుర్థాధిపతి రవి లాభ స్థితిలో బుధ, చంద్రులతో కలసి ఉన్నందున పంచాయితీరాజ్, మున్సిపాల్టీ, గృహ నిర్మాణ శాఖలు, వ్యవసాయం, పాడి పరిశ్రమ, వర్మీకం పోస్టు, ఫ్రాల్ట్రీఫారమ్స్ అభివృద్ధిలో ఉంటాయి. రెవిన్యూ, భూ సంస్కరణలు వలన ప్రజలకు మేలు జరుగుతుంది. విద్యాసంస్థలు యధాస్థితికి రాగలవు. పాఠశాల, విద్యా విధానములలో కొన్ని మార్పులు రాగలవు.

వర్షలగ్నంలో పంచమాధిపతి బుధుడు నీచస్థితి పొంది లాభస్థాన ములో రవి చంద్రులతో కలిసి ఉన్నందున విద్యా, వైజ్ఞానిక విషయాలు, శిశుసంరక్షణ, సాంఘిక సంక్షేమ సంఘాలు అభివృద్ధిగా నడుస్తాయి. చిత్ర పరిశ్రమ, నాటక రంగం సామాన్యంగా ఉంటాయి. షష్ఠాధిపతి శుక్రుడు వ్యయ స్థితి, గురు దృష్టి వలన రక్షణశాఖ సమర్ధవంతంగా పనిచేయును. దేశ రక్షణకు ఎక్కువగా కృషి చేయును. నక్సలిజం తగ్గును. సప్తమ స్థానములో కేతువు ఉన్నందున అధిపతి కుజుడు లగ్నంలో రాహువుతో కలసి ఉన్నందున ఇతర దేశముల వారితో మైత్రి ఒప్పందాలు సజావుగా సాగవు. జాయింటు వ్యాపార సంస్థలలో కలహాలు వస్తాయి. వివాహ వ్యవస్థలో కుల, మత సాంప్రదాయ విలువలు బాగా సన్నగిల్లుతాయి. అష్టమాధిపతియైన గురుడు రాజ్య కేంద్రమందు ఉ న్నందున

Online Print Book Store Devullu.com

రాజ్యాంగ పరిపాలన సక్రమంగా సాగకుండా కొన్ని వ్యతిరేక శక్తులు పనిచేస్తాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజ్యాంగంలో సవరణలు వస్తాయి.

వర్షలగ్నంలో నవమ స్థానములో శని స్వక్షేత్రగతుడై ఉన్నందున దేశంలో స్థిరచరాస్థి అభివృద్ధి, భోగభాగ్యాల అభివృద్ధి, వాణిజ్య సంస్థల అభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందించబడును. దశమ స్థానమున గురుడు దశమాధిపతి శని భాగ్య స్థానమున స్వక్షేత్రగతుడై ఉన్నందున పాలక పక్షం తమ పరిపాలనా విధానములు ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలన సాగును. లోకసభ, రాజ్యసభలు, ఐక్యరాజ్యసమితిల్లో రాజ్యాంగ నిర్ణయాలు అందరికి ఆమోదయోగ్యంగా ఉంటాయి. ఏకాదశ స్థానములో రవి చంద్రులు, బుధుడు ఉన్నందున స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆశ్రమాలు, దేవాలయములు, పూర్వ వైభవంతో కళకళలాడతాయి. వైద్యశాలలు మరింత అభివృద్ధి గాంచును. ద్వాదశ స్థానములో శుక్రుడు ఉన్నందున ప్రభుత్వ ధనం ఎక్కువగా వైద్య ఆరోగ్య సేవలకు, స్త్రీ సంక్షేమ పథకాలకు వినియోగపడును.

శ్రీ ప్లవ నామ సంవత్సరములో గ్రహ సంచారమును పరిశీలన చేయగా కొన్ని పాపగ్రహాలు కలయిక వలన, కొన్ని గ్రహాల వక్రగతుల వలన కొన్ని దుష్పరిమాణాలు సంభవిస్తూంటాయి. ఏప్రియల్ 13 నుండి సెప్టెంబరు 15 వరకు శని, కుజులకు షష్టాష్టక, సమసప్తక స్థితులు వలన తుఫాన్, జల, భూ కంపాది ప్రమాదములు కలుగును. భారీ బిల్డింగ్ కూలుట. మే 14 నుండి జూన్ 15 వరకు వృషభరాశిలో చాతుర్గహకూటమి, రవి రాహువులు యతి వలన దేశంలో అచారక శక్తులు విజృంభణ, హింస, విధ్వంసక చర్యలు, ఒకానొక వ్యక్తి విశిష్ట పదవి నుండి వైదొలగుట లేదా ఆకస్మిక ప్రమాదము సంభవించవచ్చును. మే 23 నుండి అక్టోబరు 11 వరకు శని వక్ర సంచారము వలన విమాన ప్రమాదములు, విష వాయువు, గనులలో ప్రమాదములు, గ్యాస్, ఆయిల్స్ కొరత, ధరలు పెరుగును. జూన్ 21 నుండి అక్టోబరు 18 వరకు గురువక్రం వలన దేశంలో దొంగతనాలు పెరుగుతాయి. ఆర్థిక కుంభకోణములు జరుగును. బ్యాంకింగ్ వ్యవస్థలో మార్పులు స్తంభన, విద్యాసంస్థలకు ఇబ్బందులు ఏర్పడతాయి.

నవంబరు 16 నుండి డిసెంబరు 15 వరకు రవి, కేతువులు కలయిక, డిసెంబరు 4 నుండి జనవరి 16 వరకు కుజ, కేతువులు కలయిక వలన దేశంలో రాజకీయ ఒడిదుడుకులు, రాజకీయ అస్థిరత్వం, కేంద్ర మంత్రివర్గంలో మార్పులు వచ్చే అవకాశమున్నది. ఫిబ్రవరి 16 నుండి ఏప్రియల్ 7 వరకు మకరంలో శని, కుజులు కలయిక వలన ప్రపంచమున ఆశ్చర్యకరమైన సంఘటనలు కలిగించును. ప్రజాభిమానము చూరగొనిన వ్యక్తి ఆకస్మిక ప్రమాదమునకు గురికావచ్చును. కొన్ని ప్రదేశములలో భయంకరమైన అగ్ని ప్రమాదములు, ప్రయాణ ప్రమాదములు, తుఫాన్, భూకంపం వంటి ప్రకృతి వైపరీత్యాలరీత్యా జన, ఆస్తి నష్టములు సంభవించును.

పైన వ్రాసినవన్నీ సూచనగా మాత్రమే గ్రహించండి. నవగ్రహ సంచారం వలన కలిగే దుష్పరిణామాల నుండి సర్వదా రక్షింపమని దైవ నామస్మరణలో ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులను, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామిని, లోకరక్షకుడు సూర్యనారాయణమూర్తిని ప్రార్థించుకుందాం.

స్వస్తి ప్రజాభ్య: పరిపాలయంతాం న్యాయేన మార్గేన మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్య: శుభమస్తు నిత్యం। లోకా సమస్తాస్సుఖినోభవంతు

Online Print Book Store Devullu.com

నక్షత్ర సాముదాయ ఫలం

అశ్వి	పుష్య	స్వాతి	అభి	**అర్థలాభం :** వృతి వ్యాపార ఉద్యోగము లలో లాభము కలుగును.
భర	ఆశ్లే	విశా	శ్రవ	**మనస్తాపం :** ఏదో ఒక సమస్య వలన మానసిక ఒత్తిడి అశాంతి కలిగించును.
కృత్తి	మఖ	అనూ	ధని	**రాజపూజితం :** సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగును. పదవులు అలంకరింతురు.
రోహి	పుబ్బ	జ్యేష్ట	శత	**యుద్ధం :** ప్రతీవారితో కలహములు కల్గును. శత్రువృద్ధి, తిరుగుబాట్లు.
మృగ	ఉత్త	మూల	పూ.భా	**భూషణం :** నూతన వస్తు, వస్త్ర, వాహన లాభములు కలుగును. అలంకార వస్తువులు ధరింతురు.
ఆర్ద్ర	హస్త	పూ.షా	ఉ.భా	**రోగం :** అనారోగ్యములు, ఔషధ సేవ, శారీరక మానసిక రుగ్మతలు కలుగును.
పున	చిత్త	ఉ.షా.	రేవ	**ఆయువు :** దీర్ఘ రోగముల నుండి ఉప శమనం కలిగి ఆరోగ్యము కలుగును.

గురు దయాబ్దఫలము

గురోదయం భాద్రపదాబ్దము అయినందున వృష్టి, క్షేమము, ఆరోగ్యములు స్వల్పముగా కలుగును. పూర్వ సస్యములు ఫలించును అపర సస్యములు నశించును.

సూర్యుడు ఆరుద్ర నక్షత్ర ప్రవేశము

శ్రీ ప్లవ నామసంవత్సరం జ్యేష్ట శుద్ధ ద్వాదశి ది. 22.06.2021 మంగళవారం ఉ గం. 5.38 ని||లకు సూర్యుడు ఆరుద్ర నక్షత్రములో ప్రవేశించును. ద్వాదశ తిథి వలన ఉత్తమ ఫలము. మంగళవారం అయినందున అనావృష్టి కలుగును. విశాఖ నక్షత్రము అయినందున రోగప్రదం, సిద్ధియోగం అయినందున సుభిక్షం. బాలువ కరణం అయి నందున సుభిక్షం, మిధున లగ్నం అయినందున పశునాశనము కల్గును.

బార్హస్పత్య మానాబ్దఫలము

బారాస్పత్య మానాబ్ది ఆనంద నామ సంవత్సరం అయినందున ప్రజలు సుఖ సంతోషములు కలిగియుందురు. పశుపక్ష్యాదులకు, జంతు జాలములకు ఆనందము అక్కడక్కడా ఆక్రందనలున్ననూ శుభప్రదము.

శుక్రమౌఢ్యమి 80 రోజులు

(13.02.2021 లగాయితు 04.05.2021 వరకు)

గత సంవత్సరములో ది.13.02.2021 తేదీని ప్రారంభమైన శుక్ర మౌఢ్యమి ఈ సంవత్సరములో ది. 04.05.2021 మంగవారం ఉ 6.45 ని||లకు పశ్చాదుతితో శుక్ర: పడమర దిశలో శుక్రుడు ఉదయించుట వలన శుక్రమౌఢ్యమి త్యాగమగును.

శుక్ర మౌఢ్యమి 13 రోజులు

(02.01.2022 లగాయితు 15.01.2022 వరకు)

ది. 02.01.2022 ఆదివారం రాత్రి గం. 12.50 ని||లకు పశ్చాదస్తమితో శుక్ర: పడమరదిశలో శుక్రుడు అస్తమించుట వలన శుక్రమౌఢ్యమి ప్రారంభమై ది. 15.01.2022 శనివారం ప్రాగుదితో శుక్ర: తూర్పులో శుక్రుడు ఉదయించుట వలన శుక్రమౌఢ్యమి త్యాగమగును.

Online Print Book Store Devullu.com

గురు మౌఢ్యమి 29 రోజులు
(19.02.2022 లగాయితు 20.03.2022 వరకు)

ది. 19.02.2022 శనివారం ఉ గం. 10.09 ని||లకుపశ్చాదస్తమితో గురు: పడమర దిశలో గురుడు అస్తమించుట వలన గురు మౌడ్యమి ప్రారంభమై ది. 20.03.2022 ఆదివారం ప్రాగుదితో గురు: తూర్పు దిశలో గురుడు ఉ దయించుట వలన గురుమౌడ్యమి త్యాగమగును.

మౌఢ్యమిలో చేయరానివి

బావి, చెరువులు త్రవ్వుట, యాగము చేయుట, దేవతా ప్రతిష్టలు, వివాహ ఉపనయనములు, విద్యారంభం, గృహారంభ ప్రవేశములు, చెవులు కుట్టుట, మహాదానములు, వనములు స్థాపించుట, నూతన మంత్రానుష్టానము, పట్టాభిషేకము, వివాహ నిశ్చయ తాంబూలములు, నూతనముగా వ్యాపారములు ప్రారంభించుట, దత్తత స్వీకారము శుభకార్యములు ఆచరించరాదు.

మౌఢ్యమిలో ఆచరించేవి

గర్భిణీ స్త్రీలు పురిటికి వెళ్లుట, జనన శాంతులు, నవగ్రహ హోమ | దానములు చేయుట, జాతక రీత్యా గ్రహశాంతి ఆచరించుట, అన్నప్రాశన, నామకరణ, సమస్త వ్రతములు ఆచరించవచ్చును.

సింధూ నదికి పుష్కరాలు

21.11.2021 ఆదివారం నుండి 02.12.2021 గురువారం వరకు

ది. 21.11.2021 శనివారం రాత్రి గం.11.28 ని||కు గురుడు కుంభరాశిలో ప్రవేశించుట వలన సింధూ నదికి సార్ధ త్రికోటి తీర్థ సహిత పుష్కరకాలం ప్రారంభ మగును. ది.21.11.2021 ఆదివారం నుండి ది. 02.12.2021 గురువారం వరకు 12 రోజులపాటు పుష్కరాలు జరుగును. పుష్కరకాలంలో సింధూనది యందు మూడున్నర కోట్ల పుణ్య తీర్థాలు వాటికి అధిపతియైన పుష్కరులు, సిద్ధులు, పితృదేవతలు, సమస్త దేవగణాలతో పాటు బ్రహ్మదేవుడు సింధూనది యందు ఉండుట వలన సింధూ నదీ జలాలు శక్తివంతంగా ప్రభావితం అవుతాయి. పుష్కర సమయంలో చేసే స్నానం, దానం, జపతపాలు, పితృ దేవతలకు చేయు తీర్థ శ్రాద్ధ, తర్పణాలు, దేవతార్చనలు చేయుట వలన పితృ దేవతలు తరించి వారి ఆశీస్సులు వలన మనకు ఆయురారోగ్యములు కలుగును. సింధూ నదికి పుష్కరాలు లడక్, కాశ్మీర్, పాకిస్థాన్, కరాచీలో జరుగుతాయి.

ఈ సంవత్సరం కనిపించే గ్రహణములు లేవు

దక్షిణాయణ–ఉత్తరాయణ ప్రారంభములు

ది. 16.07.2021 శుక్రవారం సాయంత్రం గం. 4. 54 ని||కు సూర్య భగవానుడు కర్కాటక రాశిలో ప్రవేశించుట వలన దక్షిణాయణం ప్రారంభమగును. ఈ రోజే దక్షిణాయణ పుణ్యకాలం.

ది. 14.01.2022 శుక్రవారం మధ్యాహ్నం గం.2.29 ని||లకు సూర్య భగవానుడు మకరరాశిలో ప్రవేశించుట వలన ఉ త్తరాయణం ప్రారంభమగును. ఈ రోజే ఉత్తరాయణ పుణ్యకాలం.

కర్తరి ప్రవేశము

ది. 04.05.2021 మంగళవారం మధ్యాహ్నం గం. 3.15 ని||లకు భరణి నక్షత్రం 3వ పాదంలో ప్రవేశించుట వలన చిన్న కర్తరి ప్రారంభమగును.

Online Print Book Store Devullu.com

ది.11.05.2021 మంగళవారం మధ్యాహ్నం గం. 12.34 ని||లకు సూర్య భగవానుడు కృత్తిక నక్షత్రం 1వ పాదంలో పవేశించుట వలన పెద్ద |కర్తరి ప్రారంభమగును.

ది. 28.5.2021 శుక్రవారం రాత్రి గం.8.08 ని||లకు సూర్య భగవానుడు రోహిణీ నక్షత్రం 2వ పాదంలో ప్రవేశించడంతో పెద్దకర్తరి త్యాగమగును.

కర్తరిలో చేయరానివి

కర్తరిలో చెట్లు కొట్టుట, ఇల్లు నేయించుట, గృహ సంబంధమైన వడ్రంగి, తాపీ పనులు చేయరాదు - దేవాలయ పనులకు దోషం లేదు.

కందాయ ఫలములు

అశ్వి	భర	కృత్తి	రోహి	మృగ	ఆర్ద్ర	పున	పుష్య	ఆశ్లే	మఖ	పుబ్బ	ఉత్త	హస్త	చిత్త
0	3	6	1	4	7	2	5	0	3	6	1	4	7
2	0	1	2	0	1	2	0	1	2	0	1	2	0
1	3	0	2	4	1	3	0	2	4	1	3	0	2
స్వాతి	విశా	అనూ	జ్యేష్ఠ	మూల	హ.షా	ఉ.షా	శ్రవ	ధని	శత	పూ.భా	ఉ.భా	రేవ	
2	5	0	3	6	1	4	7	2	5	0	3	6	
1	2	0	1	2	0	1	2	0	1	2	0	1	
4	1	3	0	2	4	1	3	0	2	4	1	3	

కందాయము 1కి 4 నెలలు చొప్పున ఫలము వర్తించును. మొదటి సున్నా వలన భయము, వ్యాధి, మధ్య సున్నా వలన ధన నష్టము, అవమానములు, చివరి సున్నా వలన ధన నష్టము, వ్యర్థ ఫలం బేసి సంఖ్య వలన ధనలాభము,సమ సంఖ్య మిశ్రమ ఫలం సున్నా వలన శూన్యఫలం కలుగును.

ద్వాదశరాశులకు

ఆదాయ – వ్యయములు

	రాశి	ఆదా	వ్యయ
1	మేషం	8	14
2	వృషభం	2	8
3	మిధునం	5	5
4	కర్కాటక	14	2
5	సింహం	2	14
6	కన్య	5	5
7	తుల	2	8
8	వృశ్చికం	8	14
9	ధనూ	11	5
10	మకరం	14	14
11	కుంభం	14	14
12	మీనం	11	5

రాజపూజ్యం – అవమానములు

	రాశి	రాజు	మేషం
1	మేషం	4	3
2	వృషభం	7	3
3	మిధునం	3	6
4	కర్కాటక	6	6
5	సింహం	2	2
6	కన్య	5	2
7	తుల	1	5
8	వృశ్చికం	4	5
9	ధనూ	7	5
10	మకరం	3	1
11	కుంభం	6	1
12	మీనం	2	4

సర్వదాయకం – 96 సర్వ వ్యయం – 108 అధిక వ్యయం – 12

Online Print Book Store Devullu.com

మకర సంక్రాంతి పురుష లక్షణం

సూర్య భగవానుడు సకల ప్రాణి కోటికి మూలాధారమై ఉన్నాడు. సూర్యుని యొక్క ప్రతి గమనము నందు సకల జీవరాశికి శుభాశుభాలు కలిగించుచున్నాడు. ది. 14.01.2022 వ తేదీ శ్రీ ప్లవ నామ సంవత్సరము పుష్య శుద్ధ ద్వాదశి శుక్రవారం మ గం.2.29 ని||లకు రోహిణి నక్షత్రం చతుర్థ చరణం వృషభరాశి, వృషభ లగ్నమందు బ్రహ్మయోగము. బాలువ కరణము నందు సూర్యుడు మకరరాశిలో ప్రవేశించుచున్నాడు.

మకర సంకాంతి పురుషుడు

1.	నామధేయం	మిశ్ర	పశుహాని
2.	స్నానం	శంభోదకం	సుఖం
3.	అక్షత ధారణ	మినుములు	మినుములు నష్టం
4.	వస్త్రధారణ	ఎరుపు	రోగములు
5.	గంధధారణ	చందనం	విప్ర నాశము
6.	పుష్పధారణ	జాజి	సుశోభనం
7.	భూషణధారణ	ముత్యము	శుభములు
8.	భోజనపాత్ర	వెండి	సుభిక్షము
9.	ఆహారం	పాయసం	పశు నాశనం
10.	ఫలములు	అరటి	అరటి తోటకు నష్టం
11.	ఆయుధం	భిండి	పశు, జంతు నాశనం
12.	ఛత్రం	ఎరుపు	మహాయుద్ధము
13.	వాహనము	పులి	మృగ నాశనము
14.	ముఖము	క్రోధ	జననాశనము, వ్యాధి, భయం
15.	అవస్థ	కూర్చొని	సామాన్యవృష్టి
16.	గమనం	దక్షిణం	దక్షిణ దేశములకు అరిష్టం
17.	తిధి	ద్వాదశి	ఉత్తమ ఫలం
18.	వారము	శుక్ర	సుభిక్షము
19.	నక్షత్రము	రోహిణి	విరోధములు
20.	కాలము	అపరాహ్నం	శూద్ర నాశనం
21.	లగ్నము	వృషభ	సమాన సుఖ:దు:ఖములు
22.	పక్షము	శుక్లపక్షం	దుర్భిక్షం, క్షేమం

ఈ విధముగా సూర్య భగవానుడు మకర రాశిలో మకర సంక్రాంతి పురుషుడుగా ప్రవేశించి జనులకు శుభాశుభములు కలిగించుచున్నాడు. కావున 14.01.2022 శుక్రవారం రోజున మకరసంక్రమణ పుణ్యకాలమగును. ఈ పుణ్యకాలంలో ఎవరి శక్తి కొలది వారు బియ్యం, ధాన్యం, పళ్లు, కాయగూరలు, వస్తు వస్త్రములు మొదలగునవి దానము చేయుట వలన గ్రహబాధలు తొలగును. పితృదేవతలనుద్దేశించి చేయు స్నాన, దాన, శ్రాద్ధముల వలన వారి ఆశీస్సులతో మనకు సకలైశ్వర్యములు సిద్ధించును.

Online Print Book Store Devullu.com

శ్రీ ప్లవ నామ సంవత్సర గ్రహ సంచారము

రవిసంచారము

మీన – రవి

13.04.2021	మేషం	రా 2.33
14.05.2021	వృషభం	రా 11.25
15.06.2021	మిధునం	ఉ 6.01
16.07.2021	కర్కాటకం	సా 4.54
16.08.2021	సింహం	రా 1.17
16.09.2021	కన్య	రా 1.13
17.10.202	తుల	మ 1.12
16.11.2021	వృశ్చికం	మ 1.03
15.12.2021	ధనూ	రా 3.44
14.01.2022	మకరం	మ 2.29
12.02.2022	కుంభం	రా 3.27
14.03.2022	మీనం	రా 12.16

కుజ సంచారము

వృషభ – కుజ

13.04.2021	మిధునం	రా 1.13
02.06.2021	కర్కాటకం	ఉ 6.51
20.07.2021	సింహం	సా 5.55
05.09.2021	కన్య	రా 3.58
21.10.2021	తుల	రా 2.02
04.12.2021	వృశ్చికం	తె 5.58
16.01.2022	ధనూ	సా 4.33
26.02.2022	మకరం	మ 3.49

బుధసంచారము

మీనం – బుధ

16.04.2021	మేషం	రా 8.57
01.05.2021	వృషభం	ఉ 5.43
26.05.2021	మిధునం	ఉ 8.54
29.05.2021	వక్ర ప్రా॥	తె 4.42
02.06.2021	వక్రవృషభం	రా 2.14
22.06.2021	వక్రత్యాగం	రా 3.52
07.07.2021	మిధునం	ఉ 11.04
25.07.2021	కర్కాటకం	ఉ 11.40
08.08.2021	సింహం	రా 1.34
26.08.2021	కన్య	ఉ 11.21
22.09.2021	తుల	ఉ 8.24
27.09.2021	వక్రప్రా॥	ఉ 11.17
01.10.2021	వక్ర కన్య	రా 2.45
18.10.2021	వక్రత్యాగం	రా 9.13
02.11.2021	తుల	ఉ 9.52
20.11.2021	వృశ్చికం	తె 4.50
09.12.2021	ధనూ	తె 6.06
29.12.2021	మకరం	ఉ 11.32
14.01.2022	వక్ర ప్రా॥	సా 5.44
04.02.2022	వక్రత్యాగం	ఉ 10.09
06.03.2022	కుంభం	ఉ 11.25
24.03.2022	మీనం	ఉ 10.56

గురు సంచారము

కుంభం –గురుడు

21.06.2021	వక్రప్రా॥	ఉ 5.30
14.09.2021	వక్రమకరం	మ 2.24
18.10.2021	వక్రత్యాగం	ఉ 8.33
20.11.2021	కుంభం	రా 11.28

శుక్ర సంచారము

మేషం– శుక్రుడు

04.05.2021	వృషభం	మ 1.26
28.05.2021	మిధునం	రా 12.01
22.06.2021	కర్కాటకం	మ 2.22
17.07.2021	సింహం	ఉ 9.30
11.08.2021	కన్య	ఉ 11.32
05.09.2021	తుల	రా 12.50
02.10.2021	వృశ్చికం	ఉ 9.47
30.10.2021	ధనూ	సా 4.12
08.12.2021	మకరం	మ 2.03
19.12.2021	వక్ర ప్రా॥	సా 4.50
30.12.2021	వక్రధనస్సు	ఉ 7.54
29.01.2022	మకరం	ఉ 10.18
31.03.2022	కుంభం	ఉ 8.40

శని సంచారము

మకరం – శని

23.05.2021	వక్ర ప్రా॥	రా 9.38
11.10.2021	వక్రత్యాగం	రా 2.28

ఈ సం.రం.అంతా మకరరాశిలో శని

రాహు–కేతు సంచారము

ఈ సంవత్సరం అంతా
వృషభ రాహు - వృశ్చిక కేతు

Online Print Book Store Devullu.com

2021 శ్రీ ప్లవ నామ సంవత్సర కార్తి ప్రవేశములు : ఫలితములు

నెం.	కార్తి	ప్రా. తేది	వారం	ప్రవేశం	నక్షత్రం	రాశి	వాహన ఫలితములు
1	భరణి	27.04.2021	మంగ	సా 6.24	స్వాతి	తులా	మహిష వాహనం - సువృష్టి, అధిక వర్షాలు, తుఫాన్లు
2	కృత్తిక	11.05.2021	మంగ	మ12.34	భరణి	మేషం	అశ్వ వాహనం - పర్వత వృష్టి, జల్లులు
3	రోహిణి	25.05.2021	మంగ	ఉ 8.46	విశాఖ	తులా	మేష వాహనం - అల్పవృష్టి, గాలులు
4	మృగశిర	08.06.2021	మంగ	ఉ 6.37	కృత్తిక	మేషం	గజ వాహనం - పర్వత వృష్టి, జల్లులు
5	ఆర	22.06.2021	మంగ	ఉ 5.38	విశాఖ	తులా	సృగాల వాహనం - అల్పవృష్టి, సుడి గాలులు
6.	పునర్వసు	05.07.2021	సోమ	తె 5.16	కృత్తిక	వృషభం	శిఖి వాహనం - ఖండవృష్టి, అక్కడక్కడ వర్షాలు
7	పుష్యమి	19.07.2021	సోమ	తె 4.45	అనూరాధ	వృశ్చికం	మూషిక వాహనం - అల్పవృష్టి, గాలితో జల్లులు
8	ఆశ్లేష	02.08.2021	సోమ	రా 3.42	రోహిణి	వృషభం	మహిష వాహనం - సువృష్టి, వర్షాలు
9	మఖ	16.08.2021	సోమ	రా 1.17	అనూరాధ	వృశ్చికం	గజ వాహనం - పర్వత వృష్టి, వర్షాలు
10	పుబ్బ	30.08.2021	సోమ	రా 9.20	రోహిణి	వృషభం	మండూక వాహనం - సువృష్టి, వర్షాలు
11	ఉత్తర	13.09.2021	సోమ	మ 3.06	జ్యేష్ఠ	వృశ్చికం	గార్ధభ వాహనం - అల్పవృష్టి, తక్కువ వర్షాలు
12	హస్త	27.09.2021	సోమ	ఉ 6.42	రోహిణి	వృషభం	మూషిక వాహనం - అల్పవృష్టి, తక్కువ వర్షాలు
13	చిత్త	10.10.2021	ఆది	రా 7.37	జ్యేష్ఠ	వృశ్చికం	మహిష వాహనం - సువృష్టి, వర్షాలు
14	స్వాతి	24.10.2021	ఆది	ఉ 6.12	రోహిణి	వృషభం	గజ వాహనం - పర్వత వృష్టి, పర్వతాలపై వర్షాలు
15	విశాఖ	06.11.2021	శని	మ 2.20	అనూరాధ	వృశ్చికం	సృగాల వాహనం - అల్పవృష్టి, జల్లులు
16	అనూరాధ	19.11.2021	శుక్ర	రా 8.25	కృత్తిక	వృషభం	మహిష వాహనం - సువృష్టి, శీతల వాయువు

Online Print Book Store Devullu.com

మాసవారీ వాతావరణం – విషయములు

1. **చైత్రమాసం :** ఏప్రియల్ 13 నుండి మే 11 వరకు : రవి వాయు, మహా వాయు నాడులలోను, కుజుడు దహన, సౌమ్య నాడులలోను, బుధుడు దహన, వాయు, మహావాయు నాడులలోను, గురుడు అమృత నాడిలోను, శుక్రుడు వాయు, మహావాయు నాడులలోను, శని అమృత నాడిలోను సంచరించుట వలన మహావాయు, వాయు నాడుల ప్రభావం అధికంగా ఉన్నందున ఈ మాసము నందు అధికమైన గాలులు మరియు తుఫాన్, అల్పపీడనములు.

2. **వైశాఖ మాసం :** మే 12 నుండి జూన్ 10 వరకు : రవి మహా వాయు, వాయు, దహన నాడులలోను, కుజుడు సౌమ్య, రస, జల నాడులలోను, బుధుడు వాయు, దహన నాడులలోను, గురుడు జలనాడిలోను, శుక్రుడు వాయు, దహన, సౌమ్య నాడులలోను, శని అమృత నాడిలోను సంచరించుట వలన వాయు, దహన నాడుల ప్రభావము అధికంగా ఉన్నందున ఈ మాసము నందు వేడి గాలులు అధిక ఉష్ణోగ్రతలు.

3. **జ్యేష్టమాసం :** జూన్ 11 నుండి జూలై 10 వరకు : రవి దహన, సౌమ్య, రస నాడులలోను, కుజుడు జల, అమృత నాడులలోను, బుధుడు దహన, వాయు నాడులలోను, గురుడు జల నాడిలోను, శుక్రుడు సౌమ్య, రస, జల, అమృత నాడులలోను, శని అమృత నాడిలోను సంచరించుట వలన జల, అమృత నాడుల ప్రభావం అధికంగా ఉన్నందున ఈ మాసము నందు తొలకరి జల్లులు, వర్షములు ప్రారంభమగును.

4. **ఆషాఢమాసం :** జూలై 11 నుండి ఆగష్టు 8 వరకు : రవి రస, జల అమృత నాడులలోను, కుజుడు అమృత నాడిలోను, బుధుడు దహన, సౌమ్య, రస, జల, అమృత నాడులలోను, గురుడు అమృ నాడిలోను, శుక్రుడు అమృత, జల నాడులలోను, శని అమృత నాడిలోను సంచరించుట వలన అమృత నాడుల ప్రభావము అధికంగా ఉన్నందున ఈ మాసము నందు ఉత్తరార్ధములో అధిక వర్షములు.

దోష పరిహారం : ఈ రాశి వారికి గురుడు విశేష దోషి శని సామాన్యం. కావున గురునికి నమక సంపుటిత గురుజపం 16 వేలు జరిపించి తర్పణం. హోమం ఈశ్వర అభిషేకం 1 1/4 కేజీ శనగలు దానం యివ్వాలి. గురువారములు నియమం పాటించాలి శని త్రయోదశి రోజున శనికి తైలాభిషేకం, తిలదానం యివ్వాలి. ఏకాదశి గురువారం కలిసిననాడు ఉదయం పార్థివ లింగార్చన చేసి ఉపవాసం ఉండి, సాయంత్రం సత్యన్నారాయణ స్వామి వ్రతం చేసిన సకల కార్యములు సిద్ధించును. గృహమున కాని శివాలయమున కాని మహాశివరాత్రినాడు రుద్రాభిషేకం. సహస్ర బిళ్వార్చన జరిపించిన సర్వారిష్టాలు తొలగును. ''గోపాలరక్ష'' ధరించిన సకల దోష నివారిణి కావలసినవారు 550/- లు యం.ఓ లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలో పంపగలము గోత్రం, పేరు, చిరునామా వివరముగా పంపగలరు.

ఏప్రియల్ : ద్రవ్య లాభము. మనస్సున సౌఖ్యము. స్త్రీ వ్యామోహము. ప్రయత్నించిన కార్యములు కలిసి వచ్చుట. పెద్ద వారితో పరిచయాలు. నూతన వస్తు వస్త్ర లాభములు దైవ సంబంధింత ధనవ్యయం. ఇంటియందు ఆనందకరమైన జీవనము.

Online Print Book Store Devullu.com

మే : తల్లికి అనారోగ్యము, కుటుంబం నందు కలహములు, కోపము అధికమగుట, తెగింపు, భయం, విరోధములు, చుట్టములతో విరోధము తేజస్సు తగ్గుట, ఉద్యోగము చెడిపోవుట.

జూన్ : ధనమునకు ఇబ్బందులు, శిరోవేధన, అదికారుల ఒత్తడి పెరుగుట, ఏ వ్యవహారము పూర్తిగాక సోమరితనము పెరుగుట, అపకీర్తి, భార్యతో మాటామాటా పట్టింపులు, అన్యోన్య తగ్గుట, ఆకస్మిక కలహములు, జాగ్రత్త అవసరము, మందబుద్ధి ఆధిక్యత, ధన వ్యయం

జూలై : అనవసరపు ఖర్చులు, అధిక నష్టములు. వ్యాపారం నడవక అశాంతి, అపనిందులు, ధైర్యము అధికము, చుట్టములతోను, స్నేహితులతోను కలసి ఉండుట, కుమారులతో సౌఖ్యము, ఇష్టము సిద్ధించును.

ఆగష్టు : రక్త సంబంధీకులకు అనారోగ్యము, పరామర్శలు చేయుట, పెద్దవారితో విరోధములు, శుభకార్యములు అనుకూలించకపోవుట, నరాల బలహీనత తగ్గి, మానసిక ప్రశాంతత, స్నేహ భాందవ్యములు పెరుగుట, పెద్ద వారితో స్నేహములు, పాతబాకీలు వసూలు అగుట.

సెప్టెంబరు : స్థిరాస్తి లాభములు, రాజకీయ వ్యవహారములందు జయము, వ్యవసాయాభివృద్ధి ధనలాభము,మనస్సున ఆందోళన దొంగల వలన భయము, మనస్సున భీతి, హృదయమున సంకటము, అనారోగ్యము.

అక్టోబరు : ధన లాభము ప్రయాణములందు కార్య జయము, భార్య భర్తల మధ్య అన్యోన్యత, పెద్ద వారితో స్నేహములు, వాహనయోగం, ఇంటియందు శుభకార్యము. భూగృహ వస్తు లాభములు, చేయువృత్తి, వ్యాపారాదులు యందు లాభములు.

నవంబరు : వ్యాపారాదులు యందు ధనలాభాలు, ఆయుధముల వలన ప్రమాదములు, నేత్ర సంబంధిత అనారోగ్యములు, వ్యసనములందు ఆసక్తి అధికారులతో విరోధములు, నూతన వ్యక్తులతో స్నేహ లాభములు, అనవసరపు ప్రయాణములు, భార్య మూలక ధన వ్యయము, కీర్తి.

డిసెంబరు : మనఃచాంచల్యము, ఆదాయము బాగుండును. స్నేహితులతో చిన్న చిన్న విరోధములు, వ్యాపారములందు అర్ధలాభములు, ప్రయత్నించిన కార్యములు విజయవంతం అగుట, వస్త్ర, వ్యాపార ధాన్య లాభములు.

జనవరి (2022) : మనస్సున ఆనందము, అసత్యములు పలుకుట, మనస్సున సౌఖ్యము, విరోధములు, నిందలు, కలహములు, విపరీత ధనవ్యయం.

ఫిబ్రవరి : అనుకొన్న పనులు నెరవేరుట, తీర్థయాత్రలు కలసి వచ్చుట, వస్తు, వాహనములు కొనుట, విందులు, వినోదముల యందు పాల్గొనుట, స్త్రీ సౌఖ్యము.

మార్చి : ఆరోగ్యము బాగుండును, బంధుమిత్రులతో సంతోషములు, అనుకోని లాభములు, వ్యవసాయదారులకు అధిక లాభములు వాహన సౌఖ్యము, పరస్త్రీ పరిచయం.

Online Print Book Store Devullu.com

సింహరాశి

మఖ 1, 2, 3, 4 పా., పుబ్బ 1, 2, 3, 4 పా. ఉత్తర 1 పా.

ఆదాయం -2, వ్యయం-14, రాజ్యపూజ్యం-2, అవమానం-2

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 1

అదృష్ట సంఖ్యలు – రత్నములు

మఖ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(3)	అదృష్ట రత్నం – వైడూర్యం
పుబ్బ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(8)	అదృష్ట రత్నం – వజ్రం
ఉత్తర నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(1)	అదృష్ట రత్నం – కెంపు

మఖ నక్షత్ర స్త్రీలు వైడూర్యం ఎడమచేయి చిటికెన వ్రేలునకు; పురుషులు కుడిచేయి చిటికెన వ్రేలునకు; పుబ్బనక్షత్ర స్త్రీ పురుషులు వజ్రం కుడిచేయి చూపుడు వ్రేలునకు; ఉత్తర నకి స్త్రీ, పురుషులు కెంపు కుడిచేయి ఉంగరం వ్రేలునకు రత్న సంబంధిత గ్రహ జపము జరిపించి ఉంగరములు శుభసమయమున ధరించుట అత్యంత శ్రేయోదాయకము.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు ఈ సంవత్సరం అంతయూ సప్తమస్థానమున కుంభరాశియందు సంచరించును. శని ఈ సం||రం అంతయూ షష్ఠమ స్థానమున మకరరాశియందు సంచరించును. రాహు, కేతువులు ఈ సం||రం అంతయూ దశమ స్థానమున వృషభరాశియందు రాహువు. అష్టమ స్థానమున వృశ్చికరాశి యందు కేతువు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా అన్ని విధాలా సప్తమ గురుడు. షష్ఠమ శని యోగవంతముగా యుండును. జరిగిన సంవత్సరములో ఉన్న ఆందోళనలు పూర్తిగా తగ్గి అన్నిరంగాల వారికి రాజయోగకాలముగా యుండును. ఆరోగ్యమునందు మాత్రము జాగ్రత్త వహించాలి. పెద్ద వారితో, అధికారులతో, నాయకులతో, స్నేహబాంధవ్యాలు పెరుగును. తన మనస్సున ఇష్టమయిన పనులు సిద్ధించును. ఏ పని తలపెట్టినను నిర్వఘ్నముగా నెరవేరుట. ధన, ధాన్య కీర్తిప్రతిష్ఠలు వృద్ధి అగును. బంధుమిత్రజనులతో సంతోషకరమైన మాటలు వినుట, ఉండుట, స్త్రీల వలన సౌఖ్యం. అనగా యింట గృహిణి. మాతృ, సోదరీల మూలక మైత్రి, సౌఖ్యము. నూతన గృహ నిర్మాణము చేపట్టుట. క్రితము తలపెట్టిన గృహము పూర్తి అగుట. మనస్సు ఎల్లప్పుడూ నిర్మలంగా యుండుట. దేహమున బలము. తేజస్సు వృద్ధి యగుట. రాజకీయ కార్యములు యందు పాల్గొనుట, వృద్ధి పెరుగును. సర్వజన వశీకరణ చేయు ధర్మకార్యములు సిద్ధి పొందుట. దేవతా

Online Print Book Store Devullu.com

మంత్రానుష్ఠానయోగము. ప్రజలయందు గౌరవం పెరుగుట. పట్టిందల్లా బంగారమే అన్నట్లుగా యుండును. వ్యవసాదారులు వ్యవసాయం నూతన విధానముగా చేయుట. అందరి మన్ననలు పొందుట. విద్యార్థులకు మంచి గుర్తింపు కాలము. ఉద్యోగస్తులకు మంచి అనుకూలము. ప్రమోషన్లు స్వస్థలములందు బదిలీలు, గుర్తింపు, సన్మాదులు, గృహమున శుభకార్యములు. ఆగివున్న ప్రతీ పనీ విజయము. ఎక్కడకు వెళ్ళిననూ మంచి ఆదరణ, గుర్తింపు నూతన వ్యవహారములకు, శ్రీకారము. నూతన వ్యక్తులు పరిచయాలు జల్లెడ వేసి స్నేహము చేసిననూ మంచి కీర్తి. అభివృద్ధి కార్యక్రమాలు చేయుదురు. మానసిక ధైర్యం, పాత ఋణములు తీరుట, ప్రతీ వ్యవహారం హడావిడి లేకుండా నిదానముగా చేసిన చాలా సంవత్సరములు మంచి యోగముగా యుండును. లేనిచో యిబ్బందులు. వర్గములు భావన చేయుకుండుట మంచిది. తరచూ ఆలోచనలు స్థిరముగా ఉండకపోవుట మంచిదికాదు. ఆరోగ్యము నందు వ్యసనాలరీత్యా పాడగును. జాగ్రత్త అవసరం. వ్యాపార, ఉద్యోగస్తులకు గతము కంటే యోగదాయకం. మఖ నక్షత్ర జాతకులకు శని మకరాశియందు సంచారము యోగం. భోగం, విశేష ధనలాభము క్రింద పనిచేయు వారి వలన కూడా కలిసి వచ్చును. ఉద్యోగస్తులకు మంచికాలము. పుబ్బ, ఉత్తర నక్షత్ర జాతకులను, సామాన్యకాలం. ఫైనాన్స్, వస్త్ర, ఫ్యాన్సీ, కిరాణా, బొగ్గు గనులు, గ్రానైట్ వ్యాపారస్తులకు, అనుకూలము చెరువులు, తోటలు వారికి కొంచెంఅనారోగ్య సమస్యలు క్రీడారంగంలో ఉన్నవారికి గుర్తింపు. స్టేషనరీ, సిమెంటు, పువ్వులు, పండ్లు, కాయగూరలు వ్యాపారస్తులకు ధనలాభం.

దోష పరిహారం : ఈ రాశి వారికి కేతుగ్రహము దోషి. కావున కేతుగ్రహ జపం, తర్పణం, హోమం. 1 1/4 కేజీల ఉలవలు దానం. ఈశ్వర అభిషేకం జరిపించాలి. దోష సాంద్రత తగ్గి శుభఫలములు వచ్చును. ప్రతీ మంగళవారం సుబ్రహ్మణ్యస్వామి ఆలయ దర్శనం చేయుట వలన ఆరోగ్యం, కీర్తి, స్కంద షష్ఠి రోజున 11 లీటర్లు ఆవుపాలతో కుమారస్వామి వారికి అభిషేకం జరిపించి, అన్నశాంతి జరిపించిన మీ కుటుంబం సౌఖ్యముగా యుంటుంది. మంగళవారం నియమాలు పాటించాలి. ''కేతు గ్రహరక్ష'' ధరించుట వలన కేతువు గ్రహదోషం తొలగును. కావలసినవారు 550/- రూ.లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలోపుగా పంపగలవారము. గోత్రము, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : అధిక శ్రమ శరీరమున బద్ధకము. పాపకార్యములు యందు యిష్టత. దుర్మార్గులతో సహవాసము. వ్యవసనములరీత్యా అధిక ధన వ్యయం. నూతన స్త్రీ పరిచయాలు. భార్యతో స్వల్ప విరోధము. గృహమున శుభకార్యాల రీత్యా అధిక ధన వ్యయం. అనుకోని ప్రయాణము. ఋణబాధలు అకాల భోజనము.

మే : రాజకీయ నాయకుల మన్నన, స్వబుద్ధిచే ప్రారంభించిన పనులు నెరవేరుట, ధన ధాన్యాభివృద్ధి, సంతోషము, మనస్సున ధైర్యము, విందులో పాల్గొనుట, ధర్మకార్యముల కొరకై ధనము ఖర్చు చేయును. సంతాన లాభము గృహ నిర్మాణాదులు ప్రారంభించుట.

జూన్ : ధనలాభములు, మనస్సున తలచిన కార్యములు వెంటనే నెరవేరుట, విదేశీ ప్రపయాణములు, వేళదాటిన భోజనములు, మిత్రులతో మాటా మాటా

Online Print Book Store Devullu.com

పట్టింపులు, కోర్టు వాయిదాలు, అనుకూలం. నూతన గృహ నిర్మాణాది పనులు కలసి వచ్చుట. పెండింగ్ ఉన్న పనులు నెరవేరుట వల్ల మనసు నందు సంతోషము.

జూలై : వ్యాపారులకు ధనలాభం. ఇంటియందు శుభకార్యములు, విందు, వినోదముల యందు పాల్గొనుట, కీర్తి వృద్ధి, ఉత్సాహంగా ఉండుట, ప్రపయత్నించిన కార్యములు నెరవేరుట. భార్యతో స్వల్ప విరోధాలు. ఇంటియందు స్వల్ప అనారోగ్యములు, భార్య తరఫున వారితో మాటా మాటా పట్టింపులు. శుభకార్యములలో పాల్గొందురు.

ఆగష్టు : నూతన వస్తు వస్త్రములు కొనుగోలుచేయుట, మనస్సు నిర్మలత్వం, దైవకార్యముల యందు పాల్గొనుట, తీర్థయాత్రలు చేయుదురు. ఏ పనైనా ధైర్యంగా చేయుట, నూతన స్త్రీ పరిచయాలు, సోమరితనం కలిగివుండుట. అవమానాలు, ఎదురగును. కులాచార ప్రకారం దైవకార్యము చేయుట.

సెప్టెంబరు : చెడు తలంపులు, చెడు స్నేహములు చేయుట, శత్రువులతో వాదములు, ప్రపయాణాల రీతిలో ధనవ్యయం దుఃఖవార్తలు వినుట, పాప కర్మల యందు ఇష్టత, విపరీతమైన కోపము, స్వల్ప అనారోగ్యము, శత్రువృద్ధి. నూతన గృహ నిర్మాణాదులు ప్రారంభం చేయుదురు.

అక్టోబరు : వివాహాది శుభకార్యములకై, ఆలోచనలు, శుభములకు ధన వ్యయం, జాయింటు వ్యాపారస్తులకు కొంచెం ఇబ్బందులు, రాజకీయ నాయకులతో పరిచయాలు, పాత మిత్రుల కలయిక, అవసరానికి ఏదో విధంగా ధనం చేతికి అందును. ఋణములు తీరుట.

నవంబరు : ప్రయత్నించిన కార్యములు సఫలీకృతమగును, సోమరితనము అధికము, బుద్ధిమందత్వం, బంధు వర్గం వారితో విరోధాలు, గొప్ప ఆపద నుండి బయటపడుట, స్నేహ మూలక ధనవ్యయం, అనారోగ్యం రీత్యా ధనవ్యయం వలన కింద పనిచేసే వారి వల్ల ధనలాభం ఇష్టం సిద్ధించును.

డిసెంబరు : పాత ఋణములు తీరుట, పాత మిత్రుల కలయిక, కీర్తి వృద్ధి, స్త్రీ మూలక లాభములు, జ్ఞాపక శక్తి తగ్గుట, శిరోవేదన, భార్య భర్తలు మధ్య అన్యోన్యత, రాజకీయ గౌరవం పెరుగుట.

జనవరి (2022) : ఋణములు చేయుట, నూతన వ్యాపారముల కొరకు ఆలోచనలు, వృత్తి ఉద్యోగాదులు సామాన్యము, తొందరపాటు నిర్ణయాలు చేయుట, పుణ్యక్షేత్ర దర్శనాలు చేయుట. రాజీలు చేయుట, ఉద్యోగ ప్రయత్నములు కలసి వచ్చును. ఉద్యోగ లాభము.

ఫిబ్రవరి : గృహ మార్పులు ప్రయత్నించిన కార్యములు సిద్ధించుట, పూర్వం పెట్టిన పెట్టబడులు లాభం వచ్చును. కోర్టు వ్యవహారముల యందు విజయం సాధించగలరు. ప్రమోషన్లు, అనుకున్న చోట్లకు బదిలీలు, గృహమునందు అలంకార వస్తువులుకొనుట, ఇంటియందు శుభకార్యములు.

మార్చి : ఈ నెల శుభాశుభమిశ్రమముగా ఉండును. పాత బాకీలు తీర్చగలరు. అనవసరపు ప్రయాణాలు, ఇష్టము సిద్ధించుట, మనస్సు నిర్మలంగా ఉండుట, సభా గౌరవాది మర్యాదులు, సన్మాదులు జరుగును. పరామర్శలు చేయుదురు. ఇంటా బయట సంతోష వాతావరణం కలిగి ఉండును.

Online Print Book Store Devullu.com

కన్యారాశి

ఉత్తర 2, 3, 4, పా. హస్త 1, 2, 3, 4 పా. చిత్త 1, 2 పా.

ఆదాయం -5, వ్యయం-5, రాజ్యపూజ్యం-5, అవమానం-2

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 5

అదృష్ట సంఖ్యలు – రత్నములు

ఉత్తర నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (1) అదృష్ట రత్నం – కెంపు
హస్త నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (2) అదృష్టరత్నం – ముత్యము
చిత్త నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (9) అదృష్టరత్నం – పగడము

ఉత్తర నక్షత్ర స్త్రీపురుషులు కెంపు కుడిచేయి ఉంగరం వ్రేలునకు, హస్త నక్షత్ర స్త్రీ, పురుష ముత్యము కుడిచేయి చూపుడు వ్రేలునకు, చిత్త నక్షత్రము, స్త్రీ పురుషులు పగడ కుడిచేయి ఉంగరం వ్రేలునకు రత్న సంబంధిత గ్రహ జపములు జరిపించి ఉంగరమ శుభసమయమున ధరించుట అత్యంత శ్రేయోదాయకము.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు ఈ సంవత్సరం అంతయూ షష్ఠమ స్థానమున కుంభరాశియందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ పంచమ స్థానమున మకర రాశియందు సంచరించును. రాహుకేతువులు ఈ సంవత్సరం అంతయూ నవమ స్థానమున వృషభరాశియందు రాహువు, తృతీయ స్థానమున వృశ్చిక రాశియందు కేతువు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా గురుడు సువర్ణమూర్తి శని. రజిత మూర్తి రాహువు. రజితమూర్తి కేతువు. తామ్రమూర్తులుగా సంచరించుట వలన సం||రం సామాన్యముగా యున్ననూ ప్రతీ పని సులభతరముగానే పూర్తి అగును. భార్యాబిడ్డలతో విరోధాలు, పై అధికారుల యొక్క మన్ననలు తక్కువ ఏ పని అయిననూ ఎంత శ్రద్ధాభక్తులతో చేసిననూ గుర్తింపు తక్కువ కానీ ప్రతి పని పూర్తి అగును. మనస్సున ఏదో భయము ఆవహించుట ఉద్యోగస్తులు వ్యాపారస్తులకు రాజకీయ నాయకులకు స్త్రీ మూలక యిబ్బందులు నూతన వ్యాపారములు కొరకు ప్రాకులాడుట కంటే జరుగుచున్న వ్యాపారములు యందు శ్రద్ధ వహించుట అన్ని విధాలా శ్రేయస్కరం. నూతన వాహనాలు కొనుగోలు చేయుట. ఆవులు, కోళ్ల వ్యాపారాలు, పాలకేంద్రాలు చెరువులు, రొయ్యలు ఇతర జీవసంబంధమగు వ్యాపారాలు అనుకూలించవు. నష్టము వాటిల్లును. వ్యవసాయదారులకు శ్రమకు తగిన ఫలితము తక్కువ. తరచూ ప్రయాణములు చేయు ఉద్యోగ వ్యాపార వ్యవహారాదుల యందు జాగ్రత్త అవసరము. దుఃఖము కలుగు సూచనలు

Online Print Book Store Devullu.com

శ్రమకు తగిన ఫలితము లేకపోవుట చేత మర్యాద తగ్గుట. అవమానములు సోదరీ, సోదర వర్గ విరోధములు ద్వేషములు పెరుగుట బంధుమిత్రాదులతో స్వల్ప విరోధాలు అనవసరపు ఖర్చులు తెలియకుండా వచ్చుట వలన యిబ్బందులు వేళకు అతిక్రమించిన భోజనములు, మనస్సున చెడు తలంపులు, తలకు సంబంధించిన మరియు కాళ్ళు, చేతులు సంబంధిత అనారోగ్యములు చేయు వర్తక, వ్యవహార లావాదేవీల యందు నిమిషమైనా తీరిక లేకుండుట లాభనష్టములు సరి అగుట. సోమరితనము వలన కాని లేక తీరిక లేకుండా పనిచేయుట కాని సంవత్సరం మొత్తము ధన వ్యయం అధికం అగును. ఇరుగు పొరుగు వారితో ద్వేషాలు లేక భార్య పిల్లలకు అనారోగ్యములు వలన ఉత్సాహమునకు భంగం అగుట. శత్రువులతోను అందరితోను పౌరుషంగా మాట్లాడుట, అనవసరమైన పనులకు ప్రయాణములు చేయుట వలన కష్టములు లేక వ్యసనకరమైన మాటలు వినుట ఖాయం. అపరాధము లేకపోయినను కలహములు, ధనము ఎలా ఖర్చు అవుచున్నదో తెలిసినను ఆ వృథా ఖర్చును ఆపలేకుండుట వలన మనస్సు విచారము, వివాహము లేక శుభకార్యాలకు గొప్పలకు పోయి ధనము ఖర్చు చేయుట, ఉద్యోగస్తులకు అనుకోని విధముగా ప్రమోషన్లు ఆగిపోవుట ఇబ్బందికరమైన ప్రదేశములకు బదిలీ అగుట. అనుకున్నటువంటి వ్యవహారములు మీ స్వయంకృతాపరాధము వలన చేయిజారుట. ఇతరులను చూసి ఓర్వలేనితనం కలిగి ఉండుట. స్వతంత్ర వృత్తుల వంటి వారికి సామాన్యకాలం. చిత్త నక్షత్ర 1, 2 పాదముల వారికి ఋణ బాధ పెరుగుట. పితృ లేక అశుభ కర్మలు చేయుట ఉత్తర, హస్త నక్షత్ర జాతకులను సామాన్యంగా ఉండును. స్త్రీలకు రక్త సంబంధిత అనారోగ్యములు. రక్షణ (పోలీసు) ఉద్యోగినులకు అవమానములు మొత్తముగా స్త్రీలు ఆరోగ్యపరమైన రక్షణ తీసుకోవాలి.

దోష పరిహారం : ఈ రాశి వారికి కేతువు. గురుగ్రహము ప్రధాన దోష ప్రభావం కావున కేతువుకి 7000 గురునికి 16000 వేలు జపం జరిపించి తర్పణం, హోమం, మంగళవారం $1^1/_4$ కేజీల ఉలవలు గురువారం 1 1/4 కేజీల శనగలు దానం యిచ్చి ఈశ్వర అభిషేకం జరిపించిన దోష సాంద్రత తగ్గును. మంగళ, గురువారములు నియమాలు పాటించాలి. ప్రతిరోజు ఉదయం జపం, సాయంత్రం పంచాక్షరి జపం 108 సార్లు మీరు చేసుకొనిన మంచి శుభఫలితాలు పొందుతారు. కార్తీకమాసం నెలరోజులు ప్రతీరోజూ ఈశ్వరునికి అభిషేకం చేయించుకొనినా దోషం నివారణ అగును. ''శ్రీరామరక్ష'' ధరించిన మంచి మేలు కలుగును. కావలసినవారు 550/- రూ.లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలోపుగా పంపగలవారము.

ఏప్రియల్ : బంధుమిత్రుల కలహములు. స్థలమార్పులు, ధనవ్యయం. దైవకార్యములు యందు పాల్గొనుట. వ్యసనములు యందు ఆసక్తి, వృత్తి, వ్యాపార ఉద్యోగముల యందు ప్రోత్సాహం తక్కువ. వ్యవసాయరీత్యా లాభము. చర్మసంబంధిత అనారోగ్యం. శుభకార్యములు రీత్యా యిబ్బందులు. కళల యందు ఆసక్తి.

మే : కొన్నివేళలలో ఆకస్మిక సంఘటనలు. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, యింటా బయటా అనేక రకములుగా యిబ్బందులు. ఆదాయం తక్కువ. ఖర్చు అధికము. విద్యార్థులకు మందబుద్ధి. వృత్తి, వ్యాపారముల యందు అభివృద్ధి తక్కువ. యాత్రలు ప్రతీ విషయాన సందర్భము లేకుండా మాటలుపడుట.

జూన్ : కుజుడు రాశి మార్పువలన ఆరోగ్యము నిలకడగా యుండును. ఆకస్మిక

Online Print Book Store Devullu.com

ధనలాభము. సంతోషము, వస్త్ర, వాహన, లాభములు, శత్రువులు మిత్రులుగా మార్పు. ప్రయత్నించిన కార్యములు సిద్ధించును. మనస్సున సంతోషము, ధైర్యము పాతమిత్రుల కలయిక. దూరదేశ ప్రయాణములకు అనుకూలం.

జూలై : ఈ మాసము సంపూర్ణ అనుకూలము. ముఖమున తేజస్సు. తలచిన కార్యములు సిద్ధించుట. వివాహాది శుభకార్యములు. ఉద్యోగ లాభము. అన్నదమ్ములకు మధ్య సఖ్యత. రాజీప్రయత్నములు అనుకూలము. అన్నిరంగాలవారికి అభివృద్ధి, ప్రభుత్వరంగం నాయకులకు ఉన్నత పదవీయోగం. ప్రతీచోట గుర్తింపు.

ఆగష్టు : కుజుడు, బుధుడు, శుక్రుడు రాశిమారుట వలన అనారోగ్యము వలన వేదన, భయం, బంధువులతో ఆకస్మిక విరోధములు. ధన నష్టం. శరీరము కృశించుట. అనవసరపు ప్రయాణాలు. ఏమీ చేయక యింట ఉండి 'రామ' అనే నానుడిగా ఉందామన్నా అనుకోని సంఘటనలు యిబ్బంది, కలహములు అదనము.

సెప్టెంబరు : ధనము కొరకై యిబ్బందులు. వాహన ప్రమాదములు. క్రింద పనిచేయువారి వలన అనేక యిబ్బందులు, చోర భయం, అవమానం, అపనిందలు, ప్రతీ పని కార్యభంగం మిత్రులతో మాటా మాటా పట్టింపులు, భయం, ఆందోళన, తలపోటు, తొందరపాటు.

అక్టోబరు : ఆర్థికంగానూ, ఆరోగ్యమందు చికాకు. గృహసంబంధిత పనులు స్తంభించుట. సంతానరీత్యా యిబ్బందులు. బంధుమిత్రులతో చికాకులు. జాయింటు వ్యవహారములు వలన ఆటంకములు. శుభకార్యాలు కొరకై ధనము లేక యిబ్బందులు లేక ఋణములు చేసి యిబ్బందిపడుట. భర్త భార్యల మధ్య అన్యోన్యత తగ్గుట.

నవంబరు : ఆస్థి తగాదాలు, ప్రయాణముల యందు ఆటంకములు. యంత్ర పరిశ్రమ వారికి యంత్రాలు, యిబ్బంది. కుటుంబమున ఏమి మాటలాడినా విరోధము, రక్తం కళ్లచూచుట. అన్నతమ్ముల మధ్య వాదములు. వ్యవహారముల యందు నూతన వ్యక్తులు కల్పించుకొనుట, అధిక కోపము, తెగింపు, నిరాశ.

డిసెంబరు : తలచిన పనులు ఆలస్యముగా నెరవేరుట. ఉన్నతమైన వ్యక్తుల పరిచయాలు, ధన సహాయం, వ్యాపారం నెమ్మదిగా రాణింపు. పరోపకారములు మంచి ఆలోచనతో కూడి ధైర్యముగా వ్యాపార వృత్తుల యందు విజయము. ప్రయాణాలు కలిసివచ్చును. వ్యవహారాలు కొద్దిగా సద్దుమణిగి ఆనందము.

జనవరి (2022) : శత్రుభీతి. శత్రువుల యందు జాగ్రత్త అవసరం. డబ్బు మీద పెత్తనం వేరే వారిది అనే రీతిగా యుంటుంది. బంధువులతో విరోధములు. భార్యకు స్వల్ప అనారోగ్యం. ఏదో తెలియని నిరుత్సాహం, మనస్సున భీతి.

ఫిబ్రవరి : ఊహించని ప్రయాణాలు, వృత్తి, వ్యాపారములు విడిచివెళ్లుట వలన రాబడి తగ్గుట. ఖర్చు పెరుగుట. యింట ఈగల మోత బయట పల్లకీమోత అన్న చందాన యుండును. మీకు బాగా కావలసినవారే మిమ్ములను మోసగించుట. తెలిసి నిరాశకు లోనగుట. రాత్రిళ్లు నిదురపట్టగుండుట.

మార్చి : భార్యా బిడ్డలు క్రింద పనిచేయువారితో యిబ్బందులు, కలహములు. ప్రభుత్వ బ్యాంకింగ్ పనులు అనుకూలించక యిబ్బంది. శుభకార్య ప్రయత్నాలు, ఆటంకాలు, ఆరోగ్యమునందు శ్రద్ధ లేక యిబ్బందులు. ఆలోచనలు అధికము. ఉపాయం శూన్యం. ఈ మాసము మౌనమే మేలు.

Online Print Book Store Devullu.com

తులారాశి

చిత్త 3,4 పా. స్వాతి 1,2,3,4పా.
విశాఖ 1,2,3, పా.

ఆదాయం -2, వ్యయం-8, రాజ్యపూజ్యం-1, అవమానం-5

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 6

అదృష్ట సంఖ్యలు – రత్నములు

చిత్త నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(9)	అదృష్టరత్నం – పగడం
స్వాతి నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(4)	అదృష్టరత్నం – గోమేధికం
విశాఖ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(3)	అదృష్ట రత్నం – పుష్యరాగం

చిత్త నక్షత్ర స్త్రీ, పురుషులు పగడము, కుడిచేయి ఉంగరం వ్రేలునకు; స్వాతి నక్షత్ర పురుషులు గోమేధికం, కుడిచేయి మధ్య వ్రేలునకు, విశాఖ నక్షత్ర స్త్రీ, పురుషు పుష్యరాగం, కుడిచేయి చూపుడువ్రేలునకు ధరించాలి. రత్న సంబంధిత గ్రహ జపము జరిపించి ఉంగరములు శుభసమయమున ధరించుట అత్యంత శ్రేయోదాయకము.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు. ఈ సంవత్సరం అంతయూ పంచమ స్థానమున కుంభరాశి యందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ అర్ధాష్టమ స్థానమున మకరరాశి యందు సంచరించును. రాహు కేతువులు ఈ సంవత్సరమంతయూ రాహువు అష్టమస్థానమున వృషభరాశియందు కేతువు. ద్వితీయ స్థానమున వృశ్చికరాశి యందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా ఈ సం||రం శుభప్రదము. ఆర్థిక విషయంలో సామాన్య ఫలితములు. మొత్తముగా మీరు ఆశించిన ఫలితములు అర్ధభాగము కలిసివచ్చును. ధనాదాయం స్వల్పముగా పెరుగును. పెండింగ్‌లో ఉన్న పనులు అధిక నష్టాలు లేకుండా పూర్తి అగును. గృహమున వాస్తు మార్పులు లేక నిర్మాణం అయి ఉన్న గృహము కొనుట, సంతానం లేనివారికి సంతానలాభం. నూతన వ్యాపారాలు తక్కువ పెట్టుబడితో ప్రారంభించుట, పెద్దవారితో పరిచయాలు అనుకూలించును. ఆరోగ్యము నందు జీర్ణకోశ, నరముల సంబంధిత అనారోగ్య సూచనలు, యింటా బయటా గౌరవ మర్యాదలు, రాజకీయ లేక నాయకత్వము వహించువారిని స్వల్ప పదవీయోగం. విద్యార్థులకు ఎంత శ్రమిస్తే అంత మంచిది ఫలితములు స్వల్పం కానీ విద్యార్థులు విద్య యందు యిష్టత లేక స్నేహితులుతోను లేక యితర వ్యవహారములు యందు యిష్టత కలిగి యుందురు. స్నేహ బాంధవులు పాడుచేయు సూచనలు యున్నందున జాగ్రత్త అవసరము. ఈ

Online Print Book Store Devullu.com

రాశివారికి నూతన వాహనయోగము. యంత్ర పరిశ్రమ వారిని స్వల్పలాభములు. విదేశీ ప్రయాణాలు కలిసి రాకుండుట. విదేశములలో వ్యాపారాలు చేయువారికి స్వల్ప యిబ్బందులు. ధనలాభము. ఇరుగుపొరుగువారితో ఆత్మీయ భాంధవ్యాలు పెరుగును. నిరుద్యోగులకు ఉద్యోగలాభము. ఆర్మీ సంస్థలలో పనిచేయువారికి మంచి గుర్తింపు, ప్రైవేటు ఉద్యోగములు చేయువారికి స్థిరత్వం. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రవర్తించుట వలన శత్రుశేషం పెరుగును. బ్యాంకు లావాదేవీలు యందు జాగ్రత్త అవసరం. ప్రతీ విషయాన తొందరపాటు నోరుజారుట వలన ముఖ్యమయిన వ్యక్తులతో స్నేహబాంధవ్యాలు చెడిపోవును. స్త్రీలకు పిల్లలతోను, పుట్టింటివారితోనూ కలహములు, గర్భవతులు ఆరోగ్యమందు జాగ్రత్త అవసరం. మొత్తముగా అర్ధాష్టమ శని సంచారము వలన శరీరమున వాత సంబంధిత నొప్పులు గృహము నందు ఎవరైనా ప్రసవించుట. పిల్లలతో సమస్యలు. ఇబ్బందులు గృహమున మాటా మాటా కలయిక కలహములు. శరీరమున విపరీతమైన నీరసము. సత్తువ లేకుండుట ఆహారము నందు యిష్టములేకుండుట. అష్టమ రాహు ప్రభావము వలన ప్రయాణములు యందలి జాగ్రత్త అవసరం. ఏక్సిడెంట్స్, యిబ్బందులు, జంతు భయం. పై అధికారులతో మాటలు పడుట లేదా తిరస్కరించబడుట. మనస్సు విచారము ద్వితీయ కేతువు ప్రభావము వలన చెప్పిన దానిని వినక చూచిన దానిని నమ్మి ప్రవర్తించుట వలన మీకు అన్నివిధాలా మంచిది. ఐశ్వర్య ప్రధాత, కీర్తి లాభం. మీ నోరు అదుపు లేక కఠినమయిన మాటలు ఆడుట వలన ఈ సం||రం బాగున్ననూ రాబోయే రోజులలో యిబ్బంది తప్పదు. మధ్యవర్తిత్వము సెటిల్‌మెంట్స్ యందు తలదూర్చుట వలన కుటుంబమున కలహములు ఏర్పడును. జాగ్రత్త అవసరం. చిత్త 3-4 పాదములు స్వాతి నక్షత్ర జాతకులకు విశేష ధనలాభం విశాఖ 1, 2, 3 పాదముల వారికి ధన హాని, సమస్య వలయం, ఉపాధ్యాయ వృత్తివారికి, లాయర్స్, డాక్టర్స్ వారికి మానసిక ఆందోళన, భయం, దైవారాధన ప్రధానం. కళాకారులు, క్రీడాకారులకు పరీక్షా కాలము, ఆయుధ భయం, చంచలము.

దోష పరిహారం : ఈ రాశి వారికి శని, రాహువులు దోషప్రదులు ప్రతీ నెల శనివారం శివాలయమున శివునికి రుద్రాభిషేకం. శనికి తైలాభిషేకం జరిపించి నియమంగా ఉన్న ఎడల దోష సాంద్రత తగ్గును. శనివారం 1 వారం నలుపు వస్త్రం 5 సోలల బియ్యం. నల్ల నువ్వులు (కొద్దిగా 2 గ్రా||లు) యినుప దున్నపోతు ప్రతిమ, బూడిద గుమ్మడికాయ దానం సం||ములో 3 సార్లు యివ్వండి మరియు $1^1/_4$ కేజీల మినుములు దానం యివ్వండి. శని, రాహు గ్రహ దోష తీవ్రత తగ్గును. గృహములో విష్ణుసహస్రనామ పారాయణ 21 సార్లు. నమక పారాయణ 108 సార్లు జరిపించి 27 మందికి అన్నశాంతి జరిపించండి. సకల శ్రేయోదాయకం. శ్రీశైలం, తిరుమల దర్శనం చేయండి. మనశ్శాంతి. ''దుర్గారక్ష'' ధరించిన దోషములు తొలగును. కావలసినవారు 550/- రూ.లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలోపుగా పంపగలవారము. గోత్రం, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : ఆరోగ్య భంగపాటు. ప్రయాణముల యందు జాగ్రత్త అవసరం. తలనొప్పి, నేత్రబాధలు, మాట్లాడితే విరోధాలు. ప్రతీకార్యము నందు అపజయం. మానసిక ఆందోళన. యింటా బయటా మాట విలువ తగ్గుట. విపరీత ఖర్చులు, మాతృ సంబంధిత అనారోగ్యాలు.

Online Print Book Store Devullu.com

మే : ప్రతీ పని కలిసివచ్చును. చేయు వృత్తి వ్యాపారముల యందు అమ్మకములు పెరిగి ధనాదాయం పెరుగును. సంతానలాభము. నూతన వాహనము కొనుగోలు విందులు, వినోదాలు, బంధుమిత్రులతో యిష్టాగోష్ఠి, సంఘమున గుర్తింపు.

జూన్ : చేయు వ్యవహారాలు అనుకూలించుట. ఆగి ఉన్న పనులు పూర్తి. రాజకీయ నాయకులు లేక పెద్దవారితో స్నేహ బాంధవ్యం. నూతన స్త్రీ పరిచయం. ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు. స్వల్ప తగాదాలు. తల్లికి అనారోగ్య సూచనలు. భూ సంబంధమైన వ్యవహారాలు పూర్తి. స్తిరాస్థి వృద్ధి. ఆరోగ్య విషయాన జాగ్రత్త అవసరం.

జూలై : వృత్తి, వ్యాపార వ్యవహారాలు బాగున్ననూ ఏదో అలజడి, వస్త్ర, ధన లాభములు, స్తిరాస్థివృద్ధి, నూతన వాహన, భూ, గృహములు కొనుగోలు చేయుట భార్యతో మాటా మాటా పట్టింపులు, శాంతి లోటు, వ్యసనములు పెరిగి అల్పబుద్ధి స్నేహ బాంధవ్యాలు వృద్ధి, దుబారా అధికము. యింటిగుట్టు బయటపడుట.

ఆగష్టు : అలసట. శ్రమకు తగిన ఫలము అర్ధభాగమే. ఆదాయం మించి ఖర్చులు అధికము. అప్పు చేసి మరీ ఖర్చులు చేయుట. ప్రతీ పని జయం. పేరు గుర్తింపు వలన నరఘోష. ముఖ్యముగా బంధుఘోష ఆధిక్యత, గృహాలంకరణ నిమిత్తమై గృహవాస్తు మార్పు.

సెప్టెంబరు : ప్రయాణములు అధికము, అలసట. అనారోగ్యము స్థానచలనం, పిల్లలకు ఆరోగ్య భంగపాటు. శరీరమున నొప్పులు లేక ఉదర సంబంధిత అనారోగ్యాలు, నమ్మినవారే మోసగించుట. బంధువులు కూడా అపకారము చేయుట. ప్రతీ చిన్న దానికి ఆందోళన భయం. మనస్సున చెడు తలంపులు.

అక్టోబరు : ఏ పని తలచినా ఆలస్యము. ఆదాయం తగ్గుట. ఖర్చు పెరిగి స్థిరాస్తులు తనఖాలు,వ్యవహారములు స్తంభించుట. గృహమున శుభకార్యములు నిమిత్తమై అధిక ధనము మంచినీళ్ళవలె ఖర్చు. జాయింట్‌దారులకు అభిప్రాయబేధములు.

నవంబరు : ఆకస్మిక ధనలాభములు. ఆనందకరమైన మాటలు. సంఘమున గుర్తింపు పెరుగుట. శత్రువులే మిత్రులగుట. ఉన్నత పదవీయోగం. వ్యాపారరీత్యా ధనలాభము. నూతన వ్యాపారములు లాభదాయకం. ప్రతీ మాటకు విలువ పెరుగుట. ఉద్యోగస్తులకు బదిలీలు.

డిసెంబరు : చేయు వ్యాపార, వృత్తులు లాభసాటి. ప్రతీ విషయానికి జయం. సంపూర్ణ ఆరోగ్యం. బంధుమిత్రులటతో శుభకార్యాలు. మంగళకరమైన వాతావరణం దూర దేశ లేక తీర్థయాత్ర ప్రయాణములు. తండ్రి తరపు సూతకములు.

జనవరి (2022) : ప్రారంభమున తలకు సంబంధిత అనారోగ్యములు. ఏదో తెలియని అసంతృప్తి, విద్యార్థులు నడవడిలో మార్పు. యిబ్బంది. వస్త్ర లాభము. తలచినది ఒకటి అయ్యేది ఒకటిగా యుండును. ఆందోళన, పెద్దవారి యొక్క ఆగ్రహమునకు గురి అగుట. పిల్లల గూర్చి చిన్నచిన్న ఆటంకములు.

ఫిబ్రవరి : అన్ని రంగాల వారికి అపనిందలు. ఆకస్మిక తనిఖీలు. రాబడి తక్కువ. సేవకుల వలన ధనము ఖర్చు. చిన్నచిన్న తగాదాలే తలనొప్పిగా మారుట. ఉద్యోగస్తులు సాటివారితో అవమానం. నిరుద్యోగులకు, చిన్నపాటి ఉద్యోగము భార్యాభర్తల మధ్య అన్యోన్యత తక్కువ.

మార్చి : ప్రతీ పనియందు శ్రమతో కూడిన విజయం. పాత బాకీలు వసూలు. వ్యాపారము, అభివృద్ధి, వృత్తియందు మంచి లాభములు, ప్రభుత్వ పరమైన ధనముకలిసి వచ్చును. స్థిరాస్తి వృద్ధి. గతంలో కొన్న భూములు రికార్డు స్థాయిలో ఆదాయం.

Online Print Book Store Devullu.com



వృశ్చికరాశి

విశాఖ 4 పా., అనూరాధ 1, 2, 3, 4 పా, జ్యేష్ఠ 1, 2, 3, 4 పా.

ఆదాయం -8, వ్యయం-14, రాజ్యపూజ్యం-4, అవమానం-5

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 9

అదృష్ట సంఖ్యలు – రత్నములు

విశాఖ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (3) అదృష్ట రత్నం – పుష్యరాగం
అనూరాధ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (8) అదృష్టరత్నం – నీలము
జ్యేష్ఠ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (5) అదృష్ట రత్నం – పచ్చ

విశాఖ నక్షత్ర స్త్రీ, పురుషులు పుష్యరాగం కుడిచేయి చూపుడు వ్రేలునకు, అనూరాధ నక్షత్ర స్త్రీలు నీలము ఎడమ చేయి మధ్య వ్రేలునకు; పురుషులు కుడిచేయి మధ్య వ్రేలునకు, జ్యే నక్షత్ర స్త్రీ, పురుషులు పచ్చకుడిచేయి చిటికిన వేలుకు ధరించాలి. రత్న సంబంధిత ఉప జపములు జరిపించి ఉంగరములు శుభసమయమున ధరించాలి.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు. ఈ సంవత్సరం అంతయూ అర్థాష్టమ స్థానమున కుంభరాశి యందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ తృతీయ స్థానమున మకరరాశి యందు సంచరించును. రాహు, కేతువులు ఈ సంవత్సరమంతయూ రాహువు సప్తమ స్థానమున వృషభరాశియందు కేతువు జన్మరాశి వృశ్చికరాశి యందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా గురుడు లోహమూర్తి శని. రాహువులు తామ్రమూర్తులుగా సంచారము మొత్తముగా ఈ సం||రం శుభాశుభ మిశ్రమముగా సామాన్యంగా యుంటుంది. అవసరమునకు ఏదో విధముగా ధనము చేతికందును. ధనాదాయం తక్కువ. ఖర్చు అధికము. ఋణములు పెరుగును. తేజస్సు తగ్గుట. స్థాన చలనములు బుద్ధి చంచలముగా యుండుట. దూర దేశ ప్రయాణములు అనుకూలించవు. ఉద్యోగస్తులను అనుకోని విధంగా బదిలీలు. స్థాన చలనము రాజకీయ నాయకులను ఉన్న పదవులు ఊడుట లేక చిన్న పదవులు వచ్చుట. స్త్రీ మూలక పరిచయాలు మీరు సొంత ఆలోచనతో చేయు నిర్ణయాలు సిద్ధించుట. ప్రక్కవారి సలహాలు తీసుకొన్ననూ యిబ్బందిపడుదురు. ఇతర దేశములలో ఉన్నవారు స్వదేశమునకు వచ్చుట. ఆరోగ్యము గత రెండు సంవత్సరములు కంటే బాగుండును. వ్యర్థమైన మాటలు

Online Print Book Store Devullu.com

అధిక సమయము వృథా, వ్యర్థమైన అనవసరపు ప్రయాణాలు, చేతులు కాళ్ళు వేళ్ళకు దద్దుర్లు లేక తిమ్మిర్లుగా యుండుట జన్మ కేతువు వలన భార్య పిల్లలతో తరచూ కలహములు లేక ఇతరత్రా సమస్యలు అధికం. ధనము ఎంత నిల్వ చేద్దామని అనుకొన్ననూ ధనము నిలవదు. అనూరాధ నక్షత్ర జాతకులకు ఈ సం||రం జలము సంబంధిత వ్యాపారాలు విశేషయోగం చెరువులు కలిసి వచ్చును. పాలకేంద్రాలు, నీరు సంబంధిత అనేక వ్యాపారాలు కలిసి వచ్చును. విశాఖ 4వ పాదము వారికి ఈ సం||రం అనుకూలము కాదు. జ్యేష్ఠ నక్షత్రం వారికి అనుకూలముగా యుంటుంది. వ్యవసాయదారులకు సామాన్యంగా యుంటుంది. పెట్టుబడులు అధికము అగును. విద్యార్థులకు ఈ సం||రం మందబుద్ధి విడిచి క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే తప్పక మంచి ఫలములు పొందుతారు. స్త్రీలకు ఈ సం||రం అన్ని రంగాలలో యోగిస్తారు. కీలకమైన వ్యవహారముల యందు ముందుండి నడిపించగలవారుగా ఉంటారు. నాయకత్వ లక్షణాలు మెరుగుపడును. ఉన్నతమైన పదవులు లేక ఉద్యోగాలు యందు స్థిరపడుదురు. ఈ రాశి వారికి మొత్తముగా సం||రం చివరన ధన సంబంధమైన సమస్యలు పరిష్కారమై ఆదాయం చేతికందును. గృహమున వివాహాది శుభకార్యములు కలిసివచ్చును. దంపతులు అనుకూలముగా నడుచుకొని ధర్మకార్యములు, సేవా కార్యాలు చేయుదురు. రక్త సంబంధీకుల వలన సూతకములు లేక అరిష్టములు. ప్రతి విషయమున నిరుత్సాహం, ఆధిక్యత పెరుగును. పని ఒత్తిడి అధికము. వ్యాపారస్తులకు నిల్వ చేయు వ్యాపారాలు నష్టములు, నూతన ఏజెన్సీలు కలిసివచ్చును. ఇతరులకు హామీలు వలన చిక్కుల్లో పడుదురు. ఇనుము, సిమెంటు, ఆయిల్స్, కలప వ్యాపారస్తులకు లాభదాయకం. క్రీడాకారులు, కళాకారులు, టి.వి. సినీ పరిశ్రమ వారికి ఒడిదుడుకులు ఆర్థిక యిబ్బందులు ప్రతిభకు తగ్గ గుర్తింపు రాక మానసిక ఆందోళన, రాజకీయ నాయకులు మరియు గ్రామీణ శాఖ ఉద్యోగస్తులకు కొత్త కొత్త సమస్యలు, కాలయాపన, అపనిందలు.

దోష పరిహారం : ఈ రాశి వారు గురుడు, శని, కేతు గ్రహ శాంతి జరిపించుట మేలు. శనివారం $1^1/_4$ కేజీల ఉలవలు మరియు 2 గ్రా.ల నువ్వులు దానం, గురువారం $1^1/_4$ కేజీల శనగలు దానం యివ్వవలెను. శని, గురువారములు నియమాలు పాటించాలి. గురునికి 16 వేలు శని 19 వేలు కేతువుకి 7 వేలు జపం తర్పణం, హోమం జరిపించిన దోష సాంద్రత చాలా వరకు తగ్గి శుభముగా ఉంటుంది. గృహమున ''గణపతి హోమం, శ్రీ సీతారామ కళ్యాణం, సుందరకాండ పారాయణ'' చేసిన అన్ని విధాలా మనఃశ్శాంతి, శుభఫలములు కలుగును. ''గణపతి రక్ష'' ధరించిన సర్వ అరిష్ట దోషములు తగ్గును. కావలసినవారు 550/- రూ.లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలోపుగా పంపగలవారము. గోత్రం, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : ఆరోగ్యము నందు తగు జాగ్రత్తలు వహించాలి. చర్మ, నేత్ర సంబంధిత అనారోగ్యములు. వృత్తి, వ్యాపార, వ్యవసాయములు యందు లాభసాటి, ఋణములు తీరును, వ్యాపారములు కొరకై ఋణములు చేయుట మంచిది కాదు. కీర్తి ప్రతిష్ఠలు వృద్ధి. ప్రతీ విషయాన లేనిపోని అనుమానములు.

Online Print Book Store Devullu.com

మే : వస్తు, వస్త్ర లాభములు, మంచి ఆరోగ్యము, గురుభక్తి ఇంటి యందు శుభ కార్యములు, అభీష్ట సిద్ధి, కోర్టు వ్యవహారములు అనుకూలము, కుటుంబ సౌఖ్యము, అన్య స్త్రీ పరిచయములు, వేళదాటిన భోజనము.

జూన్ : మానసిక ఆందోళన, అధిక ధనవ్యయం, జంతు భయము, ఋణములు చేయుట, పుణ్యక్షేత్ర సందర్శనములు, శరీర అనారోగ్యము, మానసిక ఆందోళన, స్థాన చలనము, రక్త బంధు అరిష్టము, తలచిన పనులు ఆటంకములు.

జూలై : గృహ ప్రయత్నములు సిద్ధించుట, కోపము ఎక్కువగా ఉండుట. ప్రతి పనియందు ఆందోళన, కోర్టు లావాదేవీలు ఉండును. వస్త్ర లాభము వృత్తి రీత్యా ఆటంకములు, తీర్థయాత్రలు చేయుట, స్నేహితుల వలన మోసపోవుట.

ఆగష్టు : శుభకార్యములు, అనారోగ్యములు, స్త్రీలతో సంభాషణలు, కీర్తి పెరుగుట, సౌఖ్యము, సుఖము కల్గుట, లాభములు, సొంతవారితో కలసి విందు వినోదముల యందు పాల్గొనుట, పెద్దవారి కోపమునకు గురియగుట.

సెప్టెంబరు : స్నేహితులతో మోసపోవుట, అవమానములు, అధికారుల వలన భయము, విదేశీయాన ప్రయత్నములు, చేయు వృత్తి యందు అభివృద్ధి, భూలాభం. ఇంటి యందు శుభకార్యములు.

అక్టోబరు : ప్రతి పనీ కలసివచ్చుట, ధనము కీర్తి వృద్ధియగుట, శరీర శ్రమ, ప్రయాణం, బంధుజన శుభకార్యములు. చిన్న చిన్న ప్రమాదములు, విదేశీయాన ప్రయత్నములు, చేయు వృత్తియందు అభివృద్ధి, భూలాభం.

నవంబరు : ప్రతి శిరోబాధ, శత్రువృద్ధి, దైవకార్యములు, ఆసక్తియున్ననూ ఆరోగ్యము సహకరించకుండుట, గృహమున సఖ్యత లోపం. వ్యవహారములు యందు అవమానాలు. పాతబాకీలు వసూలు రాకుండుట. కొత్తగా బాకీలు పడుట.

డిసెంబరు : స్నేహితులు, బంధువుల ద్వారా ధనవ్యయం, ఆలోచనలు, ప్రయత్నించిన కార్యములు సిద్ధించుట, ఇంటి యందు అనారోగ్యములు, విరోధములు, ధనవ్యయం, శుభకార్యములలో తిరుగుట, మనస్సున సంతోషము, వాహన లాభము.

జనవరి (2022) : మనస్సులో వేదన, ఇతరులకు మీ వల్ల దుఃఖము కల్గుట, కలహాలు ఏర్పడుట, భార్యా పిల్లలకు అనారోగ్యములు, సోదరులతో విరోధం, అన్నవస్త్రములకు లోటు కల్గుట, ప్రతి విషయంలో ఆలోచనలు.

ఫిబ్రవరి : ధనప్రాప్తి, అనుకున్న పనులు సిద్ధించుట, మీకు ఇష్టమైన వారిని కలుసుకొనుట, ధనము ఖర్చు, పాపకర్మలు చేయుట, అనారోగ్యము, సూతకములు, వ్యాపార, వ్యవసాయ మూలక ధన వ్యయం, పెద్దవారితో విరోధములు.

మార్చి : పనియందు ఆటంకములు, శత్రువులతో వాదము, అపనిందలు పడుట, రాజదర్శనములు, శుభ సంబంధమైన కార్యములు చేయుట చిన్న చిన్న ప్రమాదములు జరుగుట, తలనొప్పి, వ్యాపారమందు అభివృద్ధి లేకపోవుట, స్నేహితులతో కలసి తిరుగుట, వస్త్ర లాభములు, ప్రయాణములు.

Online Print Book Store Devullu.com

ధనూరాశి

మూల1,2,3,4పా, పూర్వాషాఢ1,2,3,4,పా. ఉత్తరాషాఢ 1పా

ఆదాయం -11, వ్యయం-5, రాజ్యపూజ్యం-7, అవమానం-5

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 3

అదృష్ట సంఖ్యలు – రత్నములు

మూల నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(7)	అదృష్ట రత్నం – వైడూర్యం
పూర్వాషాఢ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(6)	అదృష్ట రత్నం – వజ్రము
ఉత్తరాషాఢ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య	(1)	అదృష్ట రత్నం – కెంపు

మూల నక్షత్ర స్త్రీలు వైఢూర్యం ఎడమచేయి చిటికెన వ్రేలునకు; పురుషులు కుడిచే చిటికెన వ్రేలునకు, పూర్వాషాఢ నక్షత్ర స్త్రీ, పురుషులు వజ్రము కుడిచేయి చూపు వ్రేలునకు, ఉత్తరాషాఢ నక్షత్ర స్త్రీ, పురుషులు కెంపు కుడిచేయి ఉంగరపు వ్రేలునకు ంగరములు రత్న సంబంధిత గ్రహ జపములు జరిపించి శుభసమయమున ధరించాలి.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు. ఈ సంవత్సరం అంతయూ తృతీయ స్థానమున కుంభరాశి యందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ ద్వితీయ స్థానమున మకరరాశి యందు సంచరించును. రాహు, కేతువులు ఈ సంవత్సరమంతయూ రాహువు షష్ఠమ స్థానమున వృషభరాశియందు కేతువు ద్వాదశ స్థానమున వృశ్చికరాశి యందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా గురుడు తామ్రమూర్తి. శని రజిత మూర్తి. కేతువు లోహమూర్తిగా సంచారము. ఏలినాటి శని ప్రభావ తీవ్రత, గురుబలము. కేతుబలము తక్కువ వలన ప్రతీ విషయాన యిబ్బందులు, ఆటంకాలు, కలిసిరాకుండుట. ప్రతీ పనియందు వ్యతిరేకత. వ్యవసాయం కలిసి రాకుండుట, వాహన ప్రమాదములు, అపనిందలు, మాటకు యింటా బయటా విలువ తగ్గుట. ప్రభుత్వ సంబంధిత దాడులు. వైరములు, గొడవలు, కోర్టు తగాదాలు జీర్ణశక్తి తగ్గుట. గ్యాస్ ట్రబుల్స్. నడుము సంబంధిత యిబ్బందులు, శ్రమ అధికము, ఫలితము లేకుండుట బంధువులతో ఏమీ కారణము లేక విరోధాలు, ధనము కొరకై అనేక రకమయిన యిబ్బందులు. బ్యాంక్ వారితో హెచ్చరికలు. శరీరమున విపరీత నొప్పులు. చేయు ఉద్యోగము చెడిపోవుట. వ్యాపారవ్యవహారాలు స్థంభించుట. సాటి ఉద్యోగులు లేక అధికారులతో విరోధాలు, ఏ కార్యమైనా తలపెడితే చాలు ముందుగానే వ్యతిరేకత ప్రతీ పనికి 10 సార్లు దాటి తిరిగితే

Online Print Book Store Devullu.com

తప్ప పని జరగకపోవుట. తన సొంత మనుషులు అనుకొనే వారి ద్వారానే ఎక్కువ యిబ్బందులు. పాపపు పనులు లేక వ్యసనములు పెరుగుట. కేతు ప్రభావము వలన నేత్రబాధలు, శత్రు భయం పెరుగుట. యితర గ్రామములు వెళ్లి తలదాచుకొనుట అనే పరిస్థితి. ఇతర దేశములలో ఉన్నవారిని కారణము చిన్నదైనా స్వస్థానము పంపుట. యిబ్బందులు, దూరదేశ ప్రయాణాలు కలిసి రాకుండుట, వ్యవసాయదారులకు కొత్త విధానములు అవలంభించి యిబ్బందిపడుట, రోగబాధలు, విద్యార్థులకు జ్ఞాపకశక్తి మందగించుట లేక ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన, విద్యార్థుల కోసం తల్లిదండ్రులకు హైరానా, ఈతిబాధలు. మూలానక్షత్ర జాతకులకు అనేక సమస్యలు. దేవాలయమున శాంతులు జరిపించుకొనుట మంచిది. ఉత్తరాషాఢ జాతకులకు సామాన్యం. ఉత్తరాషాఢ 1వ పాదం వారికి వైరములు, స్త్రీ మూలక సమస్యలు. స్త్రీలకు ఈ సం||రం అన్నింటా అంత యోగించదు. కొత్తగా పెళ్లి అయిన వారికి దాంపత్య అనుకూలము తక్కువ. ఈ రాశి వారికి ప్రతీ పని తలబెట్టి అవ్వకపోవటం చేత విపరీత నిరుత్సాహము, గౌరవ మర్యాదలు లోటు లేదు. కోర్టు వ్యవహారాదులలో ఉన్నవారు సెటిల్ చేసుకొనుట మంచిది. పట్టుదలకు వెళ్లుట మంచిది కాదు. కాంట్రాక్టుదారులకు బిల్లులు సంవత్సరం ఆఖరులో ధనాదాయం వచ్చును. ఈ రాశి వారికి చివరి 3 మాసములు ఆటంకములు. ఉన్ననూ విజయము వరించును. ఎంతటి వ్యక్తితో అయిననూ, భయము లేక మాటలాడుట వలన మీకు గౌరవ మర్యాదలు నెమ్మదిగా పెరుగును. ఉపాధ్యాయ వృత్తి వారికి తరచూ సాటివారితో యిబ్బందులు, నూతన వ్యాపారాలు చేయువారికి ప్రోత్సాహం మెకానిక్, చెరువులు వ్యాపారం సామాన్యం. కవులు, క్రీడాకారులకు సన్మానాది గౌరవాదులు. అరటి, పండ్లు, పూల వ్యాపారాలు అనుకూలం. స్నేహితులతో మాటలు, ప్రతీదీ చెప్పుట ముప్పు.

దోష పరిహారం : ఈ రాశి వారికి శని, గురు, రాహు కేతువులు. విశేష దోషప్రదులు. ఏలినాటి శని తీవ్రత ఎక్కువగా యున్నది. కావున శనికి 19 వేలు గురునికి 16 వేలు. కేతువుకి 7 వేలు జపం. తర్పణం హోమం. ఈశ్వర అభిషేకం జరిపించి శనికి తిలదానం, తైలాభిషేకం గురునికి $1^1/_4$ కేజీల శనగలు, రాహువుకి $1^1/_4$ కేజీల మినుములు కేతువుకి $1^1/_4$ కేజీల ఉలవలు దానం చేయవలెను. శివాలయమున నవగ్రహాలకి ప్రతీ గ్రహమున 108 నామాలతో అర్చన. నైవేద్యాలు సమర్పణ చేసిన తగిన శుభములు కలుగును. ఆంజనేయ స్వామివారికి 1008 నామాలతో తమలపాకులు అర్చన, అప్పాలు నివేదన చేయించండి. ప్రతీ నెల మాస శివరాత్రి యందు శివాలయమున అభిషేకం జరిపించండి. ''రామాయణం పారాయణ'' సకల శ్రేయోదాయకం. ''సిద్ధి రక్ష'' ధరించిన చాలా వరకూ దోష సాంద్రత తగ్గును. కావలసినవారు 550/- రూ.లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలోపుగా పంపగలవారము. గోత్రం, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : చెడు తలంపులు, చెడు స్నేహాలు చేయుట, శత్రువులతో వాద ప్రతివాదనలు, ప్రయాణరీత్యా ధనవ్యయం, చెడువార్తలు వినుట. పాపకర్మలు యందు యిష్టత. విపరీత కోపము. స్వల్ప అనారోగ్యము. ఇంటా బయటా విరోధాలు నూతన వస్త్ర లాభం, వ్యాపార కార్యములు స్థంభించుట. కార్యభంగము.

Online Print Book Store Devullu.com

మే : గృహమున ఆరోగ్య సమస్యలు. శత్రువులతో స్నేహములు. వారే మీకు మిత్రులుగా భావించుట. ఎవరు చెప్పినా వినక కుటుంబమున మనస్పర్థలు. ధనమునకు లోటుండదు. చేయు వ్యవహారములు కలిసివచ్చును. శత్రుశేషం పెరుగుట, మిత్రులు దూరమగుదురు.

జూన్ : భయాందోళనలు అధికము. ప్రతీ పనియందు అలసట. ఆసక్తి తక్కువగుట. జ్ఞాపకశక్తి మందగింపు. వ్యసనముల కొరకై ధనము. సమయం వృథా చేయుట. భార్యాబిడ్డల గూర్చి ఆలోచనలు చేయక తొందరపాటు నిర్ణయాలు. పిల్లలు చెడు మార్గాన ప్రయాణం నూతన స్త్రీ లోలత. ఆరోగ్యము నందు శ్రద్ధ తక్కువ.

జూలై : ఆదాయం మించి ఖర్చు. వ్యాపారాదులు యందు అమ్మకములు తక్కువ, పితృవంశ సూతకములు. బంధు మరణములు. అధికారుల ఆగ్రహమునకు గురి అగుట. గృహమున మానసికపరమైన ఆందోళన పెరిగి వ్యసనం అధికం. తలతిరుగుట, కీళ్లవాతము.

ఆగష్టు: నేత్ర, నాలుక, సంబంధిత అనారోగ్యాలు, స్థిరముగా ఉండకపోవుట. మనో విచారము. ప్రతీ పనీ ప్రక్కవారికి అప్పచెప్పి, అనేక యిబ్బందులు, మానసిక ధైర్యం కోల్పోవుట, కామ క్రోధాదులు పెరుగుట. చిన్న చిన్న వారితో తగాదాలు.

సెప్టెంబరు : సోమరితనము. ప్రతీ పనియందు నిరుత్సాహము. పాత స్నేహితుల కలయిక. తీర్థయాత్రలు యందు నిరుత్సాహం. ఉద్యోగస్తులకు అనుకూలమ్ము లేని చోటికి బదిలీలు, వివాహాది శుభకార్యాలు. వాహన ప్రమాదములు.

అక్టోబరు : వ్యాపారములు పిల్లలు. భార్య, చూచుకొనుట వ్యాపారం నెమ్మదిగా వుంజుకోగలదు. శ్రమకి తగ్గ ఫలములు లేక నిరుత్సాహం. ఋణబాధలు, స్థిరాస్థి అమ్మకం. ప్రతీ పనియందు ఆలస్యము. ఇబ్బందికరమైన సమస్యలు తీరును.

నవంబరు : సోదర సహకారములు. పాత మిత్రులు, సహాయ సహకారములు, వ్యాపారం అమ్మకములు పెరిగి ధనాదాయం పెరుగును. వ్యవహారాలు జయం. పాత ఋణములు నెమ్మదిగా తీరుట. ఆకస్మికంగా అభివృద్ధి పెరిగి ఉద్యోగ లాభములు, కుటుంబ సహాయ సహకారములు.

డిసెంబరు : విదేశీ ప్రయాణాలు, వ్యాపార లావాదేవీలు స్వల్పముగా అనుకూలం. శ్రమ అధికమయినా లాభసాటి. ఆరోగ్యము నందు శ్రద్ధ అవసరం. తలకు సంబంధిత ఆరోగ్యము నందు వైద్యునితో సంప్రదింపులు మంచిది. ఉద్యోగస్తులకు అధికారులతో యిబ్బంది ఉన్ననూ ఆటంకములు రావు.

జనవరి (2022) : ఇరుగు పొరుగువారితో విరోధాలు. మిమ్ములను ఏదో విధముగా అవమానించుట. సోదరులతో స్వల్ప విరోధం. మీరు ఎవరికీ గతము హామీలు ఉన్నారో అవి మీ మీదుటకు వచ్చుట వలన ఆందోళన, భయం.

ఫిబ్రవరి : కుటుంబమున వివాహాది, మంగళకరమైన కార్యములు సిద్ధించుట. మీ యింట వృద్ధుల పట్ల ఆరోగ్యమునందు శ్రద్ధ అవసరం. ఆర్థికముగా బాగుగానే యుంటుంది. ఏ విషయమున పేచీలు, మధ్యవర్తిత్వం మంచిది కాదు.

మార్చి : కార్యములు సిద్ధించును. పెద్దవారి సహాయ సహకారములు అందును. విద్యార్థులకు స్నేహితుల వలన దుష్ప్రచారము, యిబ్బంది, ఆదాయం ఖర్చు సమానం. అపనిందలు, భార్యాభర్తల మధ్య అన్యోన్యత తక్కువగా ఉండి బంధువర్గము వారితో మాటలుపడుట.

Online Print Book Store Devullu.com



మకరరాశి

ఉత్తరాషాఢ 2,3,4 పా, శ్రవణం1,2,3,4,పా. ధనిష్ఠ 1, 2పా

ఆదాయం -14, వ్యయం-14, రాజ్యపూజ్యం-3, అవమానం-1

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 8

అదృష్ట సంఖ్యలు – రత్నములు

ఉత్తరాషాఢ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (3) అదృష్ట రత్నం – కెంపు
శ్రవణా నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (8) అదృష్టరత్నం – ముత్యము
ధనిష్ఠ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (5) అదృష్ట రత్నం – పగడం

ఉత్తరాషాఢనక్షత్ర స్త్రీ పురుషులు కెంపు కుడిచేయి ఉంగరపు వ్రేలునకు; శ్రవణా నక్షత్ర పురుషులు ముత్యమును కుడిచేయి ఉంగరపు వ్రేలునకు, ధనిష్ఠ నక్షత్ర స్త్రీ, పురుషుల పగడం కుడిచేయి ఉంగరపు వ్రేలునకు ధరించాలి. రత్న సంబంధిత గ్రహ జపము జరిపించి ఉంగరములు శుభసమయమున ధరించాలి.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు. ఈ సంవత్సరం అంతయూ ద్వితీయా స్థానమున కుంభరాశియందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ జన్మరాశి మకరరాశి యందు సంచరించును. రాహు కేతువులు ఈ సంవత్సరం అంతయూ రాహువు పంచమ స్థానమున వృషభరాశియందు కేతువు ఏకాదశ స్థానమున వృశ్చికరాశియందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా జన్మ శని ప్రభావము తప్ప మిగిలిన గ్రహబలము బాగుగానే యున్నందున, రజిత సువర్ణమూర్తులు సంచారము వలన ఈ సం||రం గత రెండు సంవత్సరములు కన్నా మేలుగా యుంటుంది. మీకు సంఘమున పలుకుబడి గుర్తింపు. సర్వజన వశీకరణ, మీ మాటకు విలువ పెరుగును. రాజకీయ, వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులు యందు లాభసాటిగాను, గౌరవ ప్రదముగా ఉన్న పదవులు. ప్రమోషన్‌లు, శ్రమకు తగ్గ ఫలితము. ఆయిల్ వ్యాపారాలు మెండు. నూతన వ్యాపార, వ్యవహారములు యందు శ్రీకారము, శుభకరము యోగించును. పెండింగ్‌లో ఉన్న సకల వ్యవహారాలు పూర్తిఅయి ఆనందము. ధనదాయం, స్థిరాస్తి వృద్ధియగును. నూతన వాహన, గృహనిర్మాణాదులు కలిసి వచ్చును. శుభకార్యాచరణ గృహమున ప్రయాణాలు. పుణ్య తీర్థయాత్ర ఫలములు, నూతన వ్యక్తుల పరిచయాలు, హోదా పెరుగును. అధికారులతో సంభాషణలు కలసివచ్చును. స్త్రీలకు ఉన్నతమైన

Online Print Book Store Devullu.com

పదవులు, చదువు పూర్తిచేసి ఉన్న వారికి మంచి ఉద్యోగ అవకాశం. సంతానలేని వారికి సంతానం. వివాహం కాని వారికి మంచి సంబంధాలు వచ్చి వివాహం జరుగుట. అన్నింటా జయం. వ్యవసాయదారులకు ధనాదాయం కలసి వచ్చి గృహమున, శుభకార్యాలు, నాయకులు. పార్లమెంటు. రాజ్యసభ సభ్యులకు. ప్రతీ అవకాశం సిద్ధించి ముందుకు వెళ్ళి గుర్తింపు లభించును. విద్యార్థులు సునాయాసముగా ర్యాంకులు సంపాదించగలరు. ఉన్నత విద్య కొరకు చేయు ప్రయత్నాలు అనుకూలించుట. చదువు పూర్తి చేసి ఉన్నవారిని ఉద్యోగ అవకాశాలు మెండు. గవర్నమెంటు ఉద్యోగములో ఉన్న వారికి మంచి గుర్తింపు ప్రమోషన్‌లు. అనుకొన్న చోటికి బదిలీలు ప్రైవేటు సంస్థలలో పనిచేయు వారికి గవర్నమెంటు ఉద్యోగలాభములు. శ్రవణా నక్షత్ర జాతకులకు జాగ్రత్త అవసరం. నదులు జలప్రవాహము అధికముగా యున్న ప్రదేశములు యందు జాగ్రత్త అవసరం. ధనము కొరకై యిబ్బందులు పడతారు. ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు వారు. నూతన వ్యాపారాలు తక్కువ పెట్టుబడితో ప్రారంభించుట మంచిది. డాంభికమునకు పోయి అధిక ధన వ్యయాలోచన మంచిదికాదు. ధనిష్ఠ 1, 2 పాదములు వారికి ఈ సం||రం అనుకూలము. ఈ రాశి వారికి రాహు ప్రభావం వలన అందరికీ మీ ఎదురు మాటలాడుట వేరు. వెనుక మాట్లాడుట వేరు అన్న చందాన ఉంటుంది. సకాలమున భోజనము చేయక అనారోగ్యములు. పుత్రులతో విరోధాలు. ఇంజనీర్లు న్యాయవాదులు నిదానముగా ఆలోచించి ప్రయాణాలు చేసిన సత్ఫలితాలు చూడగలరు. షేర్లు, సాంకేతిక వృత్తులు ఉద్యోగాల వారికి పరీక్షాకాలము ఆర్థికశాఖ ఉపాధ్యాయులు. బ్యాంక్, ఉద్యోగస్తులకు అధికారుల వత్తిళ్ళు, ఆకస్మిక బదిలీలు, తనిఖీలు కిరాణా, సిమెంటు, ఫైనాన్స్, వస్త్ర వ్యాపారాలు వారికి మంచికాలము.

దోష పరిహారం : ఈ రాశి వారికి శని విశేషదోషి. కావున శనికి 19 వేలు జపం. తర్పణం హోమం, తిలలు, నలుపు వస్త్రం, ఇనుపమేకు 1 1/2 కేజీల బియ్యం దానం, ఈశ్వర అభిషేకం 19 మందికి అన్నశాంతి జరిపించినా దోష సాంద్రత తగ్గును. శనివారం నియమాలు పాటించాలి. కార్తీకమాసమున ఏదో ఒకరోజున 'లక్ష బిళ్వదళార్చన' జరిపించుట మేలు. 11 శనివారములు ఉదయం ఆంజనేయ స్వామివారికి తలమపాకులు సింధూరం తీసుకొని వెళ్ళి అర్చన చేయించి ఉపవాసం ఉండి సాయంత్రం శివాలయమున స్వామి దర్శనం చేసికొని అల్పాహారం చేయండి. దోషనివారణ అయి సకల శుభాలు కలుగుతాయి. 'శనిరక్ష' ధరించినా దోషసాంద్రత తగ్గును. మేలు కలుగును. కావలసినవారు రూ. 550/-లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెల రోజులలోపుగా పంపగలము. మీ గోత్రం, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : మీ మాటకు ఎదురు లేకుండుట, కోర్టు వ్యవహారములు తీరుట. పెద్దవారితో పరిచయాలు. గృహాలంకరణకై ధనము ఖర్చు చేయుట. ఇంటా బయటా గౌరవము. పాత మిత్రుల కలయిక. ఋణములు తీర్చుట. వృత్తిపరమైన మార్పులకు అనుకూలం.

Online Print Book Store Devullu.com

మే : కార్యసిద్ధి, భూషణ లాభం, బంధు సౌఖ్యం, తీర్థయాత్రలు, స్థానచలనం శరీరమునకు గాయములు, మిత్రులతో విరోధము, మనఃచాంచల్యము, జ్వరపీడ, క్రోధము, ప్రయాసతో కూడిన పనులు, వేళను అతిక్రమించిన భోజనములు.

జూన్ : బంధుమిత్రులతో విరోధములు, మనస్సంకటము, నీచపు స్నేహములు, ధనలాభం, స్త్రీ సౌఖ్యం, అధికారుల ఒత్తిడి, మిత్రులతో కలహం, స్థాన చలనం, అనారోగ్యం.

జూలై : వ్యాపారాదులకు స్వల్ప నష్టాలు, బంధుమిత్రుల కలయిక, స్థానచలనం, అనారోగ్యం, భార్యతో విరోధం, పడిపోవుట, దెబ్బలు తగులుట, జాయింటు వ్యాపారస్తులలో అభిప్రాయబేధములు.

ఆగష్టు : మనస్సు ఉల్లాసం, బంధుమిత్రుల సమాగమం, తలపెట్టిన కార్యములు సిద్ధించును. కృషియందు లాభం, ప్రయాణములు రాజకీయ వ్యవహారములు యందు జయం, స్నేహ భాంధవ్యాలు వృద్ధి, గురుభక్తి, దైవభక్తి.

సెప్టెంబరు : తలచిన పనులకు ఆటంకములు, మానసిక ఆందోళన, ప్రేమాభిమానములు కలవారి పట్ల వ్యతిరేకం, భావాలు, అకాల భోజనం, దేశాంతర వాసం, వాత పిత్త అనారోగ్యములు, ఆకస్మిక ప్రయాణములు.

అక్టోబరు : సోమరితనం, మనస్తాపం, ధన వ్యయం, శరీర అనారోగ్యం, అందరితో విరోధములు. అనుకోని విధముగా వ్యాపారంలో చిక్కులు, కళత్ర పుత్ర విరోధములు.

నవంబరు : వస్త్ర, ధాన్య లాభములు, ప్రయత్నముతో పనులు నెరవేరును. భార్యబిడ్డలకు అనారోగ్య సూచన, అధికశ్రమ, వ్యర్థ ప్రయాణములు, అధికారుల ఒత్తిడి వస్తువులు గాని, ధనముకానీ అపహరింపబడుట, జాగ్రత్త అవసరం.

డిసెంబరు : చుట్టుప్రక్కల వారితో విరోధములు, శత్రువులతో వాదోప వాదములు, ధనవ్యయం దుఃఖ వార్తలు వినుట, వ్యర్థ ప్రయాణములు, వృత్తి, వ్యాపారాదులకు నష్టం, అకాల భోజనం, కీర్తిహాని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

జనవరి (2022) : వ్యర్థ ప్రయాణముల వలన ధన వ్యయం, నిందలు, కలహం, అన్నదమ్ములతో సంతోషం, కృషి వాణిజ్యము లాభం, శత్రుభయం, నాయకులతోను, అధికారులతోను స్వల్ప అభిప్రాయ భేదములు.

ఫిబ్రవరి : ధన వ్యయం, వ్యాపారంలో ఒడిదుడుకులు, ఆరోగ్యం. బంధుమిత్రలు సమాగమం, అధికార జయం, వస్త్రలాభం, ధైర్యం, జ్వరపీడ, రక్త దర్శనం, సోదర కలహం, ఆకస్మిక ప్రమాదం, ఋణ బాధలు, శరీర అనారోగ్యం, రక్తహీనత, దూరప్రాంతమునకు ప్రయాణాలు, నిరాశ.

మార్చి : జీర్ణాశయ సంబంధించిన అనారోగ్యములు, త్రిప్పుట, వ్యర్థ ప్రయాణములు, ప్రతి పనియందు నిరాశ నిస్పహలు, సరిహద్దు తగాదాలు, మానసిక ఉల్లాసము లేకపోవుట, నేత్ర, శిరో సంబంధమైన అనారోగ్యం, అవమానములు ఎదురవుతుంటాయి.

Online Print Book Store Devullu.com

కుంభరాశి

ధనిష్ఠ 3,4పా, శతభిషం 1,2,3,4పా.
పూర్వాభాద్ర 1,2,3పా.

ఆదాయం -14, వ్యయం-14, రాజ్యపూజ్యం-6, అవమానం-1

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 8

అదృష్ట సంఖ్యలు – రత్నములు

ధనిష్ఠ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (9) అదృష్టరత్నం – పగడము
శతభిషం నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (4) అదృష్ట రత్నం –గోమేధికము
పూర్వాషాఢ నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (3) అదృష్ట రత్నం – పుష్యరాగం

ధనిష్టా నక్షత్ర, స్త్రీ, పురుషులు పగడము కుడిచేయి ఉంగరపు వ్రేలునకు, శతభిషా నక్షత్ర స్త్రీగోమేధికము ఎడమ చేయి మధ్య వ్రేలునకు, పురుషులు కుడిచేయి మధ్య వ్రేలునకు పూర్వాభాద్ర నక్షత్ర స్త్రీ, పురుషులు పుష్యరాగం కుడిచేయి చూపుడు వ్రేలునకు ధరించాలి రత్నసంబంధిత గ్రహజపములు జరిపించి ఉంగరములు శుభసమయమున ధరించాలి.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు ఈ సంవత్సరము అంతయూ జన్మరాశి యందు కుంభరాశియందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ ద్వాదశరాశియందు మకరరాశియందు సంచరించును. రాహు కేతువులు ఈ సంవత్సరం అంతయూ రాహువు అర్ధాష్టమ స్థానమున వృషభరాశి యందు కేతువు, దశమ స్థానమున వృశ్చికరాశియందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా గురుడు జన్మమందు సువర్ణమూర్తి. శని, రాహు లోహమూర్తులు, కేతువు తామ్రమూర్తి సంచారము వలన శని, ప్రభావము. రాహు, కేతువులు అనుకూలముగా లేనందున ఈ సం||రం గడ్డుకాలమే. ఆదాయం. ఖర్చు సరిసమానం అయి యిబ్బంది పడుట. పాతబాకీలు తీరక, వడ్డీలు పెరిగి యిబ్బంది పడుట. చేయు కార్యక్రమములు స్తంభించుట. ఆరోగ్యభంగపాటు. వడ్డీలు పెరిగి యిబ్బంది పడుట, చేయు కార్యములు స్తంభించుట. ఆరోగ్య భంగపాటు. పరువుపోవు విధముగా ప్రతీ వ్యవహారము జరుగుట. మానసిక ఆందోళన. శని ప్రభావమువలన జ్ఞాపకశక్తి తగ్గుట. కళ్ళనొప్పులు, కడుపుమంట, అల్సర్లు, గ్యాస్ప్రాబ్లమ్స్, మనస్సు బాధపడే విధంగా యింటబయటా యిబ్బందులు. మనోవిచారము, ఆందోళన చేయు వృత్తి, వ్యాపార, వ్యవహారాలు స్తంభించుట లేక నశించుట యింట విషయాలు నలుగురిలోకి వెళ్ళి పరువు పోవుట. కోర్టు, పోలీసు లావాదేవీలు, తరచూ హాస్పటల్స్ చుట్టూ తిరిగి పరిస్థితి. బి.పి. షుగర్ లెవల్స్ పెరుగుట, భోజనము యింపుగాక తిండి

Online Print Book Store Devullu.com

తగ్గుట, నీరసించుట, తలబాధ, ధనము కొరకు యిబ్బందులు, రాహు ప్రభావము స్త్రీ మూలక యిబ్బందులు. తరచూ ఆలోచనలు మారిపోవుట వలన మీరు నమ్మదగ్గ వ్యక్తులుకాదు. అనేక రీతిలో మసలుట, చేయు ప్రయాణములు ఆటంకములు, దూరవిద్య, దూరదేశ ప్రయాణాలు అనుకూలించవు. కుటుంబ పెద్దల ఆగ్రహమునకు గురియగుట. కీర్తిభంగము. ఉద్యోగముయందు విరోధాలు. ఏదో తెలియని ఆందోళన, భార్యాబిడ్డలు యందు అసహనము లేక తరచూ కలహములు, పూర్వాభాద్ర 1 పాదము వారికి కర్మ చేయు ఫలము లేక బంధు అరిష్టములు. ధనము కోసమై మనోవిచారము. ఈ రాశి వారికి మనస్సు ధైర్యము తక్కువనే చెప్పాలి. వ్యవసాయదారులకి ఈ సం||రం మెట్ట పంటలు లాభిస్తాయి. నూతన పోకడలు వెళ్ళినా యిబ్బంది పడతారు. విద్యార్థులు పిరికితనము వీడి ధ్యానము, వ్యాయామం చేసి నిలకడగా, ప్రశాంతంగా ఉన్న ఎడల సరస్వతీ కటాక్షము కలుగును. లేనిపోని పిరికితనము అనవసరము. ఉన్నత విద్యయోగం, గృహమార్పులు చేయుట. గృహము అమ్ముట లేక స్థిరాస్తులు అయినా అమ్మి ఆర్థిక వ్యవహారాలు చక్కదిద్దుకొంటారు. వివాహ, భూ, గృహ నిర్మాణాలు మొదటి ఆలస్యం అయినా తరువాత పుంజుకొంటారు. ఆరోగ్యరీత్యా శ్రద్ధ వహించాలి. ప్రతీ చిన్న విషయానికి ఎక్కువ శ్రమ, ఆలోచనలు, ఉద్యోగస్తులకు బదిలీలు కొంచెం ఆగుట మంచిది. లేక లాంగ్ లీవ్ పెట్టుట మంచిది. నిరుద్యోగులకు ఉద్యయగ అవకాశములు. పని ఒత్తిడి, లా మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థులు ఎంత కష్టపడినా ఫలితము ఈ సం||రం కొంచెము తగ్గినా మీదుటికి మంచి ఫలములు, దైవారాధన ముఖ్యము, జాయింట్ వ్యాపారస్తులు విడిపోవుదురు. బిల్డింగ్ మెటీరియల్స్, ఇనుము, ఆయిల్స్, వ్యాపారులకు నష్టము వాటిల్లును. కిరాణా, ఫ్యాన్సీ, వ్యాపారాలు బాగా లాభించును. స్త్రీలకు ఈ సం||రం భార్యాభర్తల మధ్య అన్యోన్యత తగ్గి, కలహాలు ఉద్యోగినులకు అనుకొన్న చోటికి బదిలీలు, చదువుకొనుచున్నవారికి ఈ సం||రం సెప్టెంబరు తరువాత బాగుండును.

దోష పరిహారం : ఈ రాశి వారు గురుడు రాహు కేతువు గ్రహ దోషనివారణ జరిపించుకొనుట మేలు. గురునికి 16 వేలు జపం. రాహు 18 వేలు, కేతువుని 7 వేలు, జపం జరిపించి, గురునికి 1 1/4 కేజీ శనగలు, రాహువు 1 1/4 కేజీ మినుములు, కేతువు 1 1/4 కేజీ ఉలవలు దానం చేయాలి. గురు శనివారములు 11 వారములు అభిషేకములు శివాలయమున జరిపించండి. శ్రీశైల క్షేత్రమున భ్రమరాంబికాదేవి ఆలయము వద్ద చండీ పారాయణ చండీ హోమం జరిపించండి. సకల దోషాలు తొలగును. గృహమున రామనామ జపం 54 వేలు చేసి 11 మందికి అన్నశాంతి జరిపించండి. ప్రతీ గురువారం రావి చెట్టుకి 11 పర్యాయములు ప్రదక్షిణ చేసి పండు, ఫల నైవేద్యం పెట్టండి. దోష నివారణ అగును. 'శివరక్ష' ధరించిన అనుకూలముగా యుండును. కావలసినవారు రూ. 550/-లు యం.ఓ. లేదా బ్యాంక్ ద్వరా పంపిన అందిన నెలరోజులలో పంపగలవారము. గోత్రం, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : భార్య తరఫు వారికి అనారోగ్యం. విపరీత ధనవ్యయం. మనస్సు ఆందోళన. గృహమున కలహములు. ధనము కొరకై యిబ్బందులు. ఋణములు చేయుట. యింటియందు సోదర కలహాలు. మాటామాటా పట్టింపులు. ఆయుధముల వలన యిబ్బందులు. చోరభయం. చేయు కృషియందు ఆటంకములు.

Online Print Book Store Devullu.com

మే : గృహ నిర్మాణాదులకు ఆంటకములు, ఆదాయం తగ్గుట, సోదర మైత్రి, వినోదములు, వస్త్రలాభములు, భూమికొనుట, బంధువుల, సోదరుల సహాయం లభించును. చికాకులు, సమస్యలు, ఆటంకములు, ప్రయాణాల్లో ప్రమాద సూచన.

జూన్ : కుటుంబ సౌఖ్యము, ధనలాభం, సంతోషము, ఆరోగ్యము చక్కబడుట. బంధువులను కలుసుకొనుట, ప్రయాణములలో చోరభయము. మనఃశాంతి లేకుండుట, భార్య పిల్లలకు రోగములు, విరోధములు, చివరకు పనులు పూర్తి చేసెదరు.

జూలై : ప్రతి విషయంలో జాగ్రత్త అవసరము, మానసిక క్షోభ, భయము, అవమానం, వ్యాపారం నష్టములు, ప్రమోషన్లు నిలిచి యుండును. కుటుంబ ఎడబాటు, పండితులు ఆగ్రహమునకు గురిఅగుట, ప్రయాణములు చేయుట, నూతన కార్యములు ఆచరించుట.

ఆగష్టు : గృహమార్పుల, ప్రయత్నించిన కార్యములు కష్టము మీద పూర్తి అగును. వ్యాపార లావాదేవీలు కలసి వచ్చును. మీకు రావలసిన బాకీలు వచ్చును. మనస్సులో అనుకొన్న పనులు పూర్తి, కోర్టు వాయిదాలు నిలచి యుండును. మాసం చివరలో వస్త్రప్రాప్తి, వాహన సుఖం.

సెప్టెంబరు : మీ ఇంటి యందు పుత్రోత్సవము, గృహములో ఆనందం, లాభములు, భార్య సుఖము తక్కువ, పంటలు కలసి వచ్చును. ఉద్రేకత ఎక్కువు. అకారణ విరోధములు. శతృత్వములు, రోగ భయము, అలంకార ప్రాప్తి, ఆకస్మిక ధనలాభం, భయాందోళన, ఆదాయం మించిన ఖర్చులు.

అక్టోబరు : ఆదాయం తగ్గును, దైవకార్యములలో పాల్గొందురు. ఆరోగ్యలోపం, భార్య, పిల్లలవల్ల ఇబ్బంది. కుటుంబ ఖర్చులు ఎక్కువ, దెబ్బలు తగులుట. అపజయం, మనోవిచారం, దూరబంధువుల మరణవార్త వినుట, వృత్తి యందు ఆటంకములు. మిత్రులను కలుసుకొనుట, కుటుంబ విరోధములు.

నవంబరు : భార్య, పిల్లలతో ప్రయాణములు చేయుదురు. నూతన వస్త్ర లాభములు, ధనము విపరీతముగా ఖర్చు చేయుదురు. ఆలోచనలు ఎక్కువ, గొడవలు, తీరని లోటు, అపజయం, తీర్థయాత్రలు చేయుట.

డిసెంబరు : కొత్తవస్తువులు కొనుట. అనుకున్న పనులు సాధించలేరు, ఋణములు చేయుదురు. ఏ పనియు కలసిరాదు. అపకీర్తి, వ్యాపారము గూర్చి ఆలోచనలు, మిత్రులు సహకరించెదరు. వృత్తి ఉద్యోగాదులలో సామాన్యం.

జనవరి (2022) : గృహనిర్మాణం ప్రయత్నములు ఫలించును. కొత్తవారి పరిచయములు ఆదాయం బాగానే ఉండును. ప్రయాణములు చేయుదురు. ఇంటా భయటా గౌరవం. కీర్తి వృద్ధి అగును, ఉత్సాహభరితులై యుందురు. మీ కుమారుడు ఉద్యోగ ప్రయత్నాలు కలసివచ్చును. శుభకార్యములు చేయుదురు.

ఫిబ్రవరి : చేయు వృత్తి యందు అభివృద్ధి నూతన పరిచయము, కాంట్రాక్ట్‌లు కలసి వచ్చును. అంతా అనుకూలం, పనియందు శ్రద్ధ, మిల్లర్లుకు మందంగా నడుచును. చోరభయం, వాహన ప్రమాదములు, పెద్ద పెద్ద చిక్కులు .

మార్చి : కోర్టు వ్యవహారం చిక్కులు, ఆర్థిక ఇబ్బంది. మీకు కావలసినవారు మోసము చేయుదురు. ఆలోచనలు పెద్దవారితో పరిచయములు, ఉద్యోగ అనుకూలత, జయం, వ్యాపార వ్యవహారముల యందు అనుకూలం. మంచి ధైర్యము, గృహ మార్పులు చేయుదురు. శుభకార్యములు ద్వారా ధనవ్యయం.

Online Print Book Store Devullu.com

మీనరాశి

పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర 1,2,3,4పా, రేవతి 1, 2, 3, 4 పా.

ఆదాయం - 11, వ్యయం - 5, రాజపూజ్యం - 2, అవమానం - 4

ఈ రాశి వారి అదృష్ట సంఖ్య 3

అదృష్ట సంఖ్యలు – రత్నములు

పూర్వాభాద్ర నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (3) అదృష్టరత్నం – పుష్యరాగం
ఉత్తరాభాద్ర నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (8) అదృష్టరత్నం – నీలము
రేవతి నక్షత్రం వారికి అదృష్ట సంఖ్య (5) అదృష్టరత్నం – పచ్చ

పూర్వాభాద్ర నక్షత్ర స్త్రీ పురుషులు పుష్యరాగం కుడిచేయి చూపుడు వ్రేలునకు, ఉత్తరాఖ నక్షత్ర స్త్రీలు నీలము ఎడమ చేయి మధ్య వ్రేలునకు, పురుషులుకుడిచేయి మధ్య వ్రేలున రేవతి నక్షత్ర స్త్రీ, పురుషులు పచ్చ కుడిచేయి చిటికిన వ్రేలునకు ధరించాలి. ఈ సంబంధిత గ్రహజపములు జరిపించి ఉంగరములు శుభసమయమున ధరించాలి.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గురుడు ఈ సంవత్సరం అంతయూ ద్వాదశ స్థానమున కుంభరాశి యందు సంచరించును. శని ఈ సంవత్సరం అంతయూ ఏకాదశ స్థానమున మకరరాశియందు సంచరించును. రాహువు, కేతువుల ఈ సంవత్సరం అంతయూ రాహువు తృతీయ స్థానమున వృషభరాశి యందు కేతువు నవమస్థానమున వృశ్చికరాశియందు సంచరించును.

ఈ రాశి స్త్రీ పురుషాదులకు గ్రహములన్నీ పరిశీలన చేయగా గురుడు లోహమూర్తి. శని సువర్ణమూర్తి. రాహువు తామ్రమూర్తి, కేతువు రజిత మూర్తి. సంచారము వలన మొత్తముగా ఈ సం||రం అన్ని విధాలా యోగవంతముగా యుంటుంది. గత జరిగిన సంవత్సరము కంటే చాలా విధాలా యోగదాయకం. మంచి ఆరోగ్యము. గృహమున కళ్యాణాది శుభకార్యాలు విశేష ధన, భూ, గృహ లాభములు. స్త్రీల యొక్క ఆలోచనలతో ముందుకు సాగినా మంచి శుభఫలములు. పుత్రుని వలన విశేష ఆనందము, సుఖము. మనోవిచారం తగ్గి మనస్సు నిశ్చలముగా యుండును. ఏ పని తలచినా వెంటనే నెరవేరుట. పట్టిందల్లా బంగారమా అన్నచందాన యుండును. కొన్ని సందర్భాలలో సోదర విరోధములు. ఈ సం||రం చాలా బాగుంది కదా అని అదనపు అనవసరపు ఆలోచనలు లేక నిర్ణయాలు వలన మర్యాదహాని. స్త్రీల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలి, లేకుంటే అపనిందలు, అవమానములు. పాత వాహనములు అమ్మి, కొత్త వాహనాలు కొనుగోలు చేయుదురు. నూతన గృహ ధనలాభం. ఆర్థికంగా

Online Print Book Store Devullu.com

పుష్టి. శుభమూలక ధన వ్యయం. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు విదేశీ సామాగ్రి లేక ఓడ ప్రయాణాలు లేక షిప్ ఉద్యోగస్తులకు విశేష, కీర్తి, ధన యోగము. ఇంటియందు శుభకార్య సందడి, ఈ రాశి వారికి ఏ వృత్తి, వ్యాపార, ఉద్యోగ, సాంఘిక వ్యవహారాలతో ఉన్న వారికి సాంఘికముగా, గౌరవ సన్మానాదులు, పలుకుబడి, ధనయోగము, సర్వజన వశీకరణ, ప్రతీ విషయమున మీమాట పైన ఉండును. నరఘోష. బంధుఘోష. అభ్యున్నతి పెరుగును. ప్రతీ విషయాన జాగ్రత్తగా మెలగాలి. శత్రుశేషము పెరుగును. బంధువులే శత్రువులుగా మారుదురు. స్నేహబంధం ఎంత తక్కువగా ఉంటే అంత మంచిదే. విందు, వినోదాలు యందు వ్యసనమూలకమైన పనులు యందు యిష్టత చూపక, దైవ, సేవాకార్యములు యందు యిష్టత చూపినా మీకు రాబోయే రోజులుకూడా మీకు చాలా యోగదాయకంగా యుండును. లేకపోతే అల్లరి పాలవుతారు. వ్యవసాయం చాలా యోగవంతముగా యుండును. యింకనూ స్థిరాస్తి పెంపుదల. విద్యార్థులు మంచి ఉన్నతస్థితి. లా, మెడిసన్, ఇంజనీరింగ్ యోగించి, మంచి ర్యాంకులు, ఉద్యోగములు యందు స్థిరత్వము. షిప్, ఎయిర్‌లైన్ కమెండో చదువువారలకు, ఉద్యోగస్తులకు మంచి గుర్తింపు. యం.యల్.ఏ., యం.పి., రాజ్యసభ రాజకీయముగా తిరుగువారికి మంచి ఉన్నతస్థితి, మంచి పదవులు గుర్తింపు శరీరమున కన్నులు, దంతాలు, నడుము సంబంధిత అనారోగ్య సమస్యలు. జాగత్త అవసరము. ఏ వ్యక్తినైనా ఎక్కువగా నమ్మినా. తొందరగా మోసగించబడతారు. జ్ఞాపకశక్తి ఆధిక్యత పెరుగును. మంచి గుర్తింపు ఉన్న వ్యక్తులు అధికారుల పరిచయాలు. కోర్టు, పోలీసు వ్యవహారాలు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తిగా తీరుతాయి. నూతన వ్యాపారాలు శ్రీకారం. వృత్తి, వ్యాపార, వ్యవహారములు యందు ఎంత పోటీ ఉన్నను మీదే విజయం. చేతి వృత్తి, జాయింట్ వ్యాపారాలు చిట్స్, ఫైనాన్స్, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లర్స్, ఆయిల్స్ వ్యాపారాలు లాభదాయకం. స్త్రీలకు అన్ని విధాలా రాణిస్తారు. నూతన విద్యలకు మంచి పోత్సాహాల కాలం. గుర్తింపు వచ్చే అవకాశాలు మెండు. మీ భర్త యొక్క సహాయ సహకారాలు ఉండును.

దోష పరిహారం : ఈ రాశి వారు గురుగ్రహ దోష నివారణ చేయండి. గురునికి 16 వేలు జపం తర్పణం, హోమం. 1 1/4 కేజీ శనగలు దానం చేయుట వలన దోష నివారణ అగును. వసంత నవరాత్ర దీక్ష చేసి గృహమున సీతారాముల కళ్యాణము జరిపించినా సకల శ్రేయోదాయకం. ప్రతిరోజూ గణపతి మూలమంత్ర జపం చేసుకోండి. ప్రతీ గురువారం గరికపత్రితో వినాయకుని పూజ చేసి నివేదన పెట్టండి. మీరు తలచిన కార్యములు సిద్ధించును. మీరు 'నరఘోషరక్ష' ధరించుట మేలు.కావలసిన వారు 550/-లు యం.ఓ లేదా బ్యాంక్ ద్వారా పంపిన అందిన నెలరోజులు లోపుగా పంపగలవారము. గోత్రం, పేరు, చిరునామా వివరంగా పంపగలరు.

ఏప్రియల్ : వైద్యునితో సంప్రదింపులు. చేతివృత్తి వారికి లాభదాయకం. కళాకారులకు మంచికాలము. ప్రయత్నించిన కార్యములు ఆలస్యముగా విజయవంతమగుట. గతమున చేసిన తప్పులు ఈ మాసమందు బయటపడుట. దొంగతనములు

మే : మంచివారితో స్నేహాలు వృద్ధి. ఆడంబరాలు పెరిగి ధనవ్యయం అధికం. అన్ని విధాలా గుర్తింపు. తలచిన పనులు పూర్తి అగుట. కుటుంబ సౌఖ్యము. చేయు వృత్తి, వ్యాపారం, వ్యవహారములు అందరి మన్ననలు పొందుట, ధనలాభము, స్థిరాస్తి వృద్ధి.

Online Print Book Store Devullu.com

జూన్ : పనుల యందు ఆటంకము. మరుపు అధికం. చేయు వృత్తి. వ్యవహారములు యందు వ్యతిరేకత. బంధుద్వేషములు. సోదర విరోధములు, నూతన స్త్రీ పరిచయం, తల్లితో బాంధవ్యాలు. చేయు వ్యాపారం యందు నష్టములు, నూతన వ్యాపార ఆలోచనలు.

జూలై : ఏ వ్యవహారమయినా యిట్లే పూర్తి, నూతన వ్యాపారములు శ్రీకారం, ధనలాభం, భార్యాబిడ్డలతో అన్యోన్యత. వ్యాపార అభివృద్ధి. మీ మాటకు విలువ పెరుగుట. ఆనందము మంచి గుర్తింపు. సాధు సంబంధిత లేక పెద్దవారితో పరిచయాలు. మనస్సున శుభ ఆలోచనలు.

ఆగష్టు : గృహమున మంగళకరముగా యుండును. నూతన వస్తు, వస్త్ర, భూ, ధన, వాహన లాభములు, అప్రపయ కార్యలాభం. ఉద్యోగస్తులకు ప్రమోషన్‌లు, నిరుద్యోగులకూ ఉద్యోగలాభం. మంచిఆరోగ్యము. ప్రతీవారు మిమ్ములను గౌరవించుట.

సెప్టెంబరు : చేయు ప్రయాణములు కలసి వచ్చును. ప్రయత్నించిన కార్యములు సిద్ధించును. వస్త్ర, ధాన్య, ధన లాభములు, పాత బాకీలు వసూలగుట. శాంతి జీవనము. వ్యాపారమునందు లాభములు. నూతన గృహ నిర్మాణములు. కలసి వచ్చును. మొండితనము ఎక్కువ, స్త్రీలోలత.

అక్టోబరు : దూర ప్రయాణములు. అధికశ్రమ. అలసట, శత్రుభయం ఇంటి గుట్టు బయట పెట్టవద్దు. ప్రతీ మాట వినుట తప్ప. మీ సలహాలు మీకే యిబ్బంది. నూతన వ్యక్తులు పరిచయాలు. పాత స్నేహితులు కలయిక. మొండి బాకీలు వసూలు. ఆనందము.

నవంబరు : ప్రతీ చిన్న విషయాన ఆందోళన. కుటుంబ వ్యక్తుల మధ్య సఖ్యత లోపించుట. బంధుమిత్రాదులతో మాటలు పడుట లేక మాటలు విని బాధపడుట. తరుచూ ఏదో ఒక సమస్య ఇబ్బంది.

డిసెంబరు : ఎంతటి పని అయినా సులభముగా పూర్తి. వివాహాది శుభకార్యాల యందు పాల్గొనుట. శత్రువులతో గౌరవింపబడుట. మాటకు ఎదురు లేకుండుట. ధనలాభం. శాంతి, కీర్తి, సంఘనాయకత్వం. శిరోబాధ. అనవసరపు సమస్యలు యందు తలదూర్చకుండుట మేలు.

జనవరి (2022) : ఆదాయం పెరుగును. వృత్తి యందు ఉన్నవారికి గుర్తింపు, ఉద్యోగస్తులకు గౌరవ సన్మానాలు. గుర్తింపు. విద్యార్థులకు మంచి స్నేహబాంధవ్యం, వివాహం కాని వారికి వివాహం కుదురుట. సంతాన యోగం. వాహన యోగం.

ఫిబ్రవరి : తీర్థయాత్రలు, విదేశీ ప్రపయాణాలు అనుకూలం. స్థానచలనం గృహనిర్మాణాది సకలకార్యజయం. అనుమానంతో ఏ పని తలపెట్టినా అపనింద పాలగుదురు. నోటికి వచ్చినట్లు దూరాలోచన లేకుండా మాట్లాడితే సొంతవారే దూరమగుదురు.

మార్చి : ప్రతీ విషయాన కంగారు అధికం. మాట యిచ్చి యిబ్బందులు. ఏ విషయాన తలదూర్చుట మంచిదికాదు. పాత ఋణములు తీరును. దైవకార్యములు చేయుదురు. సేవా కార్యములు మీ చేతుల మీదుగా జరుగును. గుర్తింపు. కీర్తి, స్వల్ప అనారోగ్యం.

Online Print Book Store Devullu.com

ఏలినాటి శని ప్రభావము

మనం జన్మించినపుడు ఉండే గ్రహ సంచారము జన్మలగ్న ఫలితము లగును. ప్రస్తుత గ్రహ సంచారములు గోచార ఫలితములగును. ఏలినాటి శని అనేది గోచారములో దోషమే మన జన్మరాశికి 1-2-12వ రాశులు సంచరించు కాల మంతయు ఏలినాటి శని 7 $^1/_2$ సం||లు. మన జన్మ రాశికి 4వ రాశియందు సంచరించు కాల మంతయు అర్ధాష్టమ శని 2 1/2 సం||లు, మన జన్మరాశికి 8వ రాశియందు సంచరించు కాల మంతయు అష్టమ శని అనియు 2 1/2 సం||లు, ఈ విధముగా శని మానవులకు కష్ట నష్టములను కలిగించును. కొందరికి అధికముగాను, కొందరికి అల్పముగాను ఫలితములు కలుగజేయుటకు శని వారివారి జాతకము బలాబలములు అనుసరించే దోషసాంద్రతలు కలిగి ఉంటున్నాయి.

ఏలినాటి శని ప్రతీ 30 సం||లకు ఒకసారి ప్రవేశించును. ద్వాదశి రాశిలో శని భగవానుడు ప్రవేశించుటతోనే ఏలినాటి శని ప్రారంభమై మొదటి 2 1/2 సం||లు మనకు అనుకోని విధంగా ఖర్చులు ప్రారంభమగును. మనస్సున చికాకులు, కుటుంబ కలహములు చేయు వృత్తి వ్యాపారాదుల యందు ఆటంకములు కలుగ జేయును. జన్మరాశిలో ఇంకొక 2 1/2 సం||లు ఉంటూ మన దేహమునకు అనారోగ్యమును, నరముల సంబంధిత వ్యాధులు, తేజో హాని, బుద్ధి మందగించుట, అధిక భయము, బంధు విరోధములు కల్గించును, తదుపరి ద్వితీయ రాశిలో ఇంకొక 2 1/2 సం||లు ఉంటూ అధిక నష్టము, కలహములు, నేత్ర సంబంధిత రోగము ప్రతీ విషయమున ఘర్షణలు, తగాదాలు కలిగించును. ఈ విధముగా ఏలినాటి శని 7 1/2 సం||లు బాధించును.

అర్ధాష్టమ శని: మన రాశికి 4వ స్థానములో శని ప్రవేశించడంతోనే 2 1/2 సం||ల కాలము స్థాన చలనము, వాహన ప్రమాదములు, స్థిరాస్తివలన మార్పులు. వాత సంబంధిత అనారోగ్యములతో బాధించును.

అష్టమ శని: మనరాశికి 8వస్థానములో శనిప్రవేశించడంతోనే 2 1/ 2 సం||లు కాలం అధికమైన మానసిక వేదన, ఇంటా బయటా అనేక సమస్యలు, అనవసర కేసులో చిక్కుకొనుట, అవమానములు, నరముల సంబంధిత వ్యాధులతో బాధించును.

దోష పరిహారం : శనివారం శివాలయములో అభిషేకములు చేయించి నువ్వులు, బియ్యము, నలుపు వస్త్రము, మహిషి ప్రతిమ దానములు చేయుట, మందపల్లిలో తైలాభిషేకములు చేయించుకొనుట అనేక, అనేక శనీశ్వర గ్రహ దోష పరిహారములు ఆచరించుటవలన కొంతవరకూ దోష సాంద్రతను తగ్గించు కొనగలము అనుటలో ఏ మాత్రము సందేహం లేదు.

Online Print Book Store Devullu.com

అమృతాదియోగములు నక్షత్రములు

నక్షత్రములు	ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
అశ్వని	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	అమృ	అమృ	సిద్ధ
భరణి	ప్రభ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
కృత్తిక	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ	అమృ
రోహిణి	సిద్ధ	అమృ	అమృ	సిద్ధ	మృత్యు	మృత్యు	అమృ
మృగ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
ఆర్ద్ర	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	సిద్ధ
పున	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ
పుష్య	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	మృత్యు	సిద్ధ
ఆశ్లేష	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	మృత్యు
మఖ	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	అమృ	అమృ	అమృ
పుబ్బ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
ఉత్తర	అమృ	సిద్ధ	అమృ	అమృ	మృత్యు	సిద్ధ	మృత్యు
హస్త	అమృ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమృ	మృత్యు
చిత్త	సిద్ధ	ప్రభ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు
స్వాతీ	సిద్ధ	అమృ	సిద్ధ	సిద్ధ	అమృ	సిద్ధ	అమృ
విశాఖ	మృత్యు	మృత్యు	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
అనూ	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
జ్యేష్ఠ	మృత్యు	సిద్ధ	సిద్ధ	సిద్ధ	ప్రభ	మృత్యు	సిద్ధ
మూల	అమ్మ	సిద్ధ	అమ్మ	మృత్యు	సిద్ధ	అమ్మ	సిద్ధ
పూ||షా||	సిద్ధ	ప్రభ	సిద్ధ	అమ్మ	సిద్ధ	ప్రభ	సిద్ధ
ఉ||షా||	అమ్మ	మృత్యు	ప్రభ	అమృ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శ్రవణ	అమ్మ	అమ్మ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ
ధనిష్ఠ	మృత్యు	సిద్ధ	సిద్ధ	ప్రభ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
శతభిషం	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమ్మ
పూ||భాద్ర	సిద్ధ	మృత్యు	మృత్యు	అమ్మ	సిద్ధ	సిద్ధ	మృత్యు
ఉ||భాద్ర	అమ్మ	సిద్ధ	అమ్మ	సిద్ధ	సిద్ధ	సిద్ధ	సిద్ధ
రేవతి	అమ్మ	సిద్ధ	సిద్ధ	మృత్యు	సిద్ధ	అమ్మ	ప్రభ

అమ్మ - అమృతయోగం
సిద్ధ - సిద్ధయోగం } శుభం

మృత్యు - మృత్యుయోగం
ప్రభ - ప్రబలారిష్టము } అశుభం

Online Print Book Store Devullu.com

ప్రయాణమునకు ఆనందాది యోగములు

ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని	యోగం	ఫలితం
అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	ఆనంద	కార్యసిద్ధి
భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	కాలదండ	కార్యసిద్ధి
కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్ర	ఉ.భా	దూమ్ర	ధననష్టం
రోహి	పుష్య	ఉత్త	విశా	పూ.షా	ధని	రేవ	ధాత్రీ	కార్యసిద్ధి
మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి	సౌమ్య	సర్వసౌఖ్యం
ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ద్వాంక్ష	కార్యహాని
పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	ధ్వజ	కార్యసిద్ధి
పుష్య	ఉత్తర	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	శ్రీవత్స	లాభం
ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి	మృగ	వజ్ర	కార్యహాని
మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	ముద్గర	కలహం
పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	ఛత్ర	స్త్రీ లాభం
ఉత్తర	విశా	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	మిత్ర	మిత్రలాభం
హస్త	అనూ	ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	మానస	కార్యలాభం
చిత్త	జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	పద్మ	ఐశ్వర్యప్రదం
స్వాతి	మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	లంబ	కష్టం నష్టం
విశా	పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్తర	ఉత్పాత	ద్రవ్యనాశం
అనూ	ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	మృత్యు	సర్పదర్శనం
జ్యేష్ఠ	అభి	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	కాల	అవమానం
మూల	శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	సిద్ధ	కార్యసిద్ధి
పూ.షా	ధని	రేవ	రోహి	పుష్య	ఉత్తర	విశా	శుభ	పనియగును
ఉ.షా	శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	అమృత	కార్యసిద్ధి
అభి	పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	ముసల	దుఃఖం
శ్రవ	ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	గదా	చెరువు
ధని	రేవ	రోహి	పుష్య	ఉత్తర	విశా	పూ.షా	మాతంగ	అశ్వలాభం
శత	అశ్వి	మృగ	ఆశ్లే	హస్త	అనూ	ఉ.షా	రాక్షస	మిత్రకలహం
పూ.భా	భర	ఆర్ద్ర	మఘ	చిత్త	జ్యేష్ఠ	అభి	చర	దుర్వార్తలు
ఉ.భా	కృత్తి	పున	పుబ్బ	స్వాతి	మూల	శ్రవ	స్థిర	మిశ్రమఫలం
రేవ	రోహి	పుష్య	ఉప	విశా	పూ.షా	ధని	వర్ధమాన	శివదర్శనం

Online Print Book Store Devullu.com

దగ్ధ యోగములు

తదియ	బుధవారం
పంచమి	మంగళవారం
షష్ఠి	గురువారం
అష్టమి	శుక్రవారం
ఏకాదశి	సోమవారం
నవమి	శనివారం
ద్వాదశి	ఆదివారం

ఆయా తిథులయందు ఈ వారములు కలిసినప్పుడు పై రోజులలో ప్రయాణాదులు విసర్జించవలెను.

వారశూలలు

తూర్పునకు	శని, సోమవారములు మరియు పాడ్యమి, నవమి తిథుల యందు
ఆగ్నేయమునకు	గురు, శనివారములు మరియు తదియా ఏకాదశి తిథులయందు
దక్షిణమునకు	గురువారములు మరియు పంచమి త్రయోదశి తిథులయందు
నైఋతికి	సోమ, శుక్రవారములు మరియు చవితి ద్వాదశి తిథులయందు
పడమరకు	ఆది, శుక్రవారములు మరియు షష్ఠి చతుర్దశి తిథులయందు
వాయువ్యమునకు	ఆది, మంగళవారములు మరియు సప్తమి, పూర్ణిమ తిథులయందు
ఉత్తరమునకు	మంగళ, బుధవారములు మరియు విదియ, దశమి తిథులయందు
ఈశాన్యమునకు	బుధవారము మరియు అష్టమి, అమావాస్య తిథులయందు ప్రయాణములు చేయరాదు.

మిక్కిలి అవసరమైనప్పుడు ఆది, శుక్రవారములయందు (15 ఘ||) మధ్యాహ్నం 12 గం దాటిన తరువాత సోమ, శనివారాలయందు (7 ఘ||) ఉ|| 8-38 ని|| దాటిన తరువాత మంగళ, బుధవారముల యందు (12 ఘ||) ఉ. 10.48 ని|| దాటిన తర్వాత గురువారం (22 ఘ||) మ. గం. 2.48 ని|| దాటిన తరువాత ప్రయాణము చేయవచ్చును. మరియు ఏ దిశకైనా సూర్యోదయానికి ముందు ప్రయాణం చేస్తే వారశూల దోషం లేదు.

Online Print Book Store Devullu.com

ఇందు శుభకార్యాలు చేయరాదు. అశుభప్రదము.
ఇవి మద్రాసు ప్రాంతముల వారికి ఆచారము.

రాహుకాలము		గుళికకాలము		యమగండము	
ఆది	మ 4-30 ల 6-00	ఆది	మ 3-00 ల 4-30	ఆది	మ 12-00 ల 1-30
సోమ	ఉ 7-30 ల 9-00	సోమ	మ 1-30 ల 3-00	సోమ	ఉ 10-30 ల 12-00
మంగ	మ 3-00 ల 4-30	మంగ	మ 12-00 ల 1-30	మంగ	ఉ 9-00 ల 10-30
బుధ	మ 12-00 ల 1-30	బుధ	ఉ 10-30 ల 12-00	బుధ	ఉ 7-30 ల 9-00
గురు	మ 1-30 ల 3-00	గురు	ఉ 9-00 ల 10-30	గురు	ఉ 6-00 ల 7-30
శుక్ర	ఉ 10-30 ల 12-00	శుక్ర	ఉ 7-30 ల 9-00	శుక్ర	మ 3-00 ల 4-30
శని	ఉ 9-00 ల 10-30	శని	ఉ 6-00 ల 7-30	శని	మ 1-30 ల 3-00

గౌరీ పంచాంగము

పగటి ముహూర్తములు	సూర్యోదయం నుండి 11/2 గం. త్రస్సూర్యం కలుపుకొనుట		ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
		1	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
		2	లాభం	విషం	ఉద్యో	అమ్మ	విషం	జ్వరం	అమ్మ
		3	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమ్మ	జ్వరం
		4	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
		5	శుభం	జ్వరం	అమృ	రోగం	అమ్మ	లాభం	శుభం
		6	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	శుభం	లాభం
		7	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
		8	విషం	ధనం	లాభం	అమ	జ్వరం	అమృ	లాభం

రాత్రి ముహూర్తములు	సూర్యాస్తమయం నుండి 11/2 గం. త్రస్సూర్యం కలుపుకొనుట		ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
		1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
		2	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
		3	జ్వరం	ఉద్యో	కలహం	విషం	కలహం	కలహం	శుభం
		4	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
		5	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
		6	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
		7	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమ్మ	అమ్మ
		8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

Online Print Book Store Devullu.com

ప్రతి దినము పరిపాలించు హోరాధిపతుల చక్రము

సూర్యోదయము నుండి ఒక గంట కాలము కలుపుకోవలెను.												
వారము	ఉ.6 - 7	7-8	8-9	9-10	10-11	11-12	12-1	1-2	2-3	3-4	4-5	5-6
ఆది	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
మంగళ	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
బుధ	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురు	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
శుక్ర	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శని	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
సూర్యాస్తమయము నుండి ఒక గంట కాలము కలుపుకోవలెను.												
ఆది	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ
సోమ	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
మంగళ	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర
బుధ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని
గురు	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య
శుక్ర	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర
శని	బుధ	చంద్ర	శని	గురు	కుజ	సూర్య	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ

Online Print Book Store Devullu.com

ప్రతీరోజు హోరాధిపతులు - ఫలితములు

1. రవి : అధికారులను కలుసుకొనుటకు, రాజకీయ వ్యవహారములకు, దస్తావేజులు వ్రాయుటకు, ప్రభుత్వమునకు సంబంధించిన పనులకు, వివాదములు పరిష్కారమునకు స్పీడ్-గా ఉండును. ఉద్యోగంలో జాయిన్ అగుటకు, భూమి రిజిస్ట్రేషన్ మంచిది. ఇండ్లు, స్థలములు కొనుటకు, అమ్ముటకు మంచిది.

2. శుక్రుడు : నూతన వస్తు, వస్త్రములు కొనుటకు, ధరించుటకు, ప్రయాణమునకు, నూతన వాహనములు కొనుటకు, ఉపయోగించుటకు మంచిది. స్త్రీలకు సంబంధించిన ఆభరణములు కొనుటకు చాలా మంచిది. వివాహాది శుభ విషయములు మాట్లాడుటకు మంచిది. పెండ్లి చూపులు, విందు విలాసాదులకు, నూతన వ్యక్తులతో పరిచయములకు మంచిది. ఇండ్లు, స్థలములు కొనుటకు, అమ్ముటకు మంచిది.

3. బుధుడు: క్రయ, విక్రయములకు, దస్తావేజులు వ్రాయుటకు, గణితము నేర్చుటకు, నూతన వస్తు, వస్త్రములు కొనుటకు, ధరించుటకు మంచిది. సకల శుభకార్యములు జరిపించుకొనుటకు మంచిది. వ్యాపార, ఉద్యోగాదులలో ప్రవేశించుటకు జ్యోతిష్యము మొదలైన విద్యలు నేర్చుకొనుటకు, పెండ్లి చూపులకు మంచిది. ఇండ్లు, స్థలములు కొనుటకు, అమ్ముటకు మంచిది. -

4. చంద్రుడు : కూల్ డ్రింక్స్, ఫ్రూట్స్, జ్యూస్ వ్యాపారాదులకు, క్రొత్త ఉద్యోగ, వ్యాపారాదులలో చేరుటకు, నూతన, వస్తు వస్తములు కొనుటకు, ధరించుటకు, సకల శుభకార్యములకు మంచిది. పెండ్లి చూపులు, నూతన వ్యక్తులను కలుసుకొనుటకు, ప్రయాణములకు మంచిది. ఇండ్లు, స్థలములు కొనుటకు, అమ్ముటకు మంచిది. .

5. శని : ఈ హోరలో ఏ విధమైన ప్రయాణము చేయరాదు. వస్తు, వస్తాదులు కొనుట చేయరాదు. ఏ విధమైన శుభకార్యములు చేయరాదు. విరోధములు కలిగించును. కట్టెలు, ఇనుము, ఆయిల్స్, నూనె, పశువుల వ్యాపారాదులకు కొంత మంచిది.

6. గురుడు: నూతన వస్తు, వస్త్రములు కొనుట, ధరించుట, వాహనములు కొనుట, అధిరోహించుట, నూతన విద్యలు నేర్చుకొనుట, ధన సంబంధమైన వ్యాపారాదులకు, సకల శుభకార్యములు చేయుటకు మంచిది. పెండ్లిచూపులకు, నూతన ఉద్యోగాదులలో ప్రవేశించుటకు, టెండర్లు, పాట చీట్లు వేయుటకు మంచిది. బంగారు ఆభరణములు కొనుటకు మంచిది. ఇండ్లు, స్థలములు కొనుటకు, అమ్ముటకు మంచిది.

7. కుజుడు : విరోధములు కలిగించును, తగవులు పెంచును, వ్యవసాయాది పనులకు కొంతవరకూ మంచిది. ఏ విధమైన శుభకార్యములు చేయరాదు. స్నేహ, బంధు విరోధములు కలుగును.

ఇందు శుక్ర, బుధ, చంద్ర, గురు హోరలు సకల శుభములు కలిగించును.
రవి మిశ్రమ ఫలదాయకం, శని, కుజ హోరలు అశుభదాయకము.

Online Print Book Store Devullu.com

మీ జన్మ లేక నామ నక్షత్రములకు సరిపోయే నక్షత్రములు

వరుస సంఖ్య	జన్మలేదా నామ నక్షత్రం	శుభకార్యాలకు మీకు సరిపోయే నక్షత్రము
1.	అశ్విని	భర, రోహి, ఆర్ద్ర, పుష్య, ఆశ్రే, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, జ్యేష్ఠ పూ.షా. శ్రవ, శత, ఉ.భా. రేవ.
2.	భరణి	కృత్తి, మృగ, పున, ఆశ్రే, ఉత్త, చిత్త, విశా, జ్యేష్ఠ, మూల, ఉ.షా, ధని, పూ.భా, రేవ, అశ్వి.
3.	కృత్తిక	రోహి, ఆర్ద్ర, పుష్య, మఘ, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, మూల, పూ.షా, శ్రవ, శత, ఉ.భా. అశ్వ, భర.
4.	రోహిణి	మృగ, పున, ఆశ్రే, పుబ్బ, ఉత్త, చిత్త, విశాఖ, జ్యేష్ఠ, పూ.షా, ఉ.షా, ధని, పూ.భా, రేవ, భరణి, కృత్తి
5.	మృగశిర	ఆర్ద్ర, పుష్య, మఖ, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా. శ్రవ, శత, ఉ.భా, అశ్వ, కృత్తి, రోహి.
6.	ఆరుద్ర	పున, ఆశ్రే, పుబ్బ, హస్త, చిత్త, విశా, జ్యేష్ఠ, పూ.షా, శ్రవ, ధని, పూ.భా., రేవ, భర, రోహి, మృగ.
7.	పునర్వసు	పుష్య, మఖ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, ధని, శత, ఉ.భా, అశ్వ, కృత్తి, మృగ, ఆర్ద్ర
8.	పుష్యమి	ఆశ్రే, పుబ్బ, హస్త, స్వాతి, విశా, జ్యేష్ఠ, పూ.షా, శ్రవ, శత, పూ.భా. రేవ,భర, రోహి, ఆర్ద, పుష్య
9.	ఆశ్రేష	మఖ, ఉత్త, చిత్త, విశా, అనూ, మూల, ఉ.షా, ధని, పూ.భా. ఉ.భా, అశ్వ, కృత్తి, మృగ, పున, పుష్య
10.	మఖ	భర, రోహి, ఆర్ద్ర, పుష్య, ఆశ్రే, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, జ్యేష్ఠ, పూ.షా. శ్రవ, శత, ఉ.భా., రేవ,
11.	పుబ్బ	కృత్తి, మృగ, పున, ఆశ్రే, మఖ, ఉత్త, చిత్త, విశా, జ్యేష్ఠ, మూల, ఉ.షా, ధని, పూ.భా, రేవ, అశ్వ.
12.	ఉత్తర	రోహి, ఆర్ద్ర, పుష్య, మఖ, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, మూల,పూ.షా., శ్రవ, శత, ఉ.భా., అశ్వ, భర.
13.	హస్త	మృగ, పున, ఆశ్రే, పుబ్బ, ఉత్తర, చిత్త, విశా, జ్యేష్ఠ, పూ.షా., ఉ.షా, ధని, పూ.భా, రేవ, భరణి, కృత్తి.

Online Print Book Store Devullu.com

14.	చిత్త	ఆర్ద్ర, పుష్య, మక ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ, శత, ఉ.భా., అశ్వ, కృత్తి, రోహి.
15.	స్వాతి	పున, ఆశ్రే, పుబ్బ, హస్త, చిత్త, విశా, జ్యేష్ఠ, పూ.షా. శ్రవ, ధని, పూ.భా., రేవ, భర, రోహి, మృగ.
16.	విశాఖ	పుష్య, మఖ, ఉత్త, చిత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, ధని, శత, ఉ.భా., అశ్వ, కృత్తి, మృగ, ఆర్ద్ర
17.	అనూరాద	ఆశ్రే, పుబ్బ, హస్త, స్వాతి, విశా, జ్యేష్ఠ, పూ.షా, శ్రవ, శత, పూ.భా, రేవ, భర, రోహి, ఆర్ద్ర, పున.
18.	జ్యేష్ఠ	మఖ, ఉత్త, చిత్త, విశా, అనూ, మూల, ఉ.షా.,ధని, పూ.భా, ఉ.భా, అశ్వ, కృత్తి, మృగ, పున, పుష్య
19.	మూల	భర, రోహి, ఆర్ద్ర, పుష్య, ఆశ్రే, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, జ్యేష్ఠ, పూ.షా., శ్రవ, శత, ఉ.భా., రేవ.
20.	పూర్వాషాఢ	కృత్తి, మృగ, పున, ఆశ్రే, మఖ, ఉత్త, చిత్త, విశా, జ్యేష్ఠ, మూల, ఉ.షా, ధని, పూ.భా, రేవ, అశ్వ.
21.	ఉత్తరాషాఢ	రోహి, ఆర్ద్ర, పుష్య, మఖ, పుబ్బ, హస్త, స్వాతి, అనూ, మూల, పూ.షా, శ్రవ, శత, ఉ.భా, అశ్వ, భర.
22.	శ్రవణం	మృగ, పున, ఆశ్రే, పుబ్బ, ఉత్త, చిత్త, విశా, జ్యేష్ఠ, పూ.షా, ఉ.షా, ధని, పూ.భా, రేవ, భరణి, కృత్తి.
23.	ధనిష్ఠ	ఆర్ద్ర, పుష్య, మఖ, ఉత్త, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, శ్రవ, శత, ఉ.భా, అశ్వ, కృత్తి, రోహి.
24.	శతభిషం	పున, ఆశ్రే, పుబ్బ, హస్త, చిత్త, విశా, జ్యేష్ఠ, పూ.షా, శ్రవ, ధని, పూ.భా, రేవ, భర, రోహి, ఆర్ద్ర, పున.
25.	పూర్వాభాద్ర	పుష్య, మఖ, చిత్త, ఉత్త, స్వాతి, అనూ, మూల, ఉ.షా, ధని, శత, ఉ.భా, అశ్వ, కృత్తి, మృగ, ఆర్ద్ర.
26.	ఉత్తరాభాద్ర	ఆశ్రే, పుబ్బ, హస్త, స్వాతి, విశా, జ్యేష్ఠ, పూ.షా. శ్రవ, పూ.భా, రేవ, భర, రోహి, ఆర్ద్ర, పున.
27.	రేవతి	మఖ, ఉత్త, చిత్త, విశా, అనూ, మూల, ఉ.షా, ధని, పూ.భా, ఉ.భా, అశ్వ, కృత్తి, మృగ, పున, పుష్య.

Online Print Book Store Devullu.com

భార్గవ సిద్ధాంత ఫలదీపిక

ఆయా వారములందు సూర్యోదయం లగాయతు ప్రతి 24 నిమిషాలలో) తమకు నచ్చిన కాలంలో మధ్యకాలమును నిత్యావసరమైన పనులకు వినియోగించుకొనవచ్చును. ప్రయాణములకు గూడా వర్జ్యములు తారా చూచి వాడుకొనవలెను.

షరా : సూర్యోదయం 6 గంటలకని వ్రాయబడినది. పంచాంగరీత్యా సూర్యోదయం కలిపి చూడవలెను. షరా : రాత్రికాలములు, సూర్యాస్తమయాదిగా కలిపి చూడవలెను.

వ.స.	గం.ని.	గం.ని.	ఆదివారం	సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం
1.	6-00	6-24	కార్యసిద్ధి	కార్యవిఘ్నం	ధనలాభం	నష్టం	కార్యసిద్ధి	కార్యజయం	భయం
2.	6.24	6.48	లాభం	కార్యసిద్ధి	సుఖం	కార్యనష్టం	క్షేమలాభం	శత్రుభయం	భయం
3.	6.48	7.12	భయం	లాభం	నష్టం	కార్యసిద్ధి	శత్రువృద్ధి	ధనలాభం	కలహం
4.	7.12	8.00	నష్టం	ధనలాభం	విషబాధ	కార్యలాభం	సుఖం	మిత్రత్వం	ధనలాభం
5.	7.36	8.00	బంధనం	భూలాభం	శుభం	ఆపద	శుభం	కలహం	కార్యసిద్ధి
6.	8.00	8.24	దుఃఖము	దుఃఖము	మిత్రలాభం	భయం	కార్యహాని	కార్యసిద్ధి	వాహనలాభం
7.	8.24	8.48	అభీష్టసిద్ధి	జయం	కార్యసిద్ధి	శుభం	సుఖం	భయం	కార్యసిద్ధి

Online Print Book Store Devullu.com

8.	8.48	9.12	లాభం	జయం	బాధ	ఉపద్రవం	జయం	ధైర్యం	అభీష్టసిద్ధి
9.	9.12	9.36	ధనప్రాప్తి	అభీష్టసిద్ధి	శస్త్రపీడ	క్లేశం	వివాదం	కనకలాభం	కార్యహాని
10.	9.36	10.00	క్షేమం	సుఖం	శత్రుబాధ	జయం	కార్యజయం	అర్థలాభం	ప్రాణహాని
11.	10.00	10.24	కార్యభంగం	అభీష్టసిద్ధి	శుభం	కార్యసిద్ధి	శుభం	సౌఖ్యం	శుభం
12.	10.24	10.48	సుఖం	కార్యలాభం	కార్యనష్టం	కార్యసిద్ధి	క్షేమలాభం	గౌరవం	నష్టము
13.	10.48	11.12	జయం	శత్రుపీడ	శుభాశుభం	ధనలాభం	జయం	వినోదం	ఉపద్రవం
14.	11.12	11.36	కార్యసిద్ధి	రోగపీడ	జంతుభయం	కార్యసిద్ధి	రోగనాశనం	అభీష్టసిద్ధి	కార్యజయం
15.	11.36	12.00	దుఃఖము	శత్రుజయం	అగ్నిభయం	లాభం	కార్యహాని	బంధనం	శుభం
16.	11.00	12.24	అభీష్టసిద్ధి	అభీష్టసిద్ధి	నష్టం	సౌఖ్యలాభం	హాని	సుఖం	ధనలాభం
17.	12.14	12.48	కార్యనష్టం	ధనలాభం	సర్వశుభం	సంతోషం	హాని	సుఖం	ధనలాభం
18.	12.48	1.12	కార్యసిద్ధి	జయం	కార్యసిద్ధి	జయం, క్షేమం	జయం	శుభం	భయం

Online Print Book Store Devullu.com

19.	1.12	1.36	ఇష్టసిద్ధి	ఆరోగ్యం	కార్యహాని	శాంతి	బంధనం	రోగబాధ	కార్యసిద్ధి
20.	1.36	2.00	ఫలనాశనం	కార్యసిద్ధి	సిద్ధి	ఆపద	శుభాశుభం	దుఃఖము	జయం
21.	2.00	2.24	ద్రవ్యనష్టం	సుఖము	కార్యభంగం	కార్యసిద్ధి	కలహం	కార్యజయం	విద్యాప్రాప్తి
22.	2.24	2.48	కలహం	కార్యనాశం	కార్యహాని	శుభం	కార్యజయం	శుభం	వ్యయం
23.	2.48	3.12	సన్మానం	కార్యసిద్ధి	దుఃఖము	సౌఖ్యం	జయం	అనారోగ్యం	రోగం
24.	3.12	3.36	శత్రువృద్ధి	కార్యజయం	కార్యసిద్ధి	విజయం	కార్యభంగం	దుఃఖం	జయం
25.	3.36	4.00	కలహం	సిద్ధి	ధనక్షయం	అభీష్టసిద్ధి	కార్యనాశనం	బంధనం	భయం
26.	4.00	4.24	రోగం	జయం	శుభం	శుభం	క్షేమలాభం	శత్రుభయం	శత్రుభయం
27.	4.24	4.48	అభీష్టసిద్ధి	కార్యనష్టం	క్షేమం	క్షేమం	శుభం	జయం	శత్రుభయం
28.	4.48	5.12	జయం	ఉద్యోగలాభం	సిద్ధి	సిద్ధి	వివాదం	జయం	శాంతి
29.	5.12	5.36	నష్టం	యాత్రశుభం	శుభం	శుభం	మనోభీతి	దుఃఖము	సుఖం
30.	5.36	6.00	ధనలాభం	రోగపీడ	శుభం	వాహనబాధ	జయం	కార్యసిద్ధి	సన్మానం

Online Print Book Store Devullu.com

పంచకరహితము

ముహూర్తం ఏర్పరచుకొన్ననాటికి తిథి, వార, నక్షత్రము, లగ్న సంఖ్యలను కలిపి మొత్తమును 9 చే భాగించగా శేషం 3, 5, 7,9 ఉన్న ముహూర్తములు రహితమైనవి గ్రహించవలెను. 1 మిగిలిన మృత్యు పంచకం, 2 (వహ్ని) అగ్ని పంచకం, 4 మిగిలిన రాజ పంచకం, 6 చోర పంచకం, 8 రోగ లేక వసు పంచకమందురు. ఇవి దోష్రపదమైనవి.

ఆదివారం రోగపంచకం, సోమవారం రాజపంచకం, మంగళవారం అగ్ని పంచకకములు, బుధవారం మృత్యు పంచకం వదలివేయవలెను. మంత్రులు లేక అధికారుల దర్శనమునకు రాజపంచకం, గృహ ప్రవేశమునకు చోర అగ్ని పంచకములు, ప్రయాణహునకు చోర పంచకం, ఉపనయనమునకు రోగ పంచకం వివాహమునకు మృత్యు పంచకం ముఖ్యముగా పనికిరావు. రాత్రి చోరపంచకం పగలు రాజపంచకం, రెండు సంధ్యలలోనూ మృత్యు పంచకం పనికిరాదు.

కలశ చక్ర – వృషభ చక్ర శుద్ధులు

గృహారంభ, గృహప్రవేశ విషయమై రవియున్న నక్షత్రము మొదలు చంద్రుడున్న నక్షత్రము వరకు లెక్కించగా వచ్చు సంఖ్యనుబట్టి ఈ క్రింది ఫలితములు తెలుసుకొనవలయును.

కలశ చక్రము

1.	1వ	నక్షత్రం	హాని, అపకీర్తి	మంచిది కాదు
2.	2, 3, 4, 5	నక్షత్రములు	పరదేశ గమనము	మంచిది కాదు
3.	6, 7, 8, 9	నక్షత్రములు	నిర్భయం	మంచిది
4.	10, 11, 12, 13	నక్షత్రములు	ధనధాన్యములు	మంచిది
5.	14, 15, 16, 17	నక్షత్రములు	నిర్ధనం	మంచిదికాదు
6.	18, 19, 20, 21	నక్షత్రములు	గర్భస్రావము	మంచిదికాదు
7.	22, 23, 24	నక్షత్రములు	లక్ష్మీప్రాప్తి	మంచిది
8.	25, 26, 27	నక్షత్రములు	ఆయుర్వృద్ధి	మంచిది

వృషభ చక్రము

(అభిజిత్ నక్షత్రములో కలిపి 28 నక్షత్రములు లెక్కచూడవలెను)
(ఉత్తరాషాఢ నక్షత్రము తర్వాత అభిజిత్ నక్షత్రము వచ్చును)

నెం.	నక్షత్రములు	ఫలితము	నెం.	నక్షత్రములు	ఫలితము
1.	1, 2, 3	మృత్యువు	5.	15, 16, 17, 18	ధనలాభం
2.	4, 5, 6, 7	దుర్దశ	6.	19, 20, 21, 22	ధాన్యం
3.	8, 9, 10, 11	ధైర్యం	7.	23, 24, 25	సంపద
4.	12, 13, 14	భ్రమణం	8.	26,27, 28	పశువృద్ధి

Online Print Book Store Devullu.com

శిశు జనన నక్షత్ర పాద దోషములు

మృగ, పున, స్వాతి, అనూ, ఉ||షా, శ్రవ, ధనిష్ఠ, శత, ఉ||భాద్ర ఈ నక్షత్రములో జననమైన ఏవిధమైన దోషములు లేవు, అందరూ చూడవచ్చును. మిగిలిన కొన్ని నక్షత్రములకు విశేషముగనూ కొన్ని నక్షత్రములకు స్వల్పముగనూ దోషములన్నవి. ఈ క్రింది పట్టిక చూడండి.

నక్షత్రము	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం	విశేష దోషమునకు శాంతి
అశ్విని	విశేష దోషం శిశువుకు తండ్రికి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	తెలుపువస్త్రంలో బియ్యం , రజిత్ అశ్వం, సువర్ణం దానం
భరణి	స్వల్ప దోషం	స్వల్ప దోషం	శేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	స్వల్ప దోషం	నలుపువస్త్రంలో రాగిపాత్ర, ముడినువ్వులు రజిత మహిషం దానం
కృత్తిక	స్వల్ప దోషం	స్వల్ప దోషం	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	స్వల్ప దోషం	ఎర్రటి వస్త్రంలో బియ్యం, రజిత మేషం ప్రతిమ దానం
రోహిణి	విశేష దోషం మేనమామకు	విశేష దోషం తండ్రి మేనమామ	విశేష దోషం తల్లి మేనమామ	విశేష దోషం మేనమామ	తెలుపు వస్త్రంలో బియ్యం, ముడినువ్వులు సువర్ణం దానం
మృగశిర	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	
ఆరుద్ర	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	స్వల్పదోషం తల్లికి	నీడ నూనెలో చూడవలెను
పునర్వసు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	లేదు
పుష్యమి	స్వల్ప దోషం	విశేష దోషం పగలు-తండ్రికి రాత్రి-తల్లికి	విశేష దోషం పగలు-తండ్రికి రాత్రి-తల్లికి	స్వల్ప దోషం	తెలుపు వస్త్రంలో బియ్యం, గంధపుచెక్క దానం
ఆశ్లేష	దోషం లేదు	విశేష దోషం శిశువు, ధనంకు	విశేష దోషం తల్లికి	విశేష దోషం	తెలుపు వస్త్రంలో బియ్యం, రజత సర్పం
మఖ	విశేష దోషం శిశువునకు తండ్రికి	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	దోషం లేదు	తెలుపు వస్త్రంలో బియ్యం, రజత అశ్వం ప్రతిమ దానం
పుబ్బ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	స్వల్ప దోషం తల్లికి	నీడ నూనెలో చూడవలెను
ఉత్తర	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	దోషం లేదు	దోషం లేదు	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	తెలుపు వస్త్రంలో బియ్యం, రాగి పాత్ర, ముడినువ్వులు దానం
హస్త	దోషం లేదు	దోషం లేదు	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	దోషం లేదు	తెలుపు వస్త్రంలో బియ్యం దానం

Online Print Book Store Devullu.com

శిశు జనన నక్షత్ర పాద దోషములు

నక్షత్రము	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం	విశేష దోషమునకు శాంతి
చిత్త	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	విశేష దోషం తండ్రికి	విశేష దోషం	స్వల్ప దోషం	ఎరుపు వస్త్రంలో బియ్యం దానం
స్వాతి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	లేదు
విశాఖ	స్వల్ప దోషం మగ-బావమరిది ఆడ - మరదలు	స్వల్ప దోషం మగ-బావమరిది ఆడ - మరదలు	స్వల్ప దోషం మగ-బావమరిది ఆడ - మరదలు	స్వల్ప దోషం మగ-బావమరిది ఆడ - మరదలు	నీడ నూనెలో చూడవలెను
అనూరాధ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	తెలుపు వస్త్రంలో
జ్యేష్ఠ	విశేష దోషం సౌఖ్య హాని తల్లికి	విశేష దోషం సోదరులకు మేనమామలకు	విశేష దోషం శిశువునకు తల్లి-పెదతండ్రి	విశేష దోషం తండ్రికి, తల్లికి జాతకుని అన్నకు	బియ్యం, రజిత గోవు ప్రతిమ దానం
మూల	విశేష దోషం తండ్రికి	విశేష దోషం తల్లికి	విశేష దోషం ధనమునకు	విశేష దోషం	నలుపు వస్త్రంలో బియ్యం, మహిషం దానం
పూర్వాషాఢ	దోషం లేదు	ఏ దోషం లేదు	విశేష దోషం మగ-తండ్రికి ఆడ-తల్లికి	దోషం లేదు	తెలుపు వస్త్రంలో బియ్యం, దానం
ఉత్తరాషాఢ	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	లేదు
శ్రవణం	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం	లేదు
ధనిష్ట	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	లేదు
శతభిషం	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	లేదు
పూర్వాభాద్ర	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	స్వల్ప దోషం శిశువునకు	నీడ నూనెలో చూడవలెను
ఉత్తరాభాద్ర	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	
రేవతి	దోషం లేదు	దోషం లేదు	దోషం లేదు	విశేష దోషం తండ్రి శిశువునకు	తెలుపు వస్త్రంలో బియ్యం, సువర్ణం దానం

వర్జ్యము, దుర్ముహూర్తం, గ్రహణ సమయాలలోను అన్న, అక్క తల్లితండ్రుల యొక్క నక్షత్రముయందును, అమావాస్య తిథియందు జన్మించిన శాంతులు జరిపించ వలెను.

ప్రేగు మెడలో వేసుకుని పుట్టిన, ఎదురు కాళ్ళతో పుట్టిన మేనమామలకు దోషం. శాంతి చేయవలెను.

Online Print Book Store Devullu.com

రవ్యాది నవగ్రహములకు మహాదశ, అంతర్దశా వివరములు

గ్రహములు	రవి			చంద్రుడు			కుజుడు			రాహువు			గురుడు			శని			బుధుడు			కేతువు			శుక్రుడు			మొత్తం
	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	దశా సం||
1. రవి	0	3	18	0	6	0	0	4	6	0	10	24	0	9	18	0	11	12	0	10	6	0	4	6	1	0	0	6 సం||
2. చంద్రుడు	0	6	0	0	10	0	0	7	0	1	6	0	1	4	0	1	7	0	1	5	0	0	7	0	1	8	0	10 సం||
3. కుజుడు	0	4	6	0	7	0	0	4	27	1	0	18	0	11	6	1	1	9	0	11	27	0	4	27	1	2	0	7 సం||
4. రాహువు	0	10	24	1	6	0	1	0	18	2	8	12	2	4	24	2	10	6	2	6	18	1	0	18	3	0	0	18 సం||
5. గురుడు	0	9	18	1	4	0	0	11	6	2	4	24	2	1	18	2	6	12	2	3	6	0	11	6	2	8	0	16 సం||
6. శని	0	11	12	1	7	0	1	1	9	2	10	6	2	6	12	3	0	3	2	8	9	1	1	ట9	3	2	0	19 సం||
7. బుధుడు	0	10	6	1	5	0	10	11	27	2	6	18	2	3	6	2	8	9	2	4	27	0	11	27	2	10	0	17 సం||
8. కేతువు	0	4	6	0	7	0	0	4	27	1	0	18	0	11	6	1	1	9	0	11	27	0	4	27	1	2	0	7 సం||
9. శుక్రుడు	1	0	0	1	8	0	1	2	0	3	0	0	2	8	0	3	2	0	2	10	0	1	2	0	3	4	0	20 సం||

కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్ర ధనిష్ఠ	ఆరుద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూ.భాద్ర	పుష్యమి అనూరాధ ఉ.భాద్ర	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి	మఖ మూల అశ్విన	పుబ్బ పూర్వాషాఢ భరణి

ఈ 27 నక్షత్రములకు మహాదశలు పై విధముగా వర్తించును

Online Print Book Store Devullu.com

వివాహ విషయములు

వివాహ విశిష్టత : వివాహం మానవ జీవితములో ఒక ప్రధాన ఈ అంశం. సృష్టియొక్క ధర్మాన్ని ఆచరించడానికి మూలమై వంశాభివృద్ధి కలిగి గృహస్థా శ్రమమునకు కారణమగు చున్నది. మానవులు జీవించినంతకాలం తనకు జరిగే మంచి చెడ్డలు అన్నింటిలోను గృహస్థా శ్రమము ప్రధాన పాత్ర పోషించు చున్నది. అటువంటి గృహస్థాశ్రమములో చక్కటి సంతానాన్ని కలిగించు కొని ఇతరులకు ఏ హానికలుగకుండా సంఘములో చక్కటి సహజీవనాన్ని సాగించుటకు ఏ ఏ స్త్రీ పురుషులు జీవిత కాలం భార్యా భర్తలుగా ఉండాలో ఏఏ స్త్రీ పురుషులు ఉండ కూడదో అనే విషయముపై ఎన్నో నియమ నిబంధనలు మన భారత సంస్కృతి శాస్త్ర రూపంలో అందించినది.

వివాహ సంబంధ నిర్ణయములో రక్తసంబంధములో ఎంతదూరం ఉంటే అంత మంచిదని 7 తరాలు దాటిన స్త్రీ, పురుషులు, వివాహం చేసుకొనుట అత్యంత శుభదాయకముగా పూర్వ ఆచారమై ఉన్నది. అయితే నేటి సమాజంలో మేనరికాలు, బంధు వర్గ సంబంధాలు చేసుకుంటూ వారికి కలుగు సంతానంలో అనారోగ్యములతో బాధలు అనుభవించుట కొందరు దురదృష్టకరంగా భావించాలి. వధూవరులు కలిసి మిత్రత్వముతో జీవించుటకు 21 పొంతనములున్నవి. 1. రాశికూటమి, 2. యోని కూటమి 3. గ్రహమైత్రి, 4. స్త్రీ దీర్ఘకూటమి 5. గణకూటములు ముఖ్యముగాను మరియు ఏక నక్షత్రములు కుజ దోషములు ప్రధాన అంశములుగా ఆచరణలో ఉన్నవి.

వివాహానికి వయస్సు: పురుషునికి 21 స్త్రీకి 18 సం||లలో వివాహము చేయవలెను. స్టడీ పూర్తి కాలేదని, లైఫ్ సెటిల్మెంట్ ఇంకా కాలేదని వివాహం వాయిదాలు వేయడం జరుగుతుంది. వివాహనిర్ణయముపై కుటుంబ పరిస్థితి, కుటుంబ సమిషితో సమాజ పరిసితులు ఆధారపడి ఉంటాయి. అయితే నేటి వివాహ వ్యవస పవిత్రతగా లేదని చెప్పాలి. నేటికాలంలో చాలా వివాహాలు పెద్దల నిర్ణయాలకు వ్యతిరేకంగాను, కులంతో పనిలేకుండా జరిగిపోతున్నాయి. గతించిన రోజులలో వివాహం అయిన తర్వాతే గర్భాదానం తోనే వారి సంసార జీవితం ప్రారంభమయ్యేది జీవితాంతం ఆస్త్రీతోనే సంసారం చేస్తూ తన ఆరోగ్యాన్ని తన శ్రేయస్సును అలాగే సమాజ శ్రేయస్సును పరిరక్షించగలిగే కుల సంఘ కట్టుబాట్లు ఉన్నాయి. యుక్త వయస్సు వచ్చిన స్త్రీ గడపలోపలే ఉండాలనేది ఆనాటి స్త్రీ సంస్కృతి. నేడు చదువులు గురించి ఉద్యోగాల గురించి రాజకీయాల గురించి గడపదాటి బయట ఉండాలనే సంప్రదాయం నేటిది. ఏ సినిమా చూసినా ఎలా ప్రేమించాలి, ఎలా లేచిపోవాలి ఇదే దృక్పథం. ప్రకటన్లు, ఫ్యాషన్లు పేరుతో ఫారన్ నాగరికతతో కృతిమించిన శృంగారాలు వలికే సన్నివేశాలే టి.వి. ప్రపంచం, ఇలాంటి సమాజంలో యువతరం, సాంప్రదాయ విలువలు విస్మరించి చిందులు వేస్తూ అనేక దుష్చలితాలతో కుటుంబాన్ని సమాజాన్ని ఆందోళలకు గురి చేస్తోంది. ఉద్యోగాలు వచ్చేవరకూ కోరికలు ఆగవు.

కోరికలు అనేవి శరీర ధర్మం. కావున సకాలంలో వివాహాలు చేసే నిర్ణయాలు పెద్దలు తీసుకోవాలి. దానికి యువతరం కట్టుబడి ఉండాలి. అప్పుడే కుటుంబ పరువు

Online Print Book Store Devullu.com

ప్రతిష్ఠలు సమాజంలో నిలబడేది. సక్రమమైన వివాహ నిర్ణయం వంశాభివృద్ధికి, మన భవిష్యత్తుకు పునాదులు అవుతాయి.

1. రాశి కూటమి: స్త్రీరాశి నుండి పురుష రాశి వరకూ లెక్కించగా 1.3. 5. 7. 9. 10. 11 రాశులు అయినచో శుభకరము. మిగిలిన వాటిలో కొన్ని శుభప్రదమైన షష్టాష్టక రాశులు మరికొన్ని శుభప్రదమైన ద్విద్వాదశరాశులు అయిఉన్నవి.

2. శుభప్రదమైన షష్టాష్టకములు : వృషభ తులలు, మేష వృశ్చికములు, కర్కాటక -ధనస్సులు, సింహ-మీనములు, కన్యా కుంభములు, మిధున-మకరములు శుభప్రదమైన షష్ఠాష్ఠకములు వివాహములు చేయవచ్చును.

3. శతృషష్టాష్టకములు : కర్కాటక -కుంభాలు, సింహ-మకరములు, తులా - మీనములు, మిధున-వృశ్చికములు, వృషభ ధనుస్సులు, మేష కన్యలు, ఇవి శతృషష్టాష్టకాలై మాట కలయక కలహించు కుందురు, వివాహములు చేయరాదు.

4 ద్విద్వాదశములు : స్త్రీ రాశినుండి పురుషరాశి రెండవదైన శుభప్రదం. కర్కాటక-సింహములు, మకర కుంభములు, కన్యా-తులలు, వృశ్చిక ధనుస్సులు, వృషభ-మిధునములు, మీన మేషములు శుభప్రదమైనవి. వివాహం చేయవచ్చును.

5.యోనికూటము : వధూవరుల జన్మలేక, నామ నక్షత్రరీత్యా పాము-ముగింస, పిల్లి-ఎలుక, కుక్క-లేడి, సింహము-ఏనుగు, గుర్రము-దున్నపోతు, ఆవు-పులి, కోతి - మేక అయివున్న యెడల విరోధములతో తగువులాడు కొందురు. వివాహము చేయరాదు.

6. గ్రహమైత్రి : వధూవరుల జన్మరాశ్యాధిపతులు ఒక్కరే అయినా మిత్ర, సములైనా వివాహము చేయవచ్చును. శతృవులైనా చేయరాదు.

7.స్త్రీ దీర్ఘ కూటమి: స్త్రీ యొక్క నక్షత్రము నుండి మొదటి 9 నక్షత్రముల వరకూ కలహ ప్రదము 10 నక్షత్రము నుండి 18 వరకూ మధ్యమ ఫలములు. 19వ నక్షత్రము నుండి 27 నక్షత్రముల వరకు అత్యంత శుభప్రదము.

8. గణకూటమి : వధూవరులు ఏకగణమైన అత్యంత శుభప్రదము, దేవమానుష గణములు శుభప్రదము, దేవ-రాక్షస గణములు వైరము మానుష-రాక్షస గణములు అశుభదాయకము. దేవరాక్షస గణములలో పురుషునిది రాక్షసగణమైన వివాహము చేయవచ్చును.

9. ఏకనక్షత్రము : వధూవరుల నక్షత్రములు రెండునూ ఒకటి అయినచో ఈ నక్షత్రములు రోహిణి, ఆరుద్ర, మఖ, విశాఖ, పుష్యమి, శ్రవణం, ఉ||భాద్ర, రేవతీ నక్షత్రములు వివాహము చేయవచ్చును. అశ్విని, భరణి, ఆశ్లేష, పుబ్బ, స్వాతి, అనూరాధ, మూల, శతభిషం నక్షత్రములు సామాన్య అనురాగము కలవారై ఉందురు. మిగతా నక్షత్రములు ఒకటైనచో చేయరాదు.

10, వధూ వర గుణమేళన చక్రం : వధూవరుల గుణమేళన చక్రము 18 గుణములు దాటి వచ్చినను వివాహము చేయవచ్చును. బ్రాహ్మణులకు-గ్రహమైత్రి, క్షత్రియులకు-గణకూటములు, వైశ్యులకు-స్త్రీ ధీర్ఘము, ఇతరులకు యోనిపొంతనములు శుభయుక్తమై ఉండి 18 గుణములు వచ్చిన వివాహము చేయుట ఆచారమై ఉన్నది.

Online Print Book Store Devullu.com

11. వైర నక్షత్రములు: అశ్విని-జ్యేష్ఠ, భరణి-అనూరాధ, కృత్తిక-విశాఖ, రోహిణిస్వాతి, ఆరుద్ర-శ్రవణం, పునర్వసు ఉత్తరాషాఢ, పుష్యమి-పూర్వాషాఢ, ఆశ్లేష-మూల, మఖ-రేవతి, పుబ్బ-ఉత్తరాభాద్ర, ఉత్తర-పూర్వా భాద్ర, హస్త-శతభిషం ఈ నక్షత్రములకు పరస్పర వేధ కలిగి యుండును. కావున వధూవరుల జన్మ నక్షత్రములు ఈ జంట నక్షత్రములు అయినచో కలహములు కలుగును. వివాహం చేయరాదు.

12. సోదరుల వివాహ నిర్ణయం : కుమారునికి వివాహము చేసిన తర్వాత రెండవ కుమారునిగాని, కుమార్తెకు గానీ వివాహము చేయుటకు ఒకే తెలుగు సంవత్సరములో అయితే 6 నెలలు పూర్తి అయిన తర్వాత చేయవలెను. సంవత్సరాది ముందు ఒకరికి సంవత్సరాది వెళ్ళిన తర్వాత మరియొకరికి చేసిన 6 నెలలతో పనిలేదు. అలాగే ఒకే తెలుగు సం||ములో కుమార్తెకు కుమారునకు ఏకకాలములో చేయరాదు. ముందు కుమార్తెకు చేసిన తర్వాత కుమారునికి చేయవచ్చును. మరియు ముందుగా కుమారునికి చేస్తే 6 నెలల తర్వాతే కుమార్తెకు వివాహం చేయాలి. ఒకే గర్భమునందు జన్మించిన అన్నదమ్ములకు గాని అక్క చెల్లెళ్ళకు గానీ ఒకే కాలమందు వివాహము చేయరాదు. 6 నెలలు తేడా ఉండాలి లేదా సంవత్సరాది బేధం అయి ఉండాలి. మేనమామ కుమార్తెను వివాహము చేసుకొనేటప్పుడు గణకూటము, పొంతనములు మొదలైన విషయములు చూడనవసరం లేదు.

13. త్రిజ్యేష్ఠ: మొట్ట మొదటి గర్భమున జన్మించిన వారు జీవించి యున్నను, మరణించియున్ననూ, వారే జ్యేష్ఠులు - వధూవరులు జ్యేష్ఠులైన జ్యేష్ఠ మాసములో వివాహము చేయకూడదు. ఇరువురిలో ఒకరు జ్యేష్ఠులై ఎవరో ఒకరు జ్యేష్ఠ నక్షత్రం అయినా జ్యేష్ఠమాసంలో వివాహం చేయరాదు. వరుడు జ్యేష్ఠుడైనపుడు, జ్యేష్ఠమాసంలో వివాహం చేయుట లేదు. ఇది ఆచారమై ఉన్నది.

14. కుజ దోష వివరణ : స్త్రీ పురుష జాతకాలయందు కుజుడు 2, 4, 7, 8, 12 స్థానములలో ఉంటే కుజదోషం. కుజుడు పై దోష స్థానములలో ఉండి గురునితో కాని చంద్రునితో గాని కలిసి ఉన్ననూ పరస్పర వీక్షణలు కలిగియున్న కుజదోషము లేదని, మేష, వృశ్చిక లగ్నములకు 4వ స్థానములోను, మిధున, కన్యలకు 2వ స్థానములోనూ కర్కాటక మకరములను 7వ స్థానములోనూ - ధనస్సు మీనములకు 8వ స్థానములోనూ వృషభ తులలకు 12వ స్థానములోనూ కుజుడు ఉండిన దోషము లేదు. కుజ దోషము వలన స్త్రీ జాతకములో ఉంటే పురుషునికి, పురుష జాతకంలో ఉండే స్త్రీకి సంసార జీవితములో ఆపదలు కలిగించును ఇరువురి జాతకములలోనూ కుజదోషం ఉన్నవారు దంపతులైతే వారి సంసార జీవితం సాఫీగానే ఉంటుంది.

కుజదోషం గల జాతకులకు వివాహ నిర్ణయములో ఆలస్యమగుట, కుదిరి చెడి పోవుట, ఆశాభంగం, కులాంతర వివాహాలకు దారితీయుట, పెద్దల నిర్ణయాలతో పనిలేక వివాహము చేసుకొనుట, ఈ విధమైన సంఘటనలకు దారి తీస్తోంది. దంపతులలో ఒక్కరికి కుజదోషము ఉండి మరియొకరికి లేనప్పుడు వారి వైవాహిక జీవితము చివరి వరకూ సాఫీగా ఉండుటలేదు. అనేక కలహాలతో కాపురము చేయుట కొందరు విడిపోవుట కొందరు విడాకులకు కోర్టులకు వెళ్ళుట, కొందరు ఇతర స్త్రీలతో సంబంధము కలిగియుండుట కొందరిలో ఎవరో ఒకరు నష్టమగుట అనేక దుస్సంఘటనలకు దారి తీస్తున్నాయి. కుజదోషం అనేది పుట్టిన సమయాన్ని బట్టి

Online Print Book Store Devullu.com

అప్పటి లగ్న జాతకాదుల నిర్ణయములో తెలుస్తుంది తప్ప పుట్టిన టైం లేనివారికి, కుజదోషం ఉన్నదా? లేదా? అనేది తెలియదు. పేరును అనుసరించి తెలిసే విషయం మాత్రం కాదు. కుజదోషం ఉండి ఏ విధమైన లోటు పాట్లు లేక చక్కని సంసారాలు చేసుకొనే వారు అరుదుగా ఉంటారు. కుజదోషం లేకపోయినా సంసారములో ఎన్నో బాధలు కష్టాలు అనుభవించే వారు కొందరు ఉంటారు. ఇటువంటి పరిస్థితులు కలగడానికి వారి వారి పూర్వజన్మ కర్మ ఫలాలు కొన్ని అయితే వాస్తు బలాలు వాస్తు వక్రతలు కారణమగు చున్నవి. కావున శాస్త్రనిబంధనలు ఆచరించి వివాహ నిర్ణయములు చేసుకొనుట అత్యంత శుభదాయకం..

15. పెండ్లి చూపులు: ఆది, బుధ, గురు, శుక్ర, శని వారముల యందు శుభ తిథులలోనూ మంచిది. తారాబలము చూసుకొని పెండ్లి చూపులు చూసుకొనుట మంచిది. తాంబూలములు ఇచ్చి పుచ్చుకొనుట, పసుపు కుంకుమలు జరిపించు కొనుటకు మౌఢ్యమి రోజులు మంచివి కావు.

16. విఘ్నేశ్వర ముడుపు : సోమ, మంగళవారము తప్ప మిగిలిన వారముల లోను శుభ తిథులలోనూ, శుభ నక్షత్రములలో తారాబలం ఉన్న రోజున విఘ్నేశ్వరుని ముడుపుకట్టి, పెండ్లి సంబంధిత కార్యక్రమములు ప్రారంభించ వలెను. (మౌఢ్యములు, శూన్య మాసాలు పనికిరావు) వివాహం జరిగిన 16 రోజుల లోపున రాకపోకల కార్యక్రమము లన్నియు శుభసమయా లలో జరిపించుకుని గర్భాదానం అయిన తర్వాత ప్రారంభంలో కట్టిన విఘ్నేశ్వర ముడుపుతో కుడుములు, ఉండ్రాళ్ళు, తయారు చేసి విఘ్నేశ్వరుని పూజించి నివేదన చేసి అందరూ ఆ ప్రసాదం స్వీకరించవలెను.

17. పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారుని చేయుట : సోమ మంగళవారములు తప్ప మిగిలిన వారములు శుభ తిథులు శుభ నక్షత్రములు, తారాబలం కలసిన రోజున ఉదయం శుభవేళలో పెండ్లి కుమార్తెను, పెండ్లి కుమారుని చేయుదురు అదే సమయమునందు పందిరి ముహూర్తము చేయవలెను.

18. వివాహ ముహూర్తములు: 2, 3, 5, 7, 10, 11, 13, 15 తిథులలోను ఆది, బుధ, గురు, శుక్ర, శని వారములలోనూ, అశ్విని, రోహిణి, మృగశిర, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూ, మూల, ఉ||షా, శ్రవణం, ధనిష్ఠ, శత, ఉ|| భాద్ర, రేవతి, నక్షత్రములు వివాహమునకు శుభప్రదము. శుభలగ్నములు, సప్తమ శుద్ధి, ముహూరలగుమునకు చంద్రుడు 1, 6,7,8, 12 స్థానములో ఉండరాదు. చంద్రుడు మనస్సు కారకుడై ఉన్నందు ముహూర్తమునకు చంద్ర దోషము ఉన్నట్లయితే కొందరి దంపతులకు మనస్పర్ధలు కలిగించి అనేక కలహములకు కారణమగుచున్నది.

19. నవవధూ ప్రవేశం : వివాహం జరిగిన 16 రోజుల లోపల తిథి-వారనక్షత్రములను పాటించక వర్జ్య దుర్ముహూర్తం లేని సమయాలలోను, శుక్ర, ఆది, మంగళవారములు కాకుండా నవవధూ ప్రవేశం చేయవచ్చును.

Online Print Book Store Devullu.com

20. నిషేకము : పూర్వకాలంలో రజస్వల కాకుండానే చిన్న పిల్లలుగా ఉన్నప్పుడే వివాహములు జరిగేవి. రజస్వల అయిన తరువాత శుభముహూర్తాన గర్భాదానం చేసేవారు. వివాహం జరిగిన తరువాత సకాలంలో రజస్వల కాలేనప్పుడు శుభముహూర్తం నిర్ణయించి, గర్భాదానం చేయుటనే నిషేకమంటారు.

21. గర్భాదానము : 2,3,5,7,10, 13 తిథులలోనూ ఆది (సోమ) బుధ, గురు, శుక్ర వారములలోనూ అశ్విని, రోహిణి, మృగశిర, మఖ, ఉత్తరాత్రయం , హస్త, స్వాతి, అనూరాధ, మూల, శ్రవణం, శతభిషం, నక్షత్రములయందును లగ్నశుద్ధి కల్గిన శుభ లగ్నములలోనూ, గర్భాదానము చేసిన శుభకరంబగును. వ్రత దినములు, సంధ్యా సమయాలు, శ్రాద్ధ దినములు పనికిరావు, మరియు స్త్రీ రజోదర్శనము మొదలు 16 రాత్రులు ఋతుదినములు అనబడును. పుత్ర సంతానము కోరువారు శుద్ధి అయిన తదుపరి సమరోజులలో భార్య భర్తలు కలియవలెను.

